# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 14, జనవరి 2026 16 పేజీలు




2వ పేజీలో...

## బాబోయ్ కరెంట్ షాకులు..!

వరుసగా బీర్ పూర్ మండల అడవులలో జరుగుతున్న సంఘటనలు...

భయం భయంగా అటవీ పరిసర గ్రామాల ప్రజలు..

కరెంటు షాకు లు అడవి జంతువుల వేట కోసమా..?

పంటల సంరక్షణ కోసమా..?

ఎవరు పెడుతున్నారు...

జవాబు లేని విద్యుత్ శాఖ..!

కన్నులు మూసుకున్న అటవీశాఖ..!






2 లో..

# గందరగోళంగా తుది.. ఓటర్ల జాబితా

ఆగం అవుతున్న ఆశావహులు

ఎన్నికల తీరుపై అనుమానం..!

వ్యూహమా..

పొరపాటా..?

అదృశ్య హస్తం ఎవరిది...?

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:** కార్పొరేషన్ ఎన్నికలకు సర్వం సిద్ధమవుతున్న వేళ తప్పుల తడకలా ఉన్న ఓటర్ లిస్టు గందరగోళం సృష్టిస్తుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దాదాపు 10 వేల ఓట్లు సరైన పద్ధతిలో నమోదు కాకపోవడంతో, వాటిని తొలగించేందుకు అభ్యం తరాలు స్వీకరించి, సవరణలు చేసిన తరువాత తొలగించిన ఓట్ల సంఖ్య 195 మాత్రమే కావడం పలు అనుమానాలు తావిస్తుంది. పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తాం అంటూ ఎన్నికల సంఘం ప్రకటనలు జారీ చేస్తూ ఉంటే, క్షేత్రస్థాయిలో మాత్రం ఆ పారదర్శకత మచ్చుకు కూడా కనబడటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అందుకు నిదర్శనంగా రాబోయే కార్పొరేషన్ ఎన్నికలు నిలవబోతున్నాయా అంటే అవుననే సమాధానం సాధారణ ప్రజల నుండి వస్తుందనటంలో ఎటువంటి సందేహం లేదనే చెప్పుకోవచ్చు.

ప్రజాస్వామ్యంలో ఒకరికి ఒకటే ఓటు అనే రాజ్యాంగం కల్పించిన హక్కులు నీళ్లలో కలిసేలా సాగిన ఓటరు లిస్టు అభ్యంతరాల స్వీకరణ, సవరణ ప్రక్రియ సవరించిన ఓటరు జాబితా బయటకు రావడంతో మేడిపండు సామెతను గుర్తు చేస్తుందనటంలో ఎలాంటి అనుమానాలకు తావు లేని విధంగా ఉందనే చర్చ జరుగుతుంది. దాదాపు మూడు లక్షల నలపై వేల ఓట్లు కలిగిన కార్పొరేషన్ పరిధిలో పిర్యాదులు సంఖ్య 249 కాగా, తొలగించిన ఓట్ల సంఖ్య 195 మాత్రమే అని అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. పెద్దమనస్సుతో అధికారులు అట్టిపెట్టిన అనర్హమైన, డూప్లికేట్ ఓట్లు ఎన్ని అనేవి అర్థం కాని ప్రశ్నలా, ఎన్నికల నిర్వహణపై అనుమానం రేకెత్తించే విధంగా ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేవలం కరీంనగర్ కార్పొరేషన్ లోని 53వ డివిజన్



2 లో..

చేరికలతో చిచ్చు!

కౌన్సిలర్ టికెట్ యుద్ధం:

అసంతృప్తితో 10 మంది నేతల జంప్ అలజడి!

జువ్వాడి నర్సింహారావు ని పక్కనబెట్టి చేరికలు..

అవే అసంతృప్తికి అగ్గిపెట్టులా!

బీజేపీకి వర? బిఆర్ఎస్‌కి బెంపు? - కాంగ్రెస్‌లో సంక్షోభం ప్రభావం

పట్టణ కాంగ్రెస్‌లో 'సామాజిక వర్గ' చేరికల దెబ్బ: రాజకీయ సమీకరణాల ఆడలేక!

ఎన్నికల ముందు అస్తవ్యస్తం:

మెట్‌పల్లి కాంగ్రెస్‌లో కొత్తగా చేరిన నాయకులపై అసంతృప్తి - కౌన్సిలర్ టికెట్ ఆశావాహులలో గుబులు

బీజేపీ-బిఆర్ఎస్ వైపు వలసలు తప్పవా?

## మెట్‌పల్లి కాంగ్రెస్‌లో మైనస్-ప్లస్ రాజకీయాలు

**మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:** మునిసిపల్ ఎన్నికల సందడికి ముందే మెట్‌పల్లిలో కాంగ్రెస్ పార్టీలో రాజకీయ పరిస్థితులు ఉత్కంఠ భరితంగా మారాయి. పార్టీలో జరిగిన ఇటీవలి చేరికలు బలం చేకూర్చేలా కనిపించినా.. అంతర్గతంగా మాత్రం తీవ్ర అసంతృప్తి అలజడి రేపుతున్నాయి. ఇటీవలి కాలంలో ఒక మైనార్టీ నాయకుని కాంగ్రెస్‌లోకి చేర్చుకోవడం పెద్దగా వివాదం రేకెత్తించకపోయినా, టీఆర్ఎస్ (బిఆర్ ఎస్) నుండి వచ్చిన ఒక సామాజిక వర్గం పట్టణ అధ్యక్షుడిని కాంగ్రెస్‌లో చేర్చుకోవడమే ఈ సంక్షోభానికి మూల కారణమని పార్టీ వర్గాలు




2 లో..

### జమ్మికుంట మున్సిపాలిటీలో.. కొండ నాలుకకు మందువేస్తే..

## ఉన్న నాలుక ఊడిపోయింది..

ఆ ఒక్క ఓటు గల్లంతుతో రాజకీయ సమీకరణాలు తలకిందులవుతున్నాయి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** రాజకీయాలలో.. సమయస్ఫూర్తి ఉండాలి.. దానికి తగ్గట్టు లౌకికం ఉండాలి.. అందుకు తగ్గట్టుగా అవకాశాలను అందిపుచ్చుకోవాలి.. అన్ని ఉన్నప్పటికి అప్పుడప్పుడు శతకోటి ఉపయాలకు.. అనంత కోటి దరిద్రం వెంబడిస్తే.. పరిస్థితులు ఇలాగే ఉంటాయెమో...? ఒకనాడు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే అతిపెద్ద వ్యాపార కేంద్రమైన మేజర్ గ్రామపంచాయితీని ఏలిన ఆ నాయకుడు అవకాశాలు 20ఏళ్లుగా కలిసిరాక.. కలిసి వచ్చిన ఆయా రాజకీయ పార్టీల అధినేతల కనికరం లేక గడపదాక వచ్చిన పదవులను గద్దల్ల తన్నుకుపోయిన సంఘటనలు కొకొల్లలు. ఒక దశలో పట్టణానికి చెందిన ఆ ప్రముఖ నేత

# గందరగోళంగా తుది ఓటర్ల జాబితా

**(మొదటి పేజీ తరువాయి..)**

లోనే సంబంధం లేని 326 ఓట్లు ఉన్నాయం టూ లిఖిత పూర్వకంగా పిర్యాదు చేసినట్లు సమాచారం.

**సవరణపై అనుమానాలు:**

నాలుగు రోజులు గడువు ఇచ్చి అభ్యంతరాలు స్వీకరించిన అధికారులు,నాలుగు రోజులు మల్లగుల్లాలు పడి విజయవంతంగా తొలగించిన ఓట్ల సంఖ్య నామమాత్రంగానే ఉందనే ఆరోపణలు ఉన్నాయి. సదరు అధికారులు సవరణలు చేస్తున్న సమయంలో ఒకే డివిజన్ లో, ఒకరి పేరు మీద రెండు , మూడు ఓట్లు ఉన్న సంగతి కూడా గుర్తించలేనంత ఒత్తిడిలో పని చేశారా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. లిఖితపూర్వకం గా పిర్యాదు చేసిన 53వ డివిజన్ ఓటర్ లిస్టులో కనీసం ఇద్దరివి డూప్లికేట్ ఓట్లు ఉండ డం, వారు కూడా డివిజన్ కు సంబంధం లేని వారని సదరు కార్పొరేటర్ పేర్కొనడం గమనార్హం. కేవలం ఒక డివిజన్ ఓట్లలోనే వందల సంఖ్యలో తేడాలు ఉండ డంతో, కార్పొరేషన్ వ్యాప్తంగా ఇంకా ఎన్ని మతల బులు ఉన్నాయని సామాన్యుల మదిని తొలుస్తున్న ప్రశ్న. ఇలాంటి సంఘటనల వల్ల ఎన్నికల నిర్వహణ ప్రక్రియపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**అధికారుల అలసత్వమేనా..!**

సవరణకు కేటాయించిన నాలుగు రోజుల సమయంలో అధికారులందరూ కలిసి తొలగించిన ఓట్ల సంఖ్య 195 కాగా, కనీసం డూప్లికేట్ ఓట్లను తొలగించినా అంతకు మించే ఉంటాయనేది సామాన్య ప్రజల వాదన. పని బారం అని అధికారులు తప్పించుకునే ప్రయత్నం చేసినా, తమరి పని అదే కదా మరి, ఎందుకు జాగ్రత్తగా చేయడం లేదు అనే సామాన్యుడి మదిలో మెదలుతున్న ప్రశ్న..

**మాస్టర్ మైండ్ ఎవరు..?**

ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేసేలా సాగుతున్న ఓటరు జాబితా అవకతవకల వెనుక అధికారుల అల సత్వం మాత్రమే ఉందా అని ఆలోచించే మేధావుల మదిలో ఉద్భవించిన ప్రశ్నకు వచ్చిన సమాధానం ఎవ రో మాస్టర్ మైండ్ దీని వెనక ఉన్నారు అనేది సమా చారం.. అయితే ఎవరా మాస్టర్ మైండ్,వారి వ్యూహం ఏంటి అనేది అంతు చిక్కని బేతాళ ప్రశ్నలా ఉందనే చెప్పుకోవచ్చు.కేవలం అధికారమే పరమా వధి గా, ఖచ్చితంగా, ఎలాగైనా కార్పొరేషన్ గెలవాలనే లక్ష్యంగా ఇన్ని అవకతవకలకు సదరు మాస్టర్ మైండ్ పాల్ప డుతూ, అధికారులపై ఒత్తిడి తెచ్చి, తప్పు అధి కారుల దే అనే విధంగా చక్ర వ్యూహం రచించి, ఆ విధంగా పావులు కదుపుతున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం.

**సజావుగా సాగేనా...?**

తప్పుల తడకలా ఉన్న ఓటరు జాబితాతో ఎన్నికలు జరిపేందుకు జరుగుతున్న ప్రయత్నాలు ఫలిస్తాయ అనేది జనాలను ఆలోచింపజేస్తున్న ప్రశ్న. అయితే పారదర్శకత అనేది ఎన్నికల నిర్వహణలో ప్రథమ కర్తవ్యం ఎన్నికల సంఘం నియమం. కానీ వాస్తవ పరిస్థితి గమనిస్తే ఎక్కడ ఉంది ఆ పారదర్శకత అనేది అందరి మదిలో ఉన్న అనుమానం. ఒక్కో పేరుమీద ఉన్న రెండు మూడు ఓట్ల సంఖ్య పూర్తి విచారణ జరిపితే తప్ప మొత్తం బయటకు రాదు అనేది వాస్తవం.తమకు రెండు ఓటర్ కార్డులు ఉన్నాయి కదా రెండు ఓట్లు వేస్తాం అని ఎవరైనా వచ్చినా లేకపోతే ఆ రెండవ ఓటు వేరే ఎవరైనా వేసిన వాటి లెక్కింపు ఎలా ఉంటుంది అనేది అధికారులే చెప్పాలి. గెలిస్తే పర్వాలేదు కానీ ఓడితే మాత్రం కోర్టుకు వెళ్తాం అంటూ సన్నిహితుల వద్ద అయినా బహిరంగంగానే ఆశావహులు మాట్లాడటం గమనార్హం.

**మార్పులు చేసే ప్రయత్నం చేస్తాం: ప్రఫుల్ దేశాయ్(మున్సిపల్ కమీషనర్)**



కార్పొరేషన్ లో 66 డివిజన్ వారిగా ఓటరు జాబితా విడుదల చేశాము. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే కూడా దాదాపుగా సరి చేసే అనంతరం జాబితా విడుదల చేసాం. ముఖ్యమైన సవరణలు చేయాల్సిన అవసరం ఉంటే, ఎన్నికల సంఘం ఇచ్చే అనుమతుల మేరకు మార్పులు చేసే ప్రయత్నం చేస్తాము..

**ముమ్మాటికి అధికారుల తప్పే: (మెండి శ్రీలత మార్షల్:మాజీ కార్పొరేటర్)**



144 జిఓ ప్రకారం విడుదల చేసిన ఓటర్ లిస్టులో ఉన్న అభ్యం తరాలు వాటిని సరి చేస్తా మని కలెక్టర్, కమిషనర్ చె ప్పారు. అయినా సరే 326 ఓట్లు 53వ డివి జన్లో సంబంధం లేని వారి వి ఉన్నాయి. ఇది ముమ్మాటికి అధికారుల తప్పే. కలెక్టర్, కమిషనర్ తప్పుల తడకలా ఉన్న ఓటర్ జాబితాపై వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలి.

**మార్పులు స్వల్పమే: (తోట కిరణ్ కుమార్: 6వ డివిజన్, బొమ్మకల్)**



సవరణలు చేసాం అని చెపుతున్నా, అందులో జరి గిన మార్పులు స్వల్పమే. పూర్తి స్థాయిలో ఓటరు జాబితాను ప్రక్షాళన చేసిన తరువాత మాత్రమే ఎన్ని కలు నిర్వహిస్తే బాగుం టుంది.. తప్పుల తడకలా ఉన్న ఓటరు జాబితాతో ఎన్నికలు నిర్వహిస్తే రాజ్యాంగాన్ని అపహాస్యం చేసినట్టు అవుతుంది..

# బాబోయ్ కరెంట్ షాకులు..!

**బీర్ పూర్ ప్రభాతవార్త**

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని పలు గ్రామాలలో అడవి పరిసర లలో వరుసగా కరెంట్ షాకు లతో ప్రజలు గాయపడుతున్నట్టు అడవి పరిసర గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. అడవులను ఆనుకొని ఉన్న గ్రామాలలో ఇటీవల కాలంలో వరుసగా కరెంట్ షాకులు తగిలి గాయపడిన సంఘటనలు కళ్ళ ముందు కనిపిస్తున్న అవి ఏ విధంగా జరిగినాయి ఎలా జరిగినాయి అనేది ఎవరు కూడా ఖచ్చితంగా చెప్పలేకపోతున్నారు అని ఏది ఏమైనా అడవి లోకి వెళ్లాలన్న రాత్రివేళలో పంట పొలాలకు వెళ్లాలన్న బాబోయ్ కరెంట్ షాక్ లు అంటూ ప్రజలు బెంబేలెత్తుతున్నారు. బాబోయ్ కరెంట్ షాక్ లు.. అడవికి వెళ్లాలంటే భయంమండలంలో అడవి పరిసర గ్రామాలలో ప్రజలు రాత్రివేళ తమ గ్రామాన్ని దాటి బయటికి వెళ్లాలంటే అటవీ దగ్గర ఉన్న పొలాలకు వెళ్లాలన్న భయం భయంగా కాలం వెళ్ళదిస్తున్నట్టు వారి చర్చల ద్వారా తెలుస్తుంది. గ్రామాలలో ఇటీవల వరుస కరెంట్ షాక్ లతో గాయపడిన బాధితులు సంఘటనను చూసి ఎవరికివారు ఈ కరెంట్ షాక్ ల గురించి చాలా రోజుల నుంచి చర్చించుకుంటున్నారు. వరుసగా అడవులలో జరుగుతున్న కరెంటు షాకు సంఘటనలు ...మండలంలో కొన్ని రోజుల క్రితం మంగేల గ్రామంలో బిల్డింగ్ కన్స్ట్రక్షన్ చేసే కార్మికుడు రాత్రివేళలో అటవీ పరిసరాలలోకి వెళ్లి తీవ్రంగా కాలిన గాయాలతో గాయపడినాడు. గాయపడిన బాధితుడు కరెంటు షాక్ తో గాయపడినట్టు తెలిపిన అసలు ఏ విధంగా గాయపడినాడో పూర్తిస్థాయి ఇన్ఫర్మేషన్ ఎవరికి తెలియక పోవడం విడ్డూరంగా ఉంది. విద్యుత్ శాఖ అధికారులు పూర్తి ఎంక్వయిరీ చేసి అక్కడ కరెంటు కు సంబంధించిన ఎటువంటి ఆనవాళ్లు లేవని కరెంట్ షాక్ తగిలింది అనడానికి ఏ విధమైన ఆధారాలు కనిపించడం లేదని గతంలో తెలిపారు. అటవీ శాఖ అధికారులు వారి విచారణలో కూడా అక్కడ ఏం జరిగిందనేది పూర్తిస్థాయి సంఘటన విషయాలను ఇప్పటివరకు ఎవరికీ తెలుపకపోవడం అసలు ఏం జరిగిందనేది తెలుసుకునే ప్రయత్నం చేసిన వాస్తవాలు బయటికి రాకపోవడం కరెంట్ షాక్ బాధితుడు తన స్వగ్రామానికి వెళ్లిపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని ప్రజలలో జరుగుతున్న చర్చల ద్వారా తెలుస్తుంది. ఏది ఏమైనా ఆ కరెంట్ షాకు ఎలా జరిగింది అనేది ఇప్పటికీ ఏ అధికారులు కూడా చెప్పకపోవడం ఒక మిస్టరీగా ఉంది. భయం భయంగా అటవీ పరిసర గ్రామాల ప్రజలు .. కరెంటు షాకులు అడవి జంతువుల వేట కోసమా....,? పంట సంరక్షణ కోసమా..? అసలు ఎవరు పెడుతున్నారు ...మంగేళ గ్రామం సంఘటన తర్వాత మరొక గ్రామంలో కరెంట్ షాక్ వలన అడవి జంతువులు చనిపోయినట్టు ప్రజలు చర్చించుకుంటున్నారు. నిజంగా కరెంట్ షాక్ వలన ఆ గ్రామంలో అడవి జంతువులు చనిపోయాయ ప్రజలలో జరుగుతున్న చర్చలలో నిజం ఉన్నదా..?అసలు ఈ కరెంటు షాక్ లు ఎవరు పెడుతున్నారు ఎందుకు అడవి శాఖ అధికారులు నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నారు అని ప్రజలు చర్చించుకుంటున్నారు. వరుస కరెంట్ షాక్ లతో బాధితులు పెరుగుతున్నప్పటికీ నిజాలు బయటికి రావట్లేదు. చాల చోట్ల అడవి జంతువుల కోసం కరెంట్ షాక్ పెడుతున్నట్టు ప్రజల చర్చల ద్వారా తెలుస్తుంది. మరికొందరు పంట రక్షణ కోసం కరెంట్ షాక్ లు పెడుతున్నట్టుగా తెలుస్తుంది. అసలు ఈ కరెంటు షాక్ లు అడవిలో పెట్టేవారు ఎవరు ?అటవీశాఖ అధికారులు నిరంతరం నిఘా నిర్వహిస్తున్నప్పటికీ ఈ కరెంటు షాక్ లతో బాధితులు పెరగటం ఏంటి..? అనేది ఎవరికి అంతుపట్టని అడవిలో చిదంబర రహస్యం లాగా ఉందని తెలుస్తుంది. గ్రామాలలో మండలంలో అడవి శాఖ అధికారులు నిరంతరం నిఘా నిర్వహిస్తున్నప్పుడు ఈ అడవులలో కరెంట్ షాక్ లు రోజురోజుకీ పెరగటం ఏంటి అసలు అడవులలో నిఘా కరువైందా..? అటవీ శాఖ అధికారులు తోపాటు వారి మద్దతుగా తిరిగే వారు కరెంట్ షాక్ పెట్టే వారిని ఎందుకు గుర్తించలేకపోతున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.అడవిలో దాగి ఉన్న చిదంబర రహస్యం ఏమిటి...? కరెంట్ షాక్ పెట్టే వారికి మద్దతుగా ఎవరు నిలుస్తున్నారు.అడవిలోకి వెళ్లాలంటే భయ భయపడుతున్న ప్రజలు..ఈ సంఘటనలే కాకుండా ఇటీవల ఒక గ్రామంలో అడవిలో కరెంటు షాక్ వలన ఒక బాధితుడు చనిపోయినట్టు ప్రజలు ఒకరికొకరు మాట్లాడుకోవడం చర్చించుకోవడం జరుగుతుంది.

# మెట్‌పల్లి కాంగ్రెస్‌లో మైనస్-ప్లస్ రాజకీయాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

చెబుతున్నాయి. అతడి వెంట పలువురు బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌లోకి రాకపోవడం ఈ చేరికపై మరింత చర్చకు దారితీసింది.అసంతృప్తి కారణాల్లో ముఖ్యమైనది !! ఈ చేరికలపై కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింహా రావును సంప్రదించకపోవడమే అని నాయకులు అంటున్నారు. దీంతో స్థానిక స్థాయిలో పార్టీ వ్యూహంపై తమ అంగీకారం లేకపోయినా 'ఒప్పించకుండా తీసుకున్న నిర్ణయం' నేతల్లో అసహనానికి కారణమైంది.వివిధ వార్డుల నుండి కౌన్సిలర్ టికెట్లు ఆశిస్తున్న కనీసం 10 మంది నేతలు సోమవారం ఓ ప్రముఖ సామాజిక వర్గ నాయకుని నివాసంలో సమావేశమై పార్టీ మారే అవకాశాలపై చర్చలు జరిపినట్లు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికే కొందరు నాయకులు పబ్లిక్‌గా అసంతృప్తిని వ్యక్తం చేయడంతో పార్టీ అంతర్గత వివాదం బాహ్య ప్రపంచానికి బహిర్గతమైందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఈ అసంతృప్తి కొనసాగితే మెట్‌పల్లి రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారే అవకాశం ఉందని.. ప్రత్యర్థి పార్టీలకు ఇది లాభమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని అసంతృప్తి నేతల్లో ఒకరు .."ప్రభాతవార్త"..తో చెప్పారు. ముఖ్యంగా ఈ నేతల జంప్ గురించి పట్టణంలో జోరుగా ప్రచారం జరుగుతోంది.అందులోను కాంగ్రెస్‌పై అసంతృప్తితో బిఆర్ఎస్ వైపుకు కొంత మంది, ఇంకా ఎక్కువగా బీజేపీ వైపు మొగ్గుచూపుతున్నారు. అలాంటి పరిస్థితుల్లో మెట్‌పల్లిలో బీజేపీ అనూహ్యంగా బలపడే అవకాశం రాజకీయ విశ్లేషకులు ఖచ్చితంగా ఊహిస్తున్నారు. ఎన్నికల ముందు చోటుచేసు కుంటున్న ఈ పరిణామాలు కాంగ్రెస్‌కు పెద్ద సవాలుగా మారాయి. ఈ సంక్షోభాన్ని ఎలా సమర్థంగా ఎదుర్కొంటారు? అసంతృప్తి నేతలను చల్లార్చగలరా? లేక రాజకీయ వలసలు నిజంగా చోటుచేసుకుంటాయా? అన్న దానిపై ఇప్పుడు పట్టణ రాజకీయ దృష్టి కేంద్రీకరించింది.

# జమ్మికుంట మున్సిపాలిటీలో.. కొండ నాలుకకు మందువేస్తే.. ఉన్న నాలుక ఊడిపోయింది..

**(మొదటి పేజీ తరువాయి..)**

బిసి కులాల అభ్యర్థిగా ఎమ్మెల్యే భీఫాం కొరకు పోటి పడిన సందర్భాలు ఉన్నాయి. అలాంటి వ్యక్తి రాజకీయంగా వ్యూహాలు, ప్రతివ్యూహాలతో సంవత్సరం క్రితం హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాలకు చెందిన పలువురు నేతలతో పాటు కరీంనగర్ జిల్లా పరిధిలోని మరో మున్సిపాలిటీలోని ఐదుగురు నాయకులు సమలోచనలు చేసి కరీంనగర్ జెడ్పి చైర్మన్‌గిరిని మనలో ఎవరో ఒకరం.. కైవసం చేసుకోవాలన్న వ్యూహాలతో మున్సిపాలిటీల పరిధిల నుండి సమీప గ్రామాలకు వారి ఓట్లను బదిలిచేయించుకున్నారు. ముందస్తుగా స్థానిక సంస్థల ఎన్నికలలో పంచాయితీ ఎన్నికలు రావడం .. రెండోవ దశలో మున్సిపాలిటీలలో ఎన్నికలు జరపడానికి ప్రభుత్వం సిద్దమవుతుండగా ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలు ఆ తదుపరే జరుగుతాయన్న నగ్న సత్యం రాష్ట్ర వ్యాప్తంగా బట్టబయలు అయింది. ఇందులోని కొంత మంది నాయకులు పంచాయితీ ఎన్నికలు జరిగిన గ్రామాలలో ఓటు హక్కు ఉన్నప్పటికి వినియోగించుకోలేదు. మరికొందరు ఆ ఎన్నికలకు ముందే వారి ఓట్లను యదావిదంగా మున్సిపాలిటీ పరిధిలోకి మార్చుకున్నారు. రాజకీయాలలో రాటుతేలిన ఈ నాయకుడు ఓటు తిరిగి ఆ గ్రామం నుండి జమ్మికుంట మున్సిపాలిటీలోకి బదిలీ చేయించుకోవడంలో ఎక్కడ తత్సారం జరిగిందో.. తెలియదు కానీ, రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలో తుది ఓటర్ లిస్టుల తయారి పారదర్శకంగా ఎన్నికల కమీషన్ నిబంధనలకు లోబడి 30వార్డుల లిస్టులు తయారు చేసి సోమవారం సాయంత్రం విడుదల చేయడంతో మున్సిపాలిటీల ఓటర్ లిస్టుల అంతిమ జాబితా అధికారుల ఆమోదంతో పరిసమాప్తం అయింది. అసలు కథ ఇక్కడే మొదలైంది. జమ్మికుంట మున్సిపాలిటీకి కొద్ది రోజుల్లో జరగనున్న ఎన్నికలలో ఆ సీనియర్ నాయకుడు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా మొదటి వరుసలో ఉన్నాడు. తీరా సమాయానికి ఆ అభ్యర్థి ఓటు 30వార్డులలో ఎక్కడ లేకపోయేసరికి కొన్ని రాజకీయ పార్టీల నేతలు ఒక్కసారిగా అప్రమత్తమయ్యారు. రాజకీయాలలో ఏదో ఆశించి ముందుకు పోవడానికి ఎనుకట పెద్దలు చెప్పినట్లు కొండనాలుకకు మందు వేస్తే.. ఉన్న నాలుక ఊడిపోయినట్లు ఇక్కడ అసలుకే ఎసరు వచ్చి పడింది. దీనితో గత 48గంటల్లో జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ఆ ఒక్క నాయకుడి ఓటు గల్లంతు కావడంతో పలువురు రాజకీయ పార్టీల నేతలు తన సొంత పార్టీలలోని నేతలు తమకు రిజర్వేషన్‌ల పరంగా బిసి జనరల్ అయిన, బిసి మహిళ అయిన, చివరికి జనరల్ అయిన ఇక తమ చైర్మన్‌గిరికి ఒక్కసారిగా అన్ని దారులు తెరుచుకున్నాయి. ఈ విషయంపై పలువురు నేతలు ఓటర్ లిస్టులో పేరులేని పౌరునికి తుది జాబితా విడుదల చేసినాక నామినేషన్ వేసేలోపు మరల తిరిగి పేరు నమోదు అయ్యే అవకాశాలు ఉంటాయా..? ఉండవా..? అంటూ ఆర్డివో, ఎమ్మార్వో, మున్సిపల్ కమీషనర్ జిల్లా సంబంధిత ఎన్నికల అదికారులతో పలువురు నేతలు ఇప్పటికే వారి అనుమానాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఓటు గల్లంతైన ఆ ప్రముఖ నేత తాను ఓటు బదిలికోసం చేసుకున్న దరఖాస్తు ఎక్కడ నిలిచిపోయింది. ఇది అధికారుల తప్పిదమా...? లేక బిఎల్‌వో తప్పిదమా..? లేక తన తప్పిదమా..? అన్న మీమాంసలో కొట్టుమిట్టాడుతు రాష్ట్ర ఎన్నికల కమీషన్ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లడానికి రాష్ట్ర రాజదానిలో సమలోచనలు చేస్తున్నట్లు తెలిసింది. ఏదిఎమైనప్పటికి ఆనాడు జెడ్పిటిసి స్థానాలలో పోటి చేయడానికి సమలోచనలు చేసిన ఆ పది మంది నేతలు వారి ఓట్లు యథాస్థానానికి బదిలి చేయించుకున్నప్పుడు ఈ నాయకునికి గుర్తుచేసారా..? లేక వ్యూహ్.. ప్రతివ్యూహాత్మకంగా పావులు కదిపారా..? అన్న ఆలోచనలో ఆ నాయకుని అభిమానులు కార్యకర్తలు పరిపరి ఆలోచనలతో సతమతమవుతున్నారు. పరిస్థితులు ఇలా ఉండగా.. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలలో నామినేషన్ వేసే సమయానికి ఎన్నికల కమీషన్ నుండి రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు ఎడిషన్, షిఫ్ట్, డిలీషన్ లిస్టు వచ్చే అవకాశాలు ఉంటాయని ఒక ఎన్నికల అధికారి ప్రభాతవార్తకు తెలిపారు. ఈ ఒక్క ఓటు గల్లంతుతో రేపు జమ్మికుంటలో జరగబోయే చైర్మన్‌గిరి ఎంపికలో ఎవరికి దక్కనుందో వేచిచూడాల్సిందే.

# మానవత్వాన్ని చాటుకుంటున్న నాంపల్లి ఫౌండేషన్

**జూలపల్లి,ప్రభాతవార్త:**
సమాజంలో తోటివారు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు స్పందించే గుణమే అసలైన సేవా నిరతి.ఆ నిరతిని చేతల్లో చూపిస్తూ,కష్టాల్లో ఉన్న కుటుంబాలకు భరోసాగా నిలుస్తోంది నాంపల్లి ఫౌండేషన్.ఇటీవల తమ కుటుంబ సభ్యులను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న పలు కుటుంబాలకు ఫౌండేషన్ తన వంతు సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకుంది.అండగా నిలిచిన వైనం తీరని లోటుతో బాధపడుతున్న బాధిత కుటుంబాలకు కనీస అవసరమైన ఆహార భద్రత కల్పించాలనే ఉద్దేశంతో నాంపల్లి ఫౌండేషన్ ప్రతి కుటుంబానికి 25 కిలోల బియ్యాన్ని విరాళంగా అందజేసింది.తీగల రాయమల్లు తల్లి లక్ష్మి మరణానికి సంతాపం తెలుపుతూ,వారి కుటుంబానికి 25 కేజీల బియ్యం సహాయం అందించారు.కోటగిరి శ్రీనివాస్ తండ్రి బ్రహ్మయ్య మరణం పట్ల సానుభూతి వ్యక్తం చేస్తూ,వారి కుటుంబానికి అండగా నిలిచారు.మల్లారపు శ్రీనివాస్ తండ్రి మల్లయ్య మరణంతో కృంగిపోయిన వారి కుటుంబానికి సైతం ఫౌండేషన్ చేయూతనిచ్చింది.విశిష్ట సేవలే లక్ష్యంగా కేవలం మాటలకే పరిమితం కాకుండా,క్షేత్రస్థాయిలో అవసరమైన వారికి సాయం చేయడమే నాంపల్లి ఫౌండేషన్ ప్రత్యేకత.మనిషికి ఆపద వచ్చినప్పుడు లేదా ఇంట్లో పెద్ద దిక్కును కోల్పోయినప్పుడు ఆ కుటుంబం ఎదుర్కొనే ఆర్థిక, మానసిక



ఇబ్బందులను గుర్తించి, వారికి తక్షణ సహాయం అందించడం ఈ ఫౌండేషన్ యొక్క విశిష్టత.సేవయే పరమావధిగాఆకలి లేని సమాజం కోసం, ఆపదలో ఉన్నవారికి ఆసరాగా నిలవడమే మా ఫౌండేషన్ ప్రధాన ఉద్దేశ్యం.ఈ రకమైన సేవా కార్యక్రమాలు సమాజంలో మరికొందరికి స్ఫూర్తిని స్తాయనడంలో సందేహం లేదు.నాంపల్లి ఫౌండేషన్ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రజలకు చేరువ కావాలని ఆశిద్దాం అని ఫౌండేషన్ అధ్యక్షులు నాంపల్లి స్వామి తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్,వార్డు సభ్యులు లత సంగెం వేణుగోపాల్, అడ్డగుంట పరశరాములు,అడ్డగుంట నర్సయ్య,గోనెల కిషన్,కోడూరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు, మరణాలు తగ్గించడమే లక్ష్యం

ఎస్సై దీకొండ రమేష్

**ఓదెల, ప్రభాతవార్త:**



రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టాలను తగ్గించాలనే సంకల్పంతో పోలీసు శాఖ 'అరైవ్.. అలైవ్' ప్రచార కార్యక్రమాన్ని చేపట్టింది రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతిష్మాత్మకంగా రూపొందించిన ఈ కార్యక్రమాన్ని మంగళవారం కొలనూరు లో పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను, మరణాలను తగ్గించడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని చెప్పారు రోడ్డు భద్రత ప్రాముఖ్యతను ప్రతి పౌరుడికి తెలియ చెప్పడానికే అరైవ్ అలైవ్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమం ద్వారా ప్రజలకు సురక్షిత డ్రైవింగ్ సంస్కృతిని అలవాటు చేసి, రోడ్డు భద్రతా వ్యవస్థలను పటిష్ఠం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు, ప్రముఖులు, మీడియా, ప్రజాప్రతినిధులు, అన్ని ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో రోడ్డు భద్రతలో తెలంగాణను దేశానికే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నది తమ ధ్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి పెద్దపల్లి ఏఎంసీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ సింగిల్ విండో మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఐరెడ్డి వెంకటరెడ్డి బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కారంగుల శ్రీనివాస్ నాయకులు గారవేణి నాగరాజు కుంచం మల్లయ్య పాకాల సంపత్ రెడ్డి కాసర్ల ఐలయ్య బొంగుని రాజయ్య గాజుల శివ సామా మోహన్ తోపాటు పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఒకరు సస్పెన్షన్..
## -మరో ఇద్దరికి షోకాజ్

**గోదావరిఖని, ప్రభాతవార్త:**
పార్టీ వేదికపై జరిగిన గొడవలు చివరకు క్రమశిక్షణ చర్యలకు దారి తీశాయి. ఇటీవల నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో నేతల మధ్య చోటుచేసుకున్న వివాదం తీవ్రంగా మారడంతో అధిష్ఠానం జోక్యం చేసుకుంది.ఈ ఘటనకు సంబంధించి ఒక నేతను పార్టీ నుంచి సస్పెండ్ చేయగా, మరో ఇద్దరు నేతలకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. గొడవల వెనుక ఉన్న పరిస్థితులపై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ముఖ్యంగా బొంతల రాజేష్ షోకాజ్ నోటీసులు పంపినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.పార్టీ వేదికపై అనుచిత ప్రవర్తనను సహించబోమని, క్రమశిక్షణకు భంగం కలిగించే చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని నాయకత్వం స్పష్టం చేసింది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నేతలు, కార్యకర్తలు బాధ్యతగా వ్యవహరించాలని సూచించింది.

## శుక్రవారంపల్లె రిజర్వాయర్‌కు నీటి విడుదల



**ముత్తారం, ప్రభాతవార్త:**
ముత్తారం మండలంలోని శుక్ర వారంపల్లెకు శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి 2 టిఎంసిల నీటిని మంగళ వారం విడుదల చేశారు. కాంగ్రెస్ నాయకులు, రైతులు నీటి విడుదలను పరిశీ లించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వరి పంట సాగు కోసం నీటిని విడుదల చేయించాలని మంత్రి శ్రీధర్‌బాబును రైతులు కోరగా స్పందించిన మంత్రి ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. దీంతో ఇరిగేషన్ అధికారులు శుక్రవారంపల్లెకు శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి నీటిని విడుదల చేశారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## ముత్తారం గ్రామ యూత్ కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్షునిగా ఆకుల రాము, ప్రధాన కార్యదర్శిగా తంగేళ్ల దేవేందర్

**ముత్తారం, ప్రభాతవార్త:**



ముత్తారం గ్రామ యూత్ కాంగ్రెస్ నూతన కమిటీ అధ్యక్షునిగా ఆకుల రాము, ప్రధాన కార్యదర్శిగా తంగేళ్ల దేవేందర్ ఎన్నికయ్యారు. యూత్ కాంగ్రెస్ ముత్తారం మండల అధ్యక్షులు బక్కతట్ల వినీత్, గ్రామ కమిటీ ఎన్నికల ఇన్‌ఛార్జి బియ్యని శివ కుమార్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ ముత్తారం గ్రామ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులుగా ఆకుల రాము, ప్రధానకార్యదర్శిగా తంగేళ్ల దేవేందర్‌తోపాటు ఉపాధ్యక్షులుగా గుడి రాకేష్, కుక్కల లక్ష్మణ్, కార్యదర్శిగా మేడి శ్రీధర్, కోశాధికారిగా తమ్మిశెట్టి నవీన్, అధికార ప్రతినిధిగా మేదరి నవీన్, ప్రచార కమిటీ కన్వీనర్‌గా గుడికందుల కుమార్‌లతోపాటు కార్యవర్గ సభ్యులుగా గుడి కందుల రాకేష్, కలవేన వెంకటేష్, మధురకవి వంశీ, పరుపాటి దేవేందర్ రెడ్డి, పెయ్యల సాయికిరణ్, గుడి రంజిత్, కుక్కల శ్రీకాంత్, గుడి రమేష్, తేనుకుంట్ల రాకేష్, మంతిని సుధాకర్‌లను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీకి నియామకపు ఉత్తర్వులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముత్తారం మండల కో ఆర్డినేటర్ అనుము ప్రశాంత్, కాంగ్రెస్ ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షులు అనుము సమ్మయ్య, మాజీ సర్పంచ్ తూటి రజిత రఫీ, నాయకులు నూనెటి కృష్ణ, కుక్కల చంద్రమౌళి, బాలసాని రాజకుమార్, అలుగం సంపత్ తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## చికిత్స పొందుతూ మృతి

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**
జగిత్యాల మండలం రూరల్ పోరండ్ల గ్రామానికి వేములవాడ గంగారాం(55) 2026 జనవరి మూడోవ తేదీన విషం తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడగా పరిస్థితి విషమించడంతో చికిత్స నిమిత్తం జగిత్యాల ఆసుపత్రిలో చేర్పించగా 2026 జనవరి 13 మంగళవారం రోజున చికిత్స పొందుతూ మృతి చెందాడు మృతుడి కొడుకు వేములవాడ రాజశేఖర్ ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఎన్గల్ గ్రామంలో పిడిఎస్ రైస్ పట్టివేత

నిందితులపై కేసు నమోదు



**చందుర్తి ప్రభాతవార్త:**
చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో అక్రమంగా నిల్వచేసిన పిడిఎస్ రైస్ ను చందుర్తి ఎస్సై రమేష్ మంగళవారం పట్టుకున్నారు, గ్రామ శివారున అసన్పర్తి కృష్ణస్వామి ఇంట్లో జోగాపూర్ గ్రామానికి చెందిన టేకుమట్ల ఎల్లయ్య వివిధ గ్రామాల్లో తక్కువ రేటుకు పిడిఎస్ రైస్ కొను గోలు చేసి అధిక లాభాలకు అమ్మేం దుకు 15 క్వింటళ్ల పిడిఎస్ రైస్ ను నిల్వ చేసి ఉంచినాడని పక్క సమాచారం మేరకు చందుర్తి రమేష్ సోదాలు నిర్వహించగా 15 క్వింటాల పిడిఎస్ రైస్ లభించగా నిందితులని పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రవి,ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు.

## ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**



కాళ్ల మంటలు భరించలేక ఓ వృద్ధుడు వ్యవసాయ క్షేత్రంలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సుద్దాల గ్రామానికి చెందిన సుంకరి నాగభూషణం (65) స్థానికంగా కుటుంబంతో కలిసి జీవిస్తున్నాడు. గత నాలుగు నెలల క్రితం అక్క మల్లవ్వ, మూడు నెలల క్రితం భార్య లింబవ్వ లు అనారోగ్యంతో మృతి చెందగా అప్పటినుండి దిగాలుగా ఉంటున్నాడు. దీనికి తోడు కాళ్ల మంటలు అధికమవడంతో బాధలు భరించలేక జీవితంపై విరక్తి చెంది మంగళవారం ఇంట్లో నుండి వెళ్లి పొలం వద్ద ఉన్న చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని కొడుకు సుంకరి రమేష్ ఫిర్యాదు మేరకు ఎస్సై ప్రశాంత్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నిబంధనలు పాటించండి. సురక్షితంగా ఇంటికి చేరండి

ఎస్సై సనత్ కుమార్

**జూలపల్లి,ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న అరైవ్అలైవ్ కార్యక్రమంలో భాగంగా,మంగళవారం జూలపల్లి మండలం తెలుకుంట గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జూలపల్లి ఎస్సై సిహెచ్. సనత్ కుమార్ ప్రజలకు రోడ్డు నిబంధనలపై పలు కీలక సూచనలు చేశారు.వాహనదారులు ప్రతి ఒక్కరూ వాహనానికి సంబంధించిన సరైన పత్రాలను కలిగి ఉండాలని ఎస్సై సూచించారు.ముఖ్యంగా 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి.లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం.మైనర్లకు (18 ఏళ్ల లోపు పిల్లలకు) వాహనాలు ఇస్తే,వారి తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.రోడ్డుపై వెళ్లేటప్పుడు పక్కవారికి ఇబ్బంది కలగకుండా వాహనాలను నియమిత వేగంతో నడపాలని కోరారు.ముఖ్యంగా ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని,నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైతో పాటు పోలీస్ సిబ్బంది, గ్రామ సర్పంచ్ నాంపెల్లి సంపత్ కుమార్,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

**కోరుట్ల, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర డీజీపీ, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ల ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం "అరైవ్ అలైవ్" ను పోలీస్ శాఖ మంగళవారం నిర్వహించారు. కోరుట్ల ఐబీ రోడ్లోని కాలేజ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో సీఐ సురేష్ బాబు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల వల్ల జరుగుతున్న మరణాలను తగ్గించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం 10 రోజుల పాటు కొనసాగుతుందని, హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడపడం, సీట్ బెల్ట్



పెట్టుకోకుండా కారు నడపడం ప్రాణాంతకమని అన్నారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం మరణాలకు హెల్మెట్ ధరించకపోవడమే ప్రధాన కారణమన్నారు. ప్రజల రక్షణే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యతని, ప్రజలు సురక్షితంగా ఉంటేనే వారిని కాపాడగలమని అన్నారు. వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్లు ప్రజల రక్షణ కోసమేనని స్పష్టం చేశారు. అనంతరం "అరైవ్ అలైవ్" అవగాహన పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చిరంజీవి, ఎస్సై అలీముద్దీన్, డిప్యూటీ ఎమ్మార్వో, పట్టణ ప్రముఖులు, యువజన సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఏడాది ఆనవాయితీగా సరస్వతి అగ్రికల్చర్ మామిడి తోట ముందర భారీ ముగ్గు

**భీమారం, ప్రభాతవార్త :**



భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో కట్కం నరహరి కుటుంబానికి చెందిన సరస్వతి అగ్రికల్చర్ మామిడి తోట గేట్ ముందు ప్రతి ఏడాది సంక్రాంతి సందర్భంగా వేయబడే భారీ ముగ్గు గ్రామస్తులను ఆకట్టుకుంటోంది. సుమారు పది నుంచి పదిహేను సంవత్సరాల క్రితం నరహరిభార్య సరస్వతి ఈ సంప్రదాయాన్ని ప్రారంభించారు. దురదృష్టవశాత్తు ఆమె మూడు సంవత్సరాల క్రితం పరమ పదించినప్పటికీ, ఆమె స్మృతి, సంప్రదాయాన్ని కొనసాగించేందుకు వారి కోడళ్ళైన రాఘవి–అశోక్, సరిత–కిషోర్లు ముందుకు వచ్చారు. అత్తగారు ప్రారంభించిన ముగ్గుల ఆనవాయితీని అదే భావంతో ప్రతి సంవత్సరం కొనసాగిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రతీ ఏడాది లాగే ఈ సంవత్సరం కూడా మామిడి తోట గేట్ ముందు భీమారం మండలంలోనే అతి పెద్ద ముగ్గును వేసి, గ్రామ, మండల ప్రజలకు ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ సంప్రదాయం, కుటుంబ విలువలు, మహిళల చేతలపై ప్రతిబింబించే ఈ ముగ్గు గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తూ, యువతకు సంప్రదాయాల ప్రాధాన్యతను గుర్తు చేస్తోంది.

## మాదాపూర్ లో ఫార్మర్ ఐడి నమోదు కార్యక్రమం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**

మండలంలోని మాదాపూర్ గ్రామంలో మండల వ్యవసాయ అధికారి నాగమణి ఆధ్వర్యంలో ఫార్మర్ ఐడి నమోదు కార్యక్రమాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు తప్పని సరిగా రైతు రిజిస్ట్రీ నమోదు చేయించుకోవాలని తెలిపారు. రైతు ఐడి అనేది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలలో అనుసంధానించబడును అని వివరించారు. కేంద్ర ప్రభుత్వం పథకాలకు రైతులు తప్పనిసరిగా రైతు ఐడి కి నమోదు చేయాలని తెలిపారు. రైతులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆయిల్ పామ్ పంట సాగును వినియోగించుకోవాలని కోరారు. పూర్వం సీజన్ మాదిరిగానే మొక్కల పైన 90శాతం రాయితీ, డ్రిప్ పైన 80నుండి 100శాతం రాయితీ, సాగు ఖర్చుల నిమిత్తం ఎకరానికి రూ. 4200 ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. మండలం లో ఆయిల్ పామ్ సాగు పెంచాలని రైతులు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ గ్రామ సర్పంచ్ జంగా భూలక్ష్మి దేవేందర్, ఉప సర్పంచ్ లత మారుతి, రైతులు, ఏఇవో పాల్గొన్నారు.



## అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల**



**కోరుట్ల, జనవరి 13:**

అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యమని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలో ఉన్న లేకున్నా ప్రజల పక్షాన పోరాడుతుందని, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి ధరిచేరేలా కృషి చేస్తుందన్నారు. అసంఘటిత రంగాల్లో పని చేస్తున్న కార్మికుల కోసం తాను స్వంతంగా గ్రూప్ ఇన్స్యూరెన్స్ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. దేశంలోనే ఎక్కడలేని విధంగా కోరుట్ల, మెట్పల్లి పట్టణాల్లో వస్త్ర, కిరాణ, సెల్ఫోన్, ఇతర దుకాణాల్లో పని చేస్తున్న కార్మికులను ఆదుకునేందుకు ప్రమాద భీమా సౌకర్యం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఆయా రంగాల్లో పని చేస్తున్న కార్మికులందరిని ఒక్క తాటిపైకి తీసుకు వచ్చి వారికంటూ ఓ గుర్తింపునూ తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్మికుందరిని సంఘటితం చేసి వారి పేర్లు నమోదు చేసుకొని ఇన్స్యూరెన్స్ అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను ఆశీర్వదించి మరింత ఆత్మవిశ్వాసంతో పోరాటం చేసేందుకు అధికారమనే ఆయుధాన్ని అందించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ లో అక్రమార్కులకు చోటు లేదని, అవినీతి రహిత మున్సిపాలిటీ కోసం సత్తీలురను ఎన్నుకోవాలన్నారు. కోరుట్లను మోడల్ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరు కలిసికట్టుగా నిజాయితీపరులకు ఓటు వేసి గెలిపించు కోవాలన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు రాజేష్, మనోహర్, ఫహీం, అతిక్, వెంకట్రావు, సత్యం, ఆనంద్, వినోద్ కుమార్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ గోధా రంగనాథుల కళ్యాణం

**కోరుట్ల, ప్రభాతవార్త :**

పట్టణంలోని అతి పురాతనమైన ఆలయం శ్రీ వేంకటేశ్వర ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీ గోదా రంగనాథ కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు భీం నంది నరసింహ చారి వేదమంత్రోత్సరణ మధ్య ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు, కళ్యాణం నిర్వహించారు. ఈ వేడుకల్లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంన్చార్జ్ నర్సింగరావు, ధర్మపురి ఆలయ మాజీ చైర్మన్ జువ్వడి కృష్ణారావు దంపతులు కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం భక్తులకు కొత్త సుధీర్ కవిత దంపతులు అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యతిరాజం నరసయ్య, ధర్మకర్తలు నీతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గోడికే రాములు, చిలివేరి విజయ్, చిట్యాల పద్మ, ఆలయ ఈవో విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పెడవెల్లి నరసయ్య, నాయకులు తిరుమల గంగాధర్, పుప్పాల ప్రభాకర్, నాగభూషణం, వేణుగోపాల్, అన్నం అనిల్, కొంతం రాజం, ఆడేపు మధు, జక్కుల ప్రసాద్, ఆండాల్ గోష్టి, వెంకటేశ్వర భజన మండలి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## మేడిపల్లి మండలంలో 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం ప్రారంభం

**భీమారం/మేడిపల్లి, ప్రభాతవార్త:**



రహదారి ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణాలను కాపాడాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖ సంయుక్తంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమం మేడిపల్లి మండల కేంద్రంలో మంగళవారం ప్రారంభమైంది. డిజిపి శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు, ఎస్పీ అశోక్ కుమార్ సూచనలతో కార్యక్రమాన్ని చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ నెల 13 నుండి 24 తేదీ వరకు పది రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మేడిపల్లి ఎంపీడీవో అంజుమ మాట్లాడుతూ రోడ్డు భద్రత విషయంలో పోలీసులు ఇచ్చే సూచనలు ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చిన్న నిరక్ష్యం కూడా ప్రాణాలకు ప్రమాదంగా మారుతుందని తెలిపారు. మేడిపల్లి ఎస్సై మాట్లాడుతూ యువత తాగి వాహనాలు నడపడం, మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, ట్రిపుల్ రైడింగ్, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వంటి ప్రమాదకర అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రతి వాహనదారుడు రహదారి నియమాలను కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెంచి, ప్రమాద రహిత ప్రయాణానికి మార్గం సుగమం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన చల్మెడ

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



మండలకేంద్రంలో మంగళవారం ఎంపీఎల్ 9 విలేజ్ క్రికెట్ టోర్నమెంట్ ను బిఆరెస్ వేములవాడ నియోజక వర్గంచార్జి చల్మెడ టాస్ వేసిప్రారంభించారు. ప్రతి సంవత్సరం సంక్రాతి సందర్భంగా నిర్వహించే టార్నీ ని సర్పంచ్ మకిలీ దాసు, బిఆరెస్గ్రామ శాఖ అధ్యక్షులు దేశావేణి కృష్ణ తో కలిపి ప్రారంభించిన చల్మెడ మాట్లాడుతూ క్రీడలు యువతలో ఆరోగ్యం తో పాటుమానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. సృజనతామాకత, సమస్యలు పరిష్కరించడంలో ముందుంటరన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్తోపారపు అర్జున్ తో పాటు, వార్డ్ సభ్యులు మోతె చారిబాబు, గాడిపెల్లి బాబు, పంచారి రాజశేఖర్, మేకల రంజిత్, కేతావేణి రాజేష్, తునికి రాజు, భూమల్ల మల్లేష్, కోఆప్షన్ సభ్యులు నీలం నవీన్, అర్మూరి హరీష్, ఆన్సర్ లు పాల్గొన్నారు.

## ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితా విడుదల

**కోరుట్ల, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం, కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని 33 వార్డులకు సంబంధించి పోలింగ్ స్టేషన్లో జాబితాను విడుదల చేసినట్లు కమిషనర్ రవీందర్ తెలిపారు. ఇట్టి జాబితాను ప్రజల సమాచార నిమిత్తం స్థానిక మున్సిపల్, తహసిల్దార్, రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు భారీ భరోసా

## రూ.1 కోటి ప్రమాద బీమా అమలు

## స్వాగతించిన కార్మిక సంఘాలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కార్మికులు, ఉద్యోగుల భద్రతకు తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ప్రమాదాలకు అధికంగా గురయ్యే బొగ్గు గనుల్లో పనిచేస్తున్న సింగరేణి కార్మికులు, అధికారులకు రూ.1 కోటి వరకు ప్రమాద బీమా సౌకర్యాన్ని ప్రభుత్వం తాజాగా అందుబాటులోకి తీసుకొచ్చింది. ఉద్యోగ సమయంలో లేదా విధి నిర్వహణకు సంబంధించి సంభవించే అనుకోని ప్రమాదాల్లో ప్రాణ నష్టం జరిగితే, బాధిత కుటుంబానికి భారీ ఆర్థిక భరోసా కల్పించడమే ఈ నిర్ణయ ప్రధాన ఉద్దేశం. సింగరేణి సంస్థ చరిత్రలోనే ఇది అత్యధిక బీమా కవరేజీగా అధికారులు పేర్కొంటున్నారు.బొగ్గు గనుల్లో పని అత్యంత ప్రమాదకరం. లోతైన గనులు, భూగర్భ వాయువులు, అకస్మాత్తు పైకప్పు కూలిపోవడం, యంత్రాల ప్రమాదాలు వంటి కారణాలతో తరచూ ప్రాణ నష్టం, తీవ్ర గాయాలు సంభవిస్తుంటాయి. గతంలో కూడా పలు సందర్భాల్లో ప్రమాదాలు చోటుచేసుకున్న నేపథ్యంలో కార్మిక భద్రతపై ప్రభుత్వం, సంస్థ యాజమాన్యం తీవ్రంగా ఆలోచించింది. ఈ క్రమంలోనే కార్మికులకు భరోసా కల్పించేలా రూ.1 కోటి ప్రమాద బీమా పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.ఈ బీమా సౌకర్యం సింగరేణిలో పనిచేస్తున్న శాశ్వత కార్మికులు, అధికారులతో పాటు ఒప్పంద ప్రాతిపదికన పనిచేసే ఉద్యోగులకు కూడా వర్తించేలా చర్యలు తీసుకుంటున్నారు. విధి నిర్వహణ సమయంలో గనుల్లో గానీ, విధికి వెళ్తూ వచ్చేటప్పుడు గానీ ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోతే బీమా వర్తిస్తుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. దీంతో ప్రమాదంలో మరణించిన ఉద్యోగి కుటుంబానికి ఆర్థికంగా పెద్ద ఊరట లభించనుంది. ఇప్పటివరకు అమలులో ఉన్న బీమా మొత్తంతో పోలిస్తే ఇది అనేక రెట్లు అధికంగా ఉండటంతో కార్మిక వర్గాల్లో సంతృప్తి వ్యక్తమవుతోంది.ప్రమాద బీమాతో పాటు గనుల్లో భద్రతా ప్రమాణాలు మరింత కఠినంగా అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఆధునిక భద్రతా పరికరాలు, వాయు గుర్తింపు సెన్సార్లు, అత్యవసర రక్షణ వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని సూచించింది. ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడమే లక్ష ్యంగా సింగరేణి యాజమాన్యం కూడా చర్యలు వేగవంతం చేస్తోంది. భద్రతా శిక్షణ కార్యక్రమాలను పెంచడంతో పాటు, కార్మికులకు అవగాహన కల్పించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.సింగరేణి కార్మిక సంఘాలు ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించాయి. ప్రాణాలను పణంగా పెట్టి పని చేసే కార్మికులకు ఇంత భారీ బీమా కవరేజీ కల్పించడం చారిత్రక నిర్ణయమని నేతలు అభిప్రాయపడ్డారు. అయితే బీమా అమలుతో పాటు ప్రమాదాల నివారణకు మరింత శ్రద్ధ వహించాలని కూడా వారు కోరుతున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత భరోసా ఇవ్వడమే కాకుండా, ప్రమాదం జరగకుండా చూడడమే అసలైన భద్రత అని కార్మిక సంఘాలు స్పష్టం చేస్తున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రాజకీయంగా కూడా ప్రాధాన్యం సంతరించుకుంది. గనుల ప్రాంతాల్లో సింగరేణి కార్మికులు పెద్ద సంఖ్యలో ఉన్న నేపథ్యంలో వారి భద్రత, సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఈ చర్య ద్వారా స్పష్టమవుతోంది. రాబోయే రోజుల్లో కార్మిక సంక్షేమానికి మరిన్ని పథకాలు తీసుకురావాలన్న సంకేతాలు కూడా ఈ నిర్ణయంతో వెలువడుతున్నాయి.మొత్తంగా సింగరేణి కార్మికులు, ఉద్యోగులకు రూ.1 కోటి ప్రమాద బీమా సౌకర్యం అమలు చేయడం ద్వారా తెలంగాణ ప్రభుత్వం గనుల రంగంలో పని చేసే వారి భద్రతకు పెద్ద భరోసా కల్పించినట్టైంది. ప్రమాదాలు సంభవించినా బాధిత కుటుంబాలు ఆర్థికంగా నిలబడేలా ఈ పథకం కీలక పాత్ర పోషించనుంది. ఇదే సమయంలో భద్రతా చర్యలు మరింత బలోపేతం అయితే, సింగరేణి గనుల్లో ప్రమాదాల సంఖ్య తగ్గే అవకాశముందని పరిశీలకులు భావిస్తున్నారు.

# స్పెషల్ డ్రైవ్‌ను తనిఖీ చేసిన ఎంపిడిఓ

## పారిశుద్ధం నిర్వహణ సక్రమంగా నిర్వహించాలి

## -ముత్తారం ఎంపిడిఓ సురేష్

ముత్తారం, ప్రభాతవార్త:



పారిశుద్ధం నిర్వహణ సక్రమంగా నిర్వహించేలా పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలని ముత్తారం ఎంపిడిఓ సురేష్ సూచించారు. మంగళవారం ముత్తారం మండలంలోని అడవీ శ్రీరాంపూర్, ఓడేడు గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ఎంపిడిఓ పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ ఎప్పటికప్పుడు చేపట్టాలని, డ్రైనేజీల్లో మురికి నీరు నిల్వ ఉండకుండా, చెత్తా చెదారాన్ని తొలగించి, శానిటేషన్ పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు బూర్ల రాజేందర్, కారోబార్ ప్రభాకర్ తదితరులున్నారు.

# బీర్ పూర్ మండలం లో ఏరైవ్ ఏలైవ్ కార్యక్రమం

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరు బాధ్యతగా పాటించలి

## ఎస్సై ఎస్.రాజు



**బీర్ పూర్ ప్రభాత వార్త.** జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లో ఏరైవ్ ఏలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమన్ని ఎస్.ఐ రాజు ప్రారంభించారు.కార్యక్రమం లో భాగంగా జగిత్యాల జిల్లా గౌరవనీయులైన ఎస్.పి శ్రీ అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు , జగిత్యాల డి.ఎస్.పి శ్రీ రఘు చందర్ సూచనలతో, జగిత్యాల రూరల్ సి.ఐ సుధాకర్ ఆధ్వర్యంలో ప్రారంభించి బీర్పూర్ మండలం లో అన్ని గ్రామాలలో మంగళవారం నుండి 10 రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీర్ పూర్ ఎస్సై రాజు మాట్లాడుతూ రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పిస్తూ, తగిన సూచనలు తెలియజేశారు. రోడ్డుపైన ప్రయాణించే ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని సూచిస్తూ, ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత పట్ల అవగాహన ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండల సర్పంచ్ లు , ఉప సర్పంచ్ లు మరియు బీర్పూర్ గ్రామస్తులు 40 మంది మరియు బీర్పూర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆటపాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్ది పోచమ్మకు భక్తులు ఒడి బియ్యం, కల్లు శాఖ పెట్టి మొక్కులను తీర్చుకున్నారు. బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ నేపథ్యంలో క్యూలైన్‌లను ఈఓ రమాదేవి పర్యవేక్షించారు. భక్తుల రద్దీతో బద్ది పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది.

# భీమన్నను కుటుంబ సమేతంగా దర్శించుకున్న రాజస్థాన్ ఎస్పీ

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయాన్ని రాజస్థాన్‌లోని సికర్ జిల్లాకు ఎస్పీ సునావత్ ప్రవీణ్ నాయక్ మంగళవారం దర్శించుకున్నారు. ముందుగా స్వామివారికి వారు కోడె మొక్కులు చెల్లించారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎస్పీ దంపతులను ఆశీర్వదించారు.

# మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఎస్సీ ఎస్టీ దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ నీ హైదరాబాద్ లో వారి కార్యాలయం లో మంగళవారం కలిసి వినతి పత్రాన్ని అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ జగిత్యాల నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్,కేంద్రీయ విద్యాలయం మంజూరు అయింది అని మినీ స్టేడియం మంజూరు అయిందని మంజరైన విద్య సంస్థలు, స్టేడియానికి స్థలం ఇంకా గుర్తించలేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన మంత్రివర్యులు రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి తో అదేవిధంగా ముఖ్య మంత్రి కార్యాలయం తో ఫోన్ లో మాట్లాడి చల్గల్ లో వాలంతరి భూమిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్,కేంద్రీయ విద్యాలయం ,స్టేడియం ఏర్పాటు చేయడానికి త్వరగా స్థలం గుర్తించాలని మంత్రి కోరడం జరిగింది అని అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో 230 పడకల ఆసుపత్రి 204 కోట్ల తో మంజూరు కాగా టెండర్ ప్రక్రియ పూర్తి అయి అగ్రిమెంట్ కూడా అయిందని,క్రిటికల్ కేర్ ఆసుపత్రి పనులు పూర్తి అయ్యాయని వాటి భూమిపూజ ,ప్రారంభోత్సవానికి హాజరు కావాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారితో మాట్లాడి అభివృద్ధి పనులకు జగిత్యాల రావాలని కోరారని,ఈ సందర్భంగా త్వరిత గతిన స్పందించి చొరవ తీసుకున్న మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్‌కి ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

# సహస్ర జ్ఞాపకార్థంగా రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

## విజేతలకు బహుమతులు ప్రదానం

రామగిరి, ప్రభాతవార్త:

రామగిరి, ప్రభాతవార్త: రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన కుర్ర రమేష్ లావణ్యల కుమార్తె సహస్ర జ్ఞాపకార్థంగా రాణి రుద్రమ దేవి స్టేడియంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎరుకల యువత కోసం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆర్గనైజర్లుగా రేవల్లి మహేష్, సార్ల రమేష్, కుర్ర కుమార్ వ్యవహరించారు. పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మాజీ జడ్పీటిసి గంట వెంకట రమణారెడ్డి, పన్నూరు సర్పంచ్ చిందం మహేష్, లద్నపూర్ పూర్ సర్పంచ్ వనం రామచంద్రరావు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కుటుంబ సభ్యులతో కలిసి కుమారి సహస్ర చిత్రపటానికి నివాళులర్పించి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో విజయం సాధించిన మొదటి జట్టు కల్వచర్ల టీమ్ కి రూ.15వేల నగదు, రెండో జట్టు జమ్మికుంట టీమ్‌కి రూ.10వేల నగదు బహుమతితో పాటు మెమోంటోలు అందజేశారు. తన కుమార్తె సహస్ర జ్ఞాపకార్థంగా తండ్రి రమేష్ ఈ విధంగా రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం సమాజానికి ఒక గొప్ప సందేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రింట్ మీడియా రంగంలో వార్త పత్రికకు ప్రత్యేక గుర్తింపు

## -ఎస్ఐ ఎన్.రవికుమార్

## వార్త జాతీయ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

ముత్తారం, ప్రభాతవార్త:



ప్రింట్ మీడియా రంగంలో వార్త దినపత్రికకు ప్రత్యేక గుర్తింపు ఉందని ముత్తారం ఎస్ఐ ఎన్.రవికుమార్ అన్నారు. వార్త జాతీయ దినపత్రిక రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ముత్తారం వార్త విలేఖరి అక్కల నారాయణ ఆధ్వర్యంలో మంగళవారం ముత్తారం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఎన్.రవికుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికి తీస్తూ ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకు వస్తూ నిరంతరం వార్త దినపత్రిక ఎంతో కృషి చేస్తుందన్నారు. సమాజ శ్రేయస్సు కోసం పని చేయడంలో పత్రికలది కీలక పాత్రని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ బి.రామారావు, హెడ్ కానిస్టేబుల్ దేవేందర్, మహిళా కానిస్టేబుల్స్ ప్రత్యూష, శ్వేతతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో సంక్రాంతి పురస్కారాలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలోవివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన సీనియర్ సిటీజెన్లకు సంక్రాంతి పురస్కారాలను ,ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. మంగళవారం జిల్లా సీనియర్ సిటీజేన్స్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కందుకూరి కృష్ణా రెడ్డి,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఉపాధ్యక్షుడు పూసాల అశోక్ రావు,బాలయ్య,ఎమ్.డి.యాకూబ్,సయ్యద్ యూసుఫ్,సత్యన్నారాయణ, సంజీవరావు,ఎమ్.డి.ఇక్బాల్,సుగుణాకర్‌రావు, కరుణ,విజయలక్ష్మి, జిల్లా, డివిజన్,మండలాల సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాలి చెట్ల పొదల్లో ఇరిగేషన్ లో అగ్ని ప్రమాదం

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని నాలుగో వార్డ్ జవహర్ నగర్ లో గల ఇరిగేషన్ ల్యాండ్ లో రాత్రి 8 గంటల ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు అగ్గి తగలపెట్టడంతో చెట్ల మొక్కలు పెద్ద ఎత్తున మంట అడ్డుకొని మంటలు చెలరేగాయి. స్థానికులు మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ బిరుదు సమతా కృష్ణ కు సమాచారం అందించగా వారు హుటాహుటిన అక్కడికి చేరుకొని స్థానికుల సహకారంతో నీళ్లు పోసి మంటలను ఆరిపారు.

# మున్సిపల్ ఓటర్ లిస్టు అక్రమలపై వెంటనే సవరణ చేయాలి

**బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్**

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:**

మున్సిపల్ ఓటర్ లిస్టు అక్రమాలపై వెంటనే సవరణ చేయాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయం ఎదుట మంగళవారం బిజెపి శ్రేణులు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ మాట్లాడుతూ మెట్ పల్లి పట్టణ ఓటర్ లిస్టులో కొన్ని వార్డులలో ఓట్లను తొలగించి వేరే వార్డులో చేర్చడంపై మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగినట్లు పేర్కొన్నారు. ఓటర్ లిస్టు ముసాయిదాపై అభ్యంతరాలను రాతపూర్వకంగా ఫిర్యాదులు చేసిన గాని మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. పట్టణంలోని 26వ వార్డులో ఉన్న 140 ఓట్లను తొలగించి అదే వార్డులో చేరుస్తామని హామీ ఇచ్చిన అధికారులు అట్టి ఓట్లను చేర్చకపోవడం జరిగిందన్నారు. అదేవిధంగా 18వ వార్డులో 25 వార్డుకు చెందిన 300 ఓట్లను చేర్చడం జరిగిందని వాటిని చేర్చవద్దని ఫిర్యాదులు చేసిన గాని పట్టించుకోలేదన్నారు. ఇలా మెట్పల్లి పట్టణంలో చాలా వార్డులలో ఓటరు సవరణలో అవకతవకలు జరిగినట్లు పేర్కొన్నారు. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ మున్సిపల్ అధికారులను ఎన్నికల అధికారులు తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించినట్లు పేర్కొన్నారు. 26వ వార్డులో తొలగించిన ఓట్లను సరిచేయాలని మున్సిపల్ అధికారులను డిమాండ్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి



కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనికెల నవీన్, బిజెపి జిల్లా నాయకుడు చింతల శ్రీకర్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శులు సుంకేట విజయ్, కుడుకల రఘు, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు బొడ్ల నాగేష్, మద్దెల లావణ్య, జుంగుల అనిల్ గౌడ్, రమేష్, సుంకే అశోక్, తోకల నరేష్, కార్యదర్శులు ముక్క నరేష్, గుంటుక హనుమాన్లు, నరసయ్య, దత్తు, ఆనంద్, లింగేశ్వర్, దండకే నరసయ్య, కే శ్రీనివాస్, కోశాధికారి తల్లోజు భాస్కర్, రజిని. బీజేవైఎం నాయకులు గోపనవేణి రమేష్ యాదవ్, బొడ్ల గౌతం, భీమనాథ్, విజయ్, శేఖర్, కుమార్, గంగాధర్, నారాయణ, జక్కని నందు వార్డు ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణకారుల సంక్షేమానికి కృషి చేస్తా

**స్వర్ణకార సేవా సంఘం భవన్న కోసం ప్రొసీడింగ్ అందచేత కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.**



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** నియోజకవర్గంలో స్వర్ణకారుల సంక్షేమానికి తన వంతుగా కృషి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు కే.ఆర్. సురేష్ రెడ్డి సహకారంతో మెట్‌పల్లి స్వర్ణకార సంఘానికి రూ. 2,50,000/ల ప్రొసీడింగ్స్ పత్రాన్ని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మంగళ వారం పట్టణంలో స్వర్ణకార సంఘం అధ్యక్షులు వంగళ మహేష్,కుల సంఘం సభ్యులకు మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ..స్వర్ణకార సభ్యులు ఎవరైనా మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయడానికి బిఆర్ఎస్ పార్టీ తరపున అవకాశం ఇస్తానని సభ్యులకు తెలిపారు. అలాగే తాను ఎమ్మెల్యేగా గెలిచి రెండు సంవత్సరాలు పూర్తవు తున్నప్పటికీ అభివృద్ధి కోసం ప్రస్తుతం ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి నిధులు కూడా నియోజకవర్గానికి అందలేదని అన్నారు.అయినప్పటికీ బీఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యుల సహకారంతో నియోజకవర్గానికి అవసరమైన నిధులను తీసుకువచ్చి,ప్రజలకు సేవలందిస్తున్నామని తెలిపారు. ఈనిధుల మంజూరుకు సహకరించిన బీఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు కే.ఆర్.సురేష్ రెడ్డి కి ఎమ్మెల్యే సంజయ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే సంజయ్ ను స్వర్ణకార సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో వ్యాపార సంఘ అధ్యక్షులు తోగిటి రమేష్,ఉపాధ్యక్షులు బెజ్జరపు రఘునాథ్,గాలిపెల్లి నాగరాజ, కార్యదర్శి తిప్పర్తి వెంకటేష్,నాయకులు తునికి భూమయ్య,తునికి చిన్న అంజయ్య ,ఇల్లెందుల కృష్ణమాచారి, ఇల్లెందుల శ్రీనివాస్,బెజ్జరపుమురళి, కోటగిరి దశరథం, ఏలేశ్వరం వెంకటనర్స య్య , కడార్లా హరికృష్ణ,సత్తయ్య, కిషన్ , నాంపల్లి మారుతి ,జక్కం బాబు,యామ రాజయ్య ఇల్లెందుల శ్రీధర్ ,వెంకటేష్ ,మహేందర్ , ఇల్లెందుల రామానుజం, మమనోహర్, తిప్పవరపు అశోక్ ,దుర్శెట్టి శ్రీనివాస్, తిప్పర్తి శివ,తోగిటి ప్రవీణ్,ఇంజనీర్ బెజ్జరపు శివచరణ్,స్వర్ణకార సంఘం కార్యదర్శి తోగిటి విద్యా సాగర్,కోశాధికారి మల్యాల రాజశేఖర్,సహాయ కార్యదర్శి సతీష్,ఉపాధ్యక్షులు కలికోట లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ అభ్యర్థుల ఎంపికలో పైరవీలకు తావులేదు

**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు.**

**మెట్ పల్లి,ప్రభాతవార్త:** మున్సిపల్ వార్డు కౌన్సిలర్ అభ్యర్థుల ఎంపిక విషయంలో ఎలాంటి పైరవీలకు తావులేదని,ఏఐసీసీ,పీసీసీ ఆదేశాల మేరకు నిర్వహించే సర్వే ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు అన్నారు.మెట్పల్లి పట్టణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా వార్డులలో కాంగ్రెస్ పార్టీ బీఫారం కోసం దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని పట్టణంలోని జువ్వాడి భవన్ లో నియోజక వర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ లు మంగళవారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అధిష్ఠాన నిర్ణయం మేరకు అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని,ఇందులో ఎవరి ప్రమేయం ఉండదని, ఎంపిక ప్రక్రియ అంతా అధిష్టానమే చూసుకుంటుందని పేర్కొన్నారు.ఎంపిక ప్రక్రియ సర్వేలో భాగంగా సేవాభావం కలిగి ఉన్నవారికి టికెట్ ఖచ్చితంగా ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ,మండల అధ్యక్షులు జెట్టి లింగం, తిపిరెడ్డి అంజిరెడ్డి,మాజీ జెడ్పీటిసి ఆకుల లింగారెడ్డి,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, నాయకులు సంతోష్ రెడ్డి,నునుగొండ నరేష్,దుర్గం శేఖర్,బత్తుల భరత్, నాయిని సురేష్ గౌడ్,జాజాల రాజగోపాల్,షేక్ మహమ్మద్, ముఖీమ్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు.**



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు అన్నారు.పట్టణంలోని ఆరపేట కు చెందిన బొజ్జ దేవయ్య రైతు అనారోగ్యంతో మృతి చెందగా.. కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ నర్సింగ రావు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రైతు బీమా రూ. ఐదు లక్షల చెక్కును ఆయన కుమారుడు బొజ్జ అనిల్ కు మంగళవారం అందజేశారు.ఈసందర్బంగా జువ్వాడి నర్సింగ రావు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు వర్తింప చేస్తుందని, రైతు రుణమాఫీ తదితర పథకాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ,మండల అధ్యక్షులు జెట్టి లింగం,తిప్పిరెడ్డి అంజిరెడ్డి,మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి, నాయకులు దొనోజు వెంకటేష్, రైసొద్దీన్, పన్నాల మాధవరెడ్డి,షేక్ మహమ్మద్, అబ్దుల్ షకీల్, ధ్యావన పెల్లి రాజారాం,పూదరి నర్సా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త



# ఇబ్రహీంపట్నంలో అలరించిన ముగ్గుల పోటీలు

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :**



సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఇబ్రహీంపట్నంలో తెలంగాణ జనసమితి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమంలో అతివలు పాల్గొని విజయవంతం చేశారు. ఇబ్రహీంపట్నంలోని గ్రామపంచాయితి ఆవరణలో నిర్వహించిన ముగ్గుల పోటీ ఉత్సవాలకు జనసమితి పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ కంతి మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ముగ్గులపోటీ కార్యక్రమానికి ఉపాధ్యాయురాళ్లు కవిత, సరిత న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. మొదటి బహుమతిగా. ఒద్దె ఉషరాణి, అట్నాల ధనాశ్రీ, రెండవ బహుమతిగా జిల్లపెల్లి నిత్య విజేతలుగా నిలిచారు. పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు అందించారు. ముగ్గులపోటీ కార్యక్రమానికి జనసమితి పార్టీ నాయకులు చింతకుంట శంకర్, కంతి రమేష్, గూడ రాజారెడ్డి, కాట దశరథ్ రెడ్డి, ఆశల గంగాధర్, జిల్లపెల్లి దిలీప్, పసునూరి మారుతి ఒద్దె సోమేష్, కంతి మోసే సంజీవ్, జిల్లా రాజేందర్, మల్లయ్య యాదవ్, చిన్న మల్లయ్య, కిషోర్ గౌడ్, నగేష్, తిరుపతి చారి, బంటు గణేష్, మహిళలు పురప్రముఖులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:**



మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఖాదీ కాంప్లెక్స్ లోని కుట్టు శిక్షణ కేంద్రం వద్ద మెల్విన్ జోన్స్ జన్మదినం సందర్భంగా మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను క్లబ్ అధ్యక్షులు వెల్ముల శ్రీనివాసరావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు దొంతుల ఆంజనేయులు, ఇల్లెందుల శ్రీనివాస్, మర్రి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గోదా రంగనాధుల కళ్యాణం

**కళ్యాణం లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్**

**మల్లాపూర్ ప్రభాతవార్త మల్లాపూర్** మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర టెంపుల్ లో ధనుర్మాస సందర్భంగా గోదారంగనాధుల కళ్యాణం వీడీసీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్,వి డి సి చైర్మన్ సంగ గంగరాజం, తుకారాం, జీవన్, శ్రీను, శ్రీధర్, రమేష్, వి డి సి సభ్యులు గ్రామ భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# గర్భిణీలకు ఏ.ఎన్.సీ చెకప్ లపై దృష్టి సారించాలి

**సిరిసిల్ల బ్యూరో, జనవరి 13, ప్రభాతవార్త**

గర్భిణీలకు ఏఎన్సీ చెకప్ లపై ప్రత్యేక దృష్టి సారించాలని, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వీర్నపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్ సీ)లో మంగళవారం ఇంచార్జి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఓపీ, వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. ఏ.ఎన్.సీ నమోదు, ఎన్.సీ.డీ స్క్రీనింగ్ టెస్టులపై ఆరా తీశారు. వ్యాక్సిన్ గది, ల్యాబ్, ఫార్మసీ, తదితర వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రభుత్వ వైద్యశాలల్లోనే ప్రసవాలు, చికిత్స పొందేలా వైద్య సిబ్బంది క్షే త్ర



స్థాయిలో గర్భిణీ స్త్రీల ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై వివరించి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

# ఆపరేషన్ స్మైల్ పకడ్బందీగా నిర్వహిద్దాం

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

: ఆపరేషన్ స్మైల్ జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆపరేషన్స్ స్మైల్ సంబంధిత శాఖ అధికారులతో జిల్లా అదనపు ఎస్పీ సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ గడిచిన13 రోజుల్లో జిల్లాలో 28 మంది పిల్లలను రెస్క్యూ చేసి సిడబ్ల్యుసి ఆధ్వర్యంలో తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి అప్పగించడం జరిగిందన్నారు .18 సంవత్సరాలలోపు పిల్లలను పనిలో పెట్టుకుని వారితో పని చేయిస్తున్న వారిపై 03 కేసులు నమోదు చేశామన్నారు

ఈ సమావేశంలో డి డబ్ల్యు ఓ లక్ష్మీ ్మ రాజాం, సి డబ్ల్యూ సి చైర్పర్సన్ అంజయ్య,ఎస్.ఐ లు ఎల్లగౌడ్,లక్పతి,మెడికల్ ,హెల్త్ నయుమ్ జహార్,ఏ ఏఎస్ఐ ప్రమీల,మహిళా కానిస్టేబుల్స్ శ్రీలత, ప్రియాంక, కానిస్టేబుల్స్ గంగరాజం, శ్రీనివాస్,అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# యువకులు క్రీడల్లో రాణించాలి.

**..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..తంగళ్ళపల్లి**

మండల కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా టిపిఎల్ 5 క్రికెట్ పోటీలు నిర్వహించగా సర్పంచ్ మోర లక్ష్మీ ్మరాజం క్రికెట్ పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ యువకులు క్రీడల్లో రాణించాలన్నారు.యువకులు క్రీడలను ఉత్సాహంగా,ఉత్తేజంతో జరుపుకొని క్రీడలను ఆస్వాదించాలని,మంచిగా ఆడడానికి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.క్రీడలు మానసిక,శారీరక ఉల్లాసాన్ని కలిగిస్తాయని,క్రీడలతో స్నేహభావం పెంపొందుతు పాల్గొన్నారు. ఒదని,గెలుపోటములు,సహజమని యువతకు సూచించారు.అనంతరం గ్రామానికి చెందిన క్రికెటర్ ముద్ర కోలా లోకేష్ అనారోగ్యంతో మృతిచెందగా



నాయకులు, క్రీడాకారులు శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజభింకర్ రాజన్న,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగ్ గౌడ్,మాజీ సర్పంచ్ అంకారపు రవీందర్,మాజీ ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు పెద్దూరి తిరుపతి, కురుమ సంఘం మండల అధ్యక్షుడు ఎగుర్ల కర్ణాకర్, నవీన్ రెడ్డి,పవన్ రెడ్డి,ఎగుర్ల పాల్గొన్నారు.

# టి పి టి ఎఫ్ డైరీ ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త.**

:తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ డైరీని జిల్లా కలెక్టర్ గరిమా అగ్రవాల్ మంగళవారం ఆవిష్కరించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి ఉత్తీర్ణతలో జిల్లా రాష్ట్రంలోనే అత్యుత్తమ స్థానంలో ఉండాలని కోరారు. పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో అందరం కలిసికట్టుగా పనిచేయాలన్నారు.వివిధ విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు దుమాల రమనాథ్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి విక్కుర్తి , అంజయ్య జిల్లా ఉపాధ్యక్షులు




మందాడి శ్రీనివాసరెడ్డి, నూగురి దేవేందర్, జిల్లా కార్యదర్శి చకినాల రామచంద్రం , వేములవాడ మండలం అధ్యక్షులు బొజ్జ కృష్ణ , తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు బండి ఉపేందర్ , రూరల్ మండలం అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా కౌన్సిలర్ చకినాల భాస్కర్ మొదలగు వారు పాల్గొన్నారు

# రోడ్డు భద్రతా చర్యలు పకడ్బందీగా చేపట్టాలి

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త**

:రోడ్డు భద్రతా చర్యలు పకడ్బందీగా చేపట్టాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రోడ్డు సేఫ్టీ కమిటీ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం ఆర్ అండ్ బీ, నేషనల్ హైవేస్, పీ ఆర్, పోలీస్, ట్రాన్స్ పోర్ట్, వైద్య, ఎక్సైజు, విద్య, ఆర్టీసీ తదితర శాఖల అధికారులతో రోడ్డు సేఫ్టీ కమిటీ చైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. సిద్దిపేట నేషనల్ హైవే, వేములవాడ కోరుట్ల మార్గం, కరీంనగర్ కామారెడ్డి మార్గం, సిరిసిల్ల – కరీంనగర్ మార్గంలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద రంబుల్ స్ట్రిప్స్, సోలార్ సిగ్నల్స్, సైన్ బోర్డ్స్, రోడ్ల మరమ్మతు, కనెక్టింగ్ రోడ్ల కోసం పక్కా ప్రణాళిక తయారు చేసి, వచ్చే సమావేశంలో



దానికి సంబంధించిన, అభివృద్ధి పనుల వివరాలను తెలుపాలని ఆదేశించారు. రహదారుల్లో స్పీడ్ గన్స్, సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆయా శాఖల అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, ఇప్పటికే ఉన్న వాటిని మరోసారి పరిశీలించాలని సూచించారు.

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

:యూడీఐడీ బ్లాక్ (విభాగం) పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ (జీజీహెచ్)లో యూడీఐడీ కేంద్రం కోసం బ్లాక్ (విభాగం), ప్రత్యేక టాయిలెట్ నిర్మాణ పనులు, ఫర్నిచర్, ఇతర పనులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యూడీఐడీ బ్లాక్ (విభాగం) ప్రవేశ ద్వారం వద్ద నేమ్ బోర్డు రాయించాలని, గోడలపై రంగులు వేయించాలని, ఆవరణ అంతా ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని సూచించారు. యూడీఐడీ కోసం వచ్చే దివ్యాంగులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, త్వరగా పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు.



# సిరిసిల్ల వార్త



# రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ప్రసాద్ రెడ్డి

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



గంభీరావుపేట రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా గడ్డమీద ప్రసాద్ రెడ్డి మంగళవారం ఎన్నికయ్యారు. సంఘ సభ్యులంతా స్థానిక సంక్షేమ సంఘ భవనంలో సమావేశము ఏర్పాటై ప్రత్యక్షంగా రెడ్డి సంక్షేమ సంఘ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. 107 సంఘ సభ్యులు ఓటింగ్ లో పాల్గొనగా గడ్డమీది ప్రసాద్ రెడ్డికి 62 ఓట్లు, ప్రత్యర్థి కామిడి సంజీవరెడ్డికి 43 ఓట్లు వచ్చాయి. రెండు ఓట్లు చెల్లకుండా పోగా, 19 ఓట్ల మెజార్టీతో ప్రసాద్ రెడ్డి గెలుపొందినట్లు ఎన్నికల నిర్వాహకులు ప్రకటించారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా ముత్యాల సంజీవరెడ్డి, చందుపట్ల అశోక్ రెడ్డి, కోశాధికారిగా లక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్కిరెడ్డి మహేశ్వర్ రెడ్డి తోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా లక్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, లక్కిరెడ్డి సంతోష్ రెడ్డి, లింగారెడ్డి గారి భరత్ రెడ్డి లు వ్యవహరించారు. నూతనంగా ఎన్నికైన రెడ్డి సంక్షేమ సంఘ కార్యవర్గాన్ని ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

# ఘనంగా ముగ్గుల పోటీలు. .

**...ఎల్లారెడ్డిపేట జనవరి 13,ప్రభాతవార్త**



ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో 26 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ ముగ్గుల పోటీలలో మొదటి బహుమతి దాసరి నాగరాణి, రెండవ బహుమతి చేపూరి శివాని ,మూడవ బహుమతి చేపూరి వెన్నెల లు కైవసం చేసుకున్నారు. గెలుపొందిన మహిళలకు సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, ఉప సర్పంచ్ పొన్నాల మణెమ్మ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దాసరపు సంగీత, దండు పద్మ, బైరి అరుణ జ్యోతి, కొండ పరశురాములగౌడ్, దాసరి లావణ్య, అందే దేవరాజు, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, బిల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు మహిళా సంఘాలు యువజన సంఘాలు విద్యార్థినిలు పాల్గొన్నారు గ్రామపంచాయతీ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ ఉప సర్పంచ్ పొన్నాల మనమ్మ మరియు పాలకవర్గానికి సంక్రాంతి సంబరాలు సందర్భంగా గ్రామంలోని మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామాలలో క్రికెట్ పోటీల సందడి

**....ఎల్లారెడ్డిపేట జనవరి 13, ప్రభాత వార్త**

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్, గొల్లపల్లి, వెంకటాపూర్ తదితర గ్రామాలలో క్రికెట్ పోటీల సందడి నెలకొంది. బొప్పాపూర్ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాసరెడ్డి,ఉపసర్పంచ్కొండాపురం వెంకట్ రెడ్డి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్ లు యువతను ఆకట్టుకోవడానికి, ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రయత్నంలో వున్నారు.



# సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండగ

**-కలెక్టరేట్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు**
**-ముగ్గుల ద్వారా పోష్ చట్టం 2013 పై అవగాహన**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:







సంక్రాంతి పండగను పురస్కరించుకుని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ సముదాయంలో మహిళా ఉద్యోగినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కేవలం సంప్రదాయ ముగ్గులకే పరిమితం కాకుండా, "పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం పరిష్కారం) చట్టం 2013" అనే సామాజిక ఇతివృత్తంతో ఈ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దంపతులు పాల్గొని, మహిళా ఉద్యోగినులు వేసిన ముగ్గులను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, ఉద్యోగులకు భోగి, సంక్రాంతి మరియు కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ మహిళలకు పని ప్రదేశాల్లో రక్షణ కల్పించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా లైంగిక వేధింపుల నిరోధక చట్టం యొక్క గోడ పత్రికను (పోస్టర్) జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. చట్టంపై అవగాహన: జిల్లా సంక్షేమ అధికారి బి. నరేష్ పి.పి.టి (పి పి టి) ప్రెజెంటేషన్ ద్వారా పి ఓ ఎస్ హెచ్ చట్టం2013 యొక్క ప్రాముఖ్యతను, ఫిర్యాదుల పరిష్కార విధానాలను వివరించారు. ప్రతి సంస్థలో అంతర్గత కమిటీల (ఐ సి సి) ఏర్పాటు ఎంత ఆవశ్యకమో అధికారులకు, ఉద్యోగులకు వివరించారు. విజేతల వివరాలు: సృజనాత్మకతతో పాటు, చట్టం యొక్క అర్థాన్ని ముగ్గుల ద్వారా చాటిచెప్పిన విజేతలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహు మతులు: థీమ్ ఆధారంగా ఉత్తమ ముగ్గులు వేసిన వారికి అందిం చారు. ప్రోత్సాహక బహుమతులు: పోటీలో పాల్గొన్న మహిళా ఉద్యోగినులందరికీ జిల్లా కలెక్టర్ బహుమతులు పంపిణీ చేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం లో మహిళా ఉద్యోగులు మరియు మహిళలు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్, జిల్లా సంక్షేమ అధికారి బి. నరేష్, జిల్లా అధికారులు, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి మద్దతు సరే... అంతర్గత విషయంలో జోక్యం ఎందుకు...!

**-ఎన్నికల్లో జెండా మోసిన కార్యకర్తకే పార్టీ టికెట్**
**-రాయికల్ మున్సిపాలిటీలో జోన్లు ఎత్తివేస్తాం...**
**-మాజీమంత్రి జీవన్ రెడ్డి**

రాయికల్ ప్రభాతవార్త:



అసెంబ్లీ, పార్లమెంట్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా మోసిన కార్యకర్తలకు పార్టీ టికెట్లు వస్తాయని అభివృద్ధికి మద్దతు అంటూ కాంగ్రెస్ పార్టీ అంతర్గత విషయంలో జోక్యం ఎందుకని మాజీమంత్రి జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాయికల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన వెంటనే నూతన ఇంటి నిర్మాణాలకు అడ్డంకుగా ఉన్న జోన్ విధానాన్ని పున పరిశీలించి జోన్ వ్యవస్థను రద్దుచేసి, తై బజార్ ఎత్తివేస్తామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్న రాయికల్ పట్టణంలో శంకుస్థాపన చేసిన 60 డబుల్ బెడ్ల నిర్మాణం పూర్తి చేయలేకపోయారని, రేషన్ కార్డు లేక తొమ్మిదేళ్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారని అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన విధానంతోనే అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందించి సన్నబియ్యం పంపిణీ చేస్తుందన్నారు. త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు నిరుపయోగంగా ఉన్న ఫిల్టర్ బెడ్ మరమ్మత్తులకు 5కోట్ల నిధులు మంజూరు చేపట్టగా పనులు జరుగుతున్నాయని ప్రతి ఇంటికి నల్ల పెట్టి నీళ్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగర వేసేందుకు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ప్రజలు మన పక్షాన ఉన్నారని అవకాశవాదుల పక్షాన లేరని వివరించారు. అధికారం కోసం కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలు ఫలితాలు అనుభవించే సమయంలో ఇత్తేసి పొత్తు కూడుతాం ఏంటని ఎద్దేవా చేశారు. బోర్నపల్లి బ్రిడ్జి మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కు సూచించగా 70 కోట్ల నిధులు బ్రిడ్జి నిర్మాణానికి మంజూరు చేశారని అంతమాత్రాన నేను పార్టీ మారలేదన్నారు. ప్రతిపక్షంలో ఉండి ప్రజల పక్షాన పోరాటం చేసేందుకు అధికారం పౌర హక్కుగా భావించి కొట్లాడాలన్నారు. మంత్రి అడ్లూరి చొరవతో బోర్నపల్లి, జగన్నాథ్ పూర్ బ్రిడ్జి నిర్మాణానికి 18 కోట్లు నిధులు మంజూరు చేపించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, నాయకులు ఎద్దండి భూమారెడ్డి, కొయ్యేడి మహిపాల్, దాసరి గంగాధర్, దివాకర్, కడకుంట్ల నరేష్, రాకేష్, షాకీర్, షంషేర్, మున్నా, శ్రీకాంత్, బత్తిని భూమయ్య, కొత్తపెల్లి గోపాల్, రాజారెడ్డి, నాగరాజు, అశోక్, ఆనందం, భూమయ్య, రాజీవ్, గంగారెడ్డి, రాజేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# కార్యవర్గాన్ని సన్మానించిన శ్రీ లక్ష్మీ గణేశ మందిరం బాధ్యులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త

నూతనంగా ఎన్నికైన టియూడబ్ల్యూజె (ఐజెయూ) అనుబంధ జగిత్యాల పట్టణ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులను మంగళవారం కరీంనగర్ రోడ్డులోని శ్రీ లక్ష్మీ గణేశ మందిరం కు ఆహ్వానించి ఆ దేవాలయ బాధ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ నేపథ్యంలో కార్యవర్గ సభ్యులందరికి వారి కార్యవర్గం శుభాకాంక్షలు తెలిపి, వేద బ్రాహ్మణుల చే కండువాలు కప్పి ఆశీర్వ చనం అందించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్లాల రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అన్న దానం వంటి సామాజిక కార్యక్రమాలు చేస్తూ, దేవాలయం లో ప్రతీ మంగళవారం ప్రత్యేక పూజలు, సత్సంగం తో పాటు హారతి కార్యక్రమాలు కొనసాగించటం అభినంద దాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కన్వీనర్ కోటగిరి శ్రవణ్ కుమార్, సేవ సంఘం కన్వీనర్ జిల్లా ప్రభాకర్, యాదగిరి మారుతి రావులు పాల్గొనగా, పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్లాల రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్, ఉపాధ్యక్షులు ముసిపట్ల దేవేందర్, శనిగరపు శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కడార్ల రంజిత్ కుమార్, సంయుక్త కార్యదర్శి బద్దం నారాయణ రెడ్డి, గాజుల మహేష్, కార్యవర్గ సభ్యులు నీరటి గంగాధర్, సామ మహేష్, వాసం రఘు కుమార్, కట్కూరి సంతోష్ లు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త



## గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను వెలికి తీసేందుకు సీఎం కప్

**-ఎస్సై సుధీర్ రావు**

రాయికల్ ప్రభాతవార్త:



గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభ గల క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా సీఎం కప్ క్రీడాపోటీలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని ఎస్సై సుధీర్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సీఎం కప్ క్రీడాపోటీల టార్చ్ ర్యాలీ ని రాయికల్ ఎస్సై సుధీర్రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ జిల్లాలోని అన్ని మండల కేంద్రాలను చుడుతూ వారం రోజులపాటు కొనసాగుతుందన్నారు. యువత తమ క్రీడా ప్రతిభను కనబరచడానికి సీఎం కప్ పోటీలు సువర్ణ అవకాశమని ఈ పోటీలను యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ అవకాశాన్ని గ్రామీణ స్థాయి యువవిద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. క్రీడాపోటీలకు సంబంధించిన అవగాహన కల్పించడానికి అన్ని మండల కేంద్రాలలో టార్చ్ర్యాలీ కొనసాగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ నాగార్జున, మండల పంచాయతీ అధికారి సుష్మ, జగిత్యాల జిల్లా డి వై ఎస్ ఓ రవికుమార్, పేట అధ్యక్షులు విశ్వప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు పురె రమేశ్, పారిపెల్లి గంగాధర్, బందెల శ్రీనివాస్, రాజేష్, బత్తిని భూమయ్య, కాంగ్రెస్, బిజెపి, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, కుర్మ మల్లారెడ్డి, ఎలిగేటి అనిల్, ఆమెత్యు కబడ్డీ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కుర్మ సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యాయులు పొన్నం రమేష్, గాజంగి రాజేశం, రాపర్తి నరసయ్య, కుంబాల శ్రీనివాస్, నాయకులు మహిపాల్, దివాకర్, భూమా గౌడ్, మున్నా, రవి కాంత్, శ్రీధర్, భూమేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అష్టలక్ష్మి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జిల్లా కేంద్రం బైపాస్ రోడ్డు సమీపంలోని శ్రీ అష్టలక్ష్మి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా, ధనుర్మాస పరిపూర్ణత కొరకై, మరియు లోక కళ్యాణార్థమై, గోదా రంగనాయకుల కళ్యాణ మహోత్సవం జరిగింది. ఆలయ అర్చకులు రమేష్ పాండే, మరియు నంబి చిన్నస్వామి ( నరసింహ ఆచార్య ) కార్యక్రమ నిర్వహించారు. ఈనాటి కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు గరి పెల్లి శమంత, డాక్టర్ గరి పెల్లి శశి కుమార్, మరియు సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, భక్తులు మాతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్లలో ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించాలి

**-కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:






భూములు,ప్లాట్ల రిజిస్ట్రేషన్లలో ప్రభుత్వ నిబంధనలు మార్గదర్శకాలు తూచా తప్పకుండా పాటించాలని జ కలెక్టర్ పమేలా సత్పతి, సబ్ రిజిస్ట్రార్లను,తహసిల్దార్లను ఆదేశించారు.రెవిన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సబ్ రిజిస్ట్రార్లు, తహసిల్దార్లు, సుడా అధికారులతో కలెక్టర్,మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయితో కలిసి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. భూముల రిజిస్ట్రేషన్లు, నిషేధిత జాబితా, లేఅవుట్ తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత సమావేశంలో చర్చించిన విధంగా అన్ని శాఖల వద్ద నవీకరించిన భూముల నిషేధిత జాబితా ఒకే రకంగా ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ జాబితా సబ్ రిజిస్టర్, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్, తహసిల్దార్ స్థాయిలో తప్పక అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ జాబితాకు సంబంధించిన ప్రతిని కార్యాలయాల్లో అందరికీ అందుబాటులో ఉండే చోట ప్రదర్శించాలని తెలిపారు. కొనుగోలు,అమ్మకం దారులు భూముల రిజిస్ట్రేషన్ కు వెళ్లే ముందు తగిన కొన్ని సూచనలను తెలియజేస్తామన్నారు.ఈ మార్గదర్శకాలు కొనుగోలు, అమ్మకం దారులు చదువుకునేలా ఏర్పాటు చేయాలని తెలిపారు. కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం, ఇంటి నెంబరు ఆధారంగా రిజిస్ట్రేషన్ చేయాల్సి వస్తే మున్సిపల్ నుండి జారీ చేసిన ఎస్ఓపి ఉత్తర్వుల్లోని మార్గదర్శకాలు అనుసరించాలని అన్నారు. అక్రమంగా ఉన్న హౌస్ నెంబర్లు ఇప్పటికే రద్దు చేశామని, ఆ జాబితా అన్ని సబ్ రిజిస్టర్ ఆఫీసర్లకు పంపిస్తామని తెలిపారు. రిజిస్టర్ చేసే ముందు రిజిస్ట్రారు ప్రభుత్వ నిబంధనలన్నీ పరిగణలోకి తీసుకోవాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే సిసిఏ రూల్స్ ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్లాట్ల రిజిస్ట్రేషన్ కు ముందు లేఅవుట్ ప్రక్రియను పరిశీలించాలని అన్నారు.

### తహసిల్దార్లతో సమావేశం

ప్రజాసేవలో రెవెన్యూ శాఖ కీలకపాత్ర పోషిస్తుందని కలెక్టర్ అన్నారు. తహసిల్దార్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని, సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో సందర్శించాలని తెలిపారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, పారదర్శకంగా పనిచేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్,జిల్లా రిజిస్ట్రార్ పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## అందరిని ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు, రాజరాజేశ్వర హాస్పిటల్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటిల్లో విజేతలకు రాజరాజేశ్వర హాస్పిటల్ డాక్టర్ శిరీష,అనిల్,సౌజన్యం తో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను చేశారు..కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు,మాజీ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి రాజరాజేశ్వర హాస్పిటల్ డాక్టర్ ఉపేందర్ రావు, శిరీష,అనిల్, శ్రీనివాస్ రెడ్డి బేతి శ్రీనివాస్ రెడ్డి,వార్డు సభ్యులుతాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్,బోయిని శంకరయ్య, పోతుగంటి అనిల్,కొర్రి వంశీ,కనపర్తి చంద్రశేఖర్ భవాండ్ల ప్రవీణ్, బోయిని సతీష్,గ్రామపంచాయతీ కారోబార్ శ్రీనివాస్, పాలకేంద్రం ఛైర్మన్ తమ్మనవేణి శ్రీనివాస్ యాదవ్,నాయకులు గొల్లపెల్లి మల్లేశం, బొంగని రమేష్,దేశిని ఐలయ్య, కనపర్తి బస్వరాజు, సతయ్య, పోతుగంటి రమేష్ తమ్మనవేని శ్రీనివాస్ కర్ర అనిల్,గొల్లపెల్లి తిరుపతి, కాల్వ శ్రీనివాస్, గుజ్జుల తిరుపతి, భాస్కర్ రెడ్డి, రవితదితరులు పాల్గొన్నారు

## ఆటో, క్యాబ్ డ్రైవర్లకు అవగాహన

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు 2026 క్యాలెండర్ 13వ రోజు కార్యక్రమం లో భాగం గా జిల్లా రవాణాశాఖ జువ్వాడి చొక్కారావు సారధి రోడ్డు భద్రత పార్క్ కాన్ఫరెన్స్ హాలులో ఆటో,క్యాబ్ డ్రైవర్ల కు డిఫెన్స్ డ్రైవింగ్ కు సంబంధించిన మెలకువలు, డ్రైవింగ్ నైపుణ్యాల పునశ్చరణ తరగతుల తో పాటు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రథమ చికిత్స తో పాటు సి.పి.ఆర్ విధానాన్ని తిమ్మాపూర్ పి.హెచ్.సి డాక్టర్ ప్రణవ్ వివరించారు. దైనందిన జీవనం లో తమ వృత్తి పరమైన బాధ్యత లో భాగం గా వివిధ రకాల వాహనాల ను నడుపుతున్న డ్రైవర్ల కు వివిధ రకాల రోడ్డు నియమాలను పి.పి.టి ద్వార ఇన్ స్ట్రక్టర్ సారిక వివరించారు. కార్య క్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆర్. టి.ఏ మెంబర్ పడాల రాహుల్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాల ను పాటిస్తూ భద్రత తో కూడిన ప్రయాణాల ను కొనసాగించాలని,ఘోర రోడ్డు ప్రమాదాల లో గాయపడిన బాధితుల ను గోల్డెన్ అవర్ లో సమీప క్రిటికల్ కేర్ హాస్పిటల్లో చేర్పించిన వారిని రాహ్ వీర్ గా గుర్తించి 25,000 రూపాయల నగదు బహుమతి తో ప్రభుత్వం సత్కరిస్తుందని చెప్పారు. డి.టి.సి పెద్ద పల్లి పురుషోత్తం మాట్లాడుతూ డ్రైవర్లందరూ తమ దైనందిన వృత్తి జీవనం లో వాహనాలను నడిపేటప్పుడు సీటింగ్ కెపాసిటీ మేరకే ప్రయాణీకుల ను అనుమతించాలని ,క్రమం తప్పకుండా వెహికల్ ట్యాక్స్ చెల్లించాలన్నారు.డి.టి.ఓ శ్రీకాంత్ చక్రవర్తి మాట్లాడుతూ మానవ తప్పిదాల తోనే ఎనభై నాలుగు శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందున ట్రాఫిక్ నియమాల ను ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యాకఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు.ఈ కార్య క్రమంలో యమ్.వి.ఐ రవికుమార్,ఏ.యమ్.వి.ఐ లు స్రవంతి,హరితలతో పాటు రక్షణ రోడ్ సేఫ్టీ ఫౌండేషన్ కో ఆర్డి నేటర్ డాక్టర్ నీలం సంపత్ ,లయన్స్ క్లబ్ జోనల్ చేర్మన్ లయన్ జనార్ధన్ రావు, రవాణాశాఖ సిబ్బంది తో పాటు 150 మంది డ్రైవర్లు పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో పాల్గొన్న అందరితో ఆర్. టి.ఏ మెంబర్ పడాల రాహుల్ రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించారు.



# ఆరు నెలలకోసారి ఆరోగ్య మహిళ పరీక్షలు తప్పనిసరి

**కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



మహిళలకు ఆరు నెలలకు ఒకసారి ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలు తప్పనిసరిగా చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రేకుర్తిలోని పల్లె దవాఖానాను జిల్లా కలెక్టర్ మంగళవారం సందర్శించారు. ఈ దవాఖానాలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా వైద్య పరీక్షలను పరిశీలించారు. పలువురు మహిళలకు బీపీ పరీక్ష చేయించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మహిళ ఆరోగ్య మహిళా వైద్య పరీక్షలు చేయించుకునేలా వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని అన్నారు. ఆరు నెలల తర్వాత రెండవ దఫా వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. బిపి, షుగర్ వ్యాధి ఉన్నవారికి పల్లె దవాఖానా నుంచి ప్రతి నెలా మందులు అందజేయాలని తెలిపారు. రక్తహీనత ఉన్న వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి ఐరన్, క్యాల్షియం వంటి మాత్రలు అందజేయాలని, ఐరన్ సమకూరే ఆహారాన్ని సూచించాలని తెలిపారు.గర్భిణీలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నాలుగు ఏఎన్ సి పరీక్షలు చేయించాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవానికి అవగాహన కల్పించాలని అన్నారు. బాలింతలకు బలవర్ధకమైన ఆహారం సూచించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ముందస్తు సంక్రాంతి ఉత్సవాలు

కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త:



కరీంనగర్ డెయిరీ ఆవరణలో ముందస్తు సంక్రాంతి ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు.అందులో భాగంగా పాడి రైతులు, డెయిరీ ఉద్యోగుల పిల్లలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. డెయిరీ పరిధిలో అత్యధిక పాల సేకరణ చేసిన ఉద్యోగులకు, పోటీలలో గెలిచిన వారికి నగదు బహుమతులు అందించారు. మంగళవారం కరీంనగర్ డెయిరీలో నిర్వహించిన మీడియా సమావేశంలో డెయిరీ లక్ష్యాలు, రైతులకై తీసుకునే జాగ్రత్తలు వివరించారు. అనంతరం అవుట్ స్టాండింగ్ డెయిరీ ప్రొఫెషనల్ అవార్డు 2025 అందుకున్న సందర్భంగా చైర్మన్ చలిమెడ రాజేశ్వరరావు ను, ఉత్తమ మహిళా డెయిరీ ఫార్మర్ అవార్డు అందుకున్న జగిత్యాల జిల్లా సంగేపల్లి కి చెందిన అంకతి రాధ ను ఉద్యోగులు అభినందించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు,సంస్థల అధ్యక్షులు,పాల ఉత్పత్తిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ విద్యార్థులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం నగరంలోని వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ అని ప్రాంగణంలో విద్యార్థులను అభినందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.నేటి కాలంలో విద్యార్థులకు క్రీడలు తప్పనిసరి అని,పోటితత్వాన్ని అలవర్చుకొని విజయం సాధించగలుగుతారని అభిప్రాయపడ్డారు. తల్లిదండ్రుల సైతం వారి పిల్లలకు ఇష్టమైన క్రీడారంగంలో శిక్షణ ఇప్పించడమే కాకుండా ప్రోత్సాహం అందించి వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటువంటి టోర్నమెంట్లకు ప్రాతినిధ్యం ఇచ్చే విధంగా ప్రేరేపించాలని కోరారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు క్రీడలను వివిధ స్థాయిలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కోణంలో ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి జిల్లా స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి ఎం. శ్రీ శాన్వి 60 మీటర్ల పరుగులో మొదటి స్థానం, సిహెచ్ శాన్విక 300 మీటర్ల పరుగులో మొదటి స్థానం,ఏం. అభినందిత హై జంప్ లో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 18వ తేదీ నుండి అదిలాబాద్ జిల్లాలోని ఇందిరా గాంధీ ప్రయోదశి స్టేడియంలో నిర్వహించేటువంటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అవ్వడం చాలా గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సమ్మక్క-సారలమ్మ జాతరల కమిటీల నియామకానికి మంత్రి సురేఖకు వినతి పత్రం అందజేసిన ఓడితల ప్రణవ్



**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి అంగరంగ వైభవంగా జరిగే మేడారం శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతరతో పాటు ఉత్తర తెలంగాణ జిల్లాలోని అనేక మండల కేంద్రాలు, గ్రామాలలో సుమారు 50 సంవత్సరాలుగా సమ్మక్క-సారలమ్మ జాతరలు అంబరాన్నంటే సంబరంతో జరుగుతుంటాయి. అందులో భాగంగానే ఈ నెల 28న ప్రారంభమయ్యే సమ్మక్క -సారలమ్మ జాతరలకు కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలో జరిగే సమ్మక్క - సారలమ్మ జాతరలకు ఆయా గ్రామాల జాతర కమిటీల నియమాకానికి గత 15రోజులుగా స్థానిక నాయకులతో కసరత్తు చేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్ కమిటీలను ఏర్పాటు చేసి మంగళవారం రాష్ట్ర దేవదాయ, ధర్మదాయా శాఖ మంత్రి కొండ సురేఖను హైద్రాబాద్‌లోని ఆమె నివాసంలో ఓడితల ప్రణవ్ కలుసుకుని జాతర కమిటీల నియామకం కోసం మంత్రికి వినతి పత్రం సమర్పించారు. ఇలా ఉండగా నియోజక వర్గంలో అనేక చోట్ల జరిగే సమ్మక్క- సారలమ్మ జాతరకు మంత్రి హాజరు కావాలని ఓడితల ప్రణవ్ ఆహ్వానించారు. అందుకు సానుకూలంగా సహకరించిన కొండ సురేఖ జాతరలో సకల విధానాలైన కనీస మౌళిక సదుపాయాలను, ప్రత్యేక వసతులను ఏర్పాట్లు చేయాలని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సురేఖ ఓడితల ప్రణవ్‌కు సూచించారు. ఈ మేరకు ఒకటి, రెండు రోజుల్లో నియోజవర్గంలోని జాతర ఉత్సవ కమిటీల ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది.

## ఆసుపత్రిలో ఉన్న పేషంట్‌కు అత్యవసరంగా 5లక్షల రూపాయల ఎన్వోసి అందజేసిన మంత్రి శ్రీధర్‌బాబు

### సర్వత్ర హర్షం..


CHIEF MINISTER'S OFFICE

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:** అనారోగ్య కారణాల వల్ల హైద్రాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డుకు చెందిన యాంసాని సునీత భర్త రవీందర్ ఆర్థిక స్థోమతలేక వైద్య ఖర్చుల కోసం వారం రోజులుగా అలమటిస్తుండడంతో హుజురాబాద్ పట్టణానికి చెందిన తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ సంధానకర్త పిసిసి సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్ దృష్టికి పేషంట్ ఆరోగ్య పరిస్థితి మంగళవారం మధ్యాహ్నం తీసుకెళ్లడంతో ఆ వెంటనే స్పందించిన దొంత రమేష్ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు వినతి పత్రం అందజేయగా, అప్పటికప్పుడే వైద్య, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో సంప్రదించి రెండు గంటల వ్యవధిలోనే 5లక్షల రూపాయల ఎన్వోసి పేషంట్‌కు అంద జేయడంతో సునీత కుటుంబ సభ్యులు భావోద్వేగంతో ఒక్కసారిగా కన్నీంటి పర్యంతమయ్యారు. ఆర్థిక స్థోమత లేక కార్పోరేట్ ఆసుపత్రుల్లో ఉన్నతమైన వైద్యం అందించలేక కొట్టుమిట్టాడుతున్న తరుణంలో 10లక్షల రూపాయలు వెచ్చిస్తేనే.. సునీత ఆరోగ్యంతో బయట పడుతుందని వైద్యులు చెప్పడంతో విషాదంలో మునిగిపోయిన కుటుంబం ప్రభుత్వానికి విన్నవించడంతో మంత్రి శ్రీధర్‌బాబు చొరవ వల్ల తమ కూతురు వైద్యానికి 5లక్షల రూపాయల ఎన్వోసి ఇవ్వడం రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, దొంత రమేష్‌కు సునీత కుటుంబ సభ్యులు చేతులెత్తి మొక్కుతున్నారు. మున్సిపాలిటీలోని 12వ వార్డు కొత్తపల్లిలో సునీత ప్రాణాలు కాపాడిన మంత్రి శ్రీధర్‌బాబు సేవనిరతి పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సిరిసేడు గ్రామంలో సీసి కెమరాలు.. క్రికెట్ టోర్నమెంట్ ప్రారంబించిన హుజురాబాద్ ఎసిపి మాధవి



**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామం మీదుగా ఇసుక అక్రమ రవాణా.. గంజాయి, టేకుకర్ర ఇతర జిల్లాల అపరచిత వ్యక్తులు ఈ గ్రామం నుండి అటు జయశంకర్ భూపాలపల్లి, హన్మకొండ వరంగల్ జిల్లాలకు రవాణ సౌకర్యం ఉండడంతో గ్రామస్తుల సహకారంతో హుజురాబాద్ ఎసిపి వాసంశెట్టి మాధవి, సిఐ కె లక్ష్మినారాయణ, ఇల్లందకుంట ఎస్సై కె క్రాంతి కుమార్‌ల ఆధ్వర్యంలో మంగళవారం సిరిసేడు గ్రామంలో సీసీ కెమరాలను గ్రామంలోని ప్రధాన కూడలల్లో ఏర్పాటు చేసి ఎసిపి మాధవి చేతుల మీదుగా ప్రారంభించారు. ఇది ఇలా ఉండగా తెలంగాణ రోడ్డు భద్రత మాస్ ఉత్సవంలో బాగంగా ఇల్లందకుంట పోలీస్‌ల ఆధ్వర్యంలో సిరిసేడు గ్రామంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఎసిపి మాధవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎసిపి మాధవి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సిసి కెమరాల ఏర్పాటు అవశ్యకత దాని వల్ల జరిగే లాభాలను ఆమె వివరించారు. ఒక్క సిసి కెమెర వందమంది పోలీసులతో సమాన మని, సీసి కెమరాల ఏర్పాటులో పాలుపంచుకున్న సిరిసేడు గ్రామస్తులను ఎసిపి మాధవి అభినందించారు. తెలంగాణ రోడ్డు భద్రత మాస్ ఉత్సవాలలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రమాదాలు జరగకుండా తీసుకుంటున్న చర్యలపై ఆమె ప్రజలకు వివరించారు. రోడ్డు భద్రతలో ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలని ద్విచక్ర వాహనం వాడినప్పుడు విధిగా హెల్మెట్ ధరించడం, కారులో ప్రయాణించినప్పుడు సీట్ బెల్ట్ ధరించడం వల్ల ప్రాణాలను కాపాడుతుందని ఆమె అన్నారు. ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని ఆమె విజ్ఞప్తి చేసారు. క్రీడలు శారీరక దారుఢ్యానికి, మానసికమైన ప్రశాంతతకు దోహదపడుతాయని ఎసిపి మాధవి వివరించారు. ఈ కార్యక్రమంలో సిరిసేడు గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పలువురు గ్రామ పెద్దలు, క్రీడాకారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అపరఅయోధ్య ఇల్లందకుంటలో.. ఘనంగా శ్రీగోదా రంగనాయకుల కళ్యాణం

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:** దక్షిణ భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రం అపరఅయోధ్యగా పిలువ బడుతున్న ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో మంగళవారం ధనుర్మాస పర్వదినాలలో భాగంగా ఆలయ ప్రాంగణంలో ఆకాశమంత పందిళ్లు వేసి, భూదేవంత పీటలపై దేదీవ్యమానంగా సప్తవర్ణాల పుష్పాలతో అలంకరించిన పెళ్లి మంటపంలో ఆలయ ప్రధాన పూజరి శేషరామచార్యులు, శేషం నవీనచార్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీ గోదారంగనాయకుల (అండాల్) కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అశేశంగా తరలివచ్చిన భక్తులకు ఇల్లందకుంట దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు, కార్యనిర్వాహణాధికారి కె సుధాకర్, పాలకవర్గ సభ్యులు పాలకవర్గ సభ్యులు సకలవిధాల ఏర్పాట్లు చేసారు. కళ్యాణంలో కూర్చున్న దాతలు ఆలయానికి వెయ్యి రూపాయల చొప్పన రసీదులు చెల్లించి కళ్యాణంలో పాత్రులయ్యారు. వేద మంత్రోశ్చరణల మధ్య రెండు గంటల పాటు ఆలయ అర్చకులు శ్రీ గోదారంగనాయకుల కళ్యాణాన్ని దేదీవ్యమానంగా నిర్వహించారు. అశేశంగా తరలివచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసారు.



# హుజూరాబాద్ వార్త



## ఉస్మానియా యూనివర్సిటీ బాల్ బ్యాడ్మింటన్ కెప్టెన్ గా ఇర్ఫాన్



**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండలంలోని మర్రిపల్లి గూడెం గ్రామానికి చెందిన మొహమ్మద్ ఇర్ఫాన్ అహ్మద్ ఉస్మానియా యూనివర్సిటీ బాల్ బ్యాడ్మింటన్ జట్టుకి కెప్టెన్ గా ఎంపికయ్యాడు. జనవరి 14వ తారీకు నుండి 17వ తారీఖు వరకు ఆల్ ఇండియా యూనివర్సిటీ బాల్ బ్యాడ్మింటన్ పోటీలు చెన్నైలో జరగనున్నాయి. ఈ పోటీలకు ఉస్మానియా యూనివర్సిటీలో బిటెక్ థర్డ్ ఇయర్ చదువుతున్న మొహమ్మద్ ఇర్ఫాన్ సారథ్యం వహించనున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని కళాశాలల టోర్నమెంట్ లో ఇర్ఫాన్ అత్యంత ప్రతిభ కనబరిచి ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ జట్టుని చరిత్రలో మొదటిసారిగా విజేతగా నిలపడంలో కీలకపాత్ర వహించడం జరిగింది. తండ్రి అజ్మత్ పాషా స్వయంగా బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కావడం వలన అతని పర్యవేక్షణలో 8వ తరగతి నుండి ప్రతిరోజు ఒక గంట ప్రాక్టీస్ చేసి ఈ స్థాయికి చేరుకోవడం జరిగిందని అన్నారు. గతంలో నాలుగు నేషనల్, ఎనిమిది రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనడం జరిగింది. ఉస్మానియా యూనివర్సిటీ బాల్ బ్యాడ్మింటన్ జట్టుకి కెప్టెన్ ఎన్నిక కావడం పట్ల మర్రిపల్లిగూడెం గ్రామ సర్పంచ్ కదురు కవిత తిరుపతి, గ్రామ సీనియర్ క్రీడాకారులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## సేనో టు డ్రగ్స్ నినాదంతో 3కె రన్నింగ్ పోటీలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**



కమలాపూర్ మండలంలోని మాదన్నపేట యువత ఆధ్వర్యంలో సేనో టు డ్రగ్స్ నినాదంతో 3 కె రన్నింగ్ పోటీని సమ్మక్క గద్దెల నుండి మాదన్నపేట ఎస్సీ కాలనీ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కమలాపూర్ సిఐ హరికృష్ణ హాజరయ్యారు. మొదటి స్థానంలో ధనుష్, ద్వితీయ స్థానంలో సురేందర్, మూడో స్థానంలో అవినాష్ గెలుపొందారు. అదే విధంగా తరుణ్, రామ్ చరణ్, కార్తీక్, అబ్దుల్, రాహుల్, సాయి చరణ్ సమర్థవంతంగా నిర్వహించినట్లు సిఐ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, దేశానికి యువత పాత్ర ఎంతో కీలకమని, ఆ యువతే మాదకద్రవ్యాల వినియోగంతో జీవితాలు నాశనం అవుతాయని సూచించారు. కష్టపడి చదువుతూ ఉన్నతమైన స్థానం పొందే అంత వరకు నిరంతర కృషి చేస్తే భవిష్యత్తుకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మధు, గ్రామ సర్పంచ్ కత్తి రమేష్, మాజీ సర్పంచ్ చరణ్ పటేల్ యువతను అభినందించారు.

## బాధ్యతలు స్వీకరించిన నూతన తహాశీల్దార్

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండల నూతన తహాశీల్దార్ గా దాసరి రాజమల్లు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన అనుపమ రావు ను హుజురాబాద్ ఆర్డీవో ఆఫీస్ కి బదిలి చేశారు. బాధ్యతలు స్వీకరించిన తహాశీల్దార్ ఇల్లందకుంట నుండి వీణవంక బదిలీ పై వచ్చాడు.

# వాహనంతో రోడ్డెక్కారంటే... మరింత బాధ్యతగా వ్యవహరించాలి

**-జిల్లా రవాణాధికారి రంగారావు**

**-రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం**

పెద్దపల్లి, ప్రభాతవార్త:





వాహనంతో రోడ్డెక్కారంటే... మరింత బాధ్యతగా వ్యవహరించి సమాజంలో రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగస్వామ్యులలు కావాలని జిల్లా రవాణాధికారి రంగారావు, పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్స వాల్లో భాగంగా రోడ్డు భద్రతపై మంగళవారం పెద్దపల్లిలోని ఆటో, టాక్సీ డ్రైవర్లకు అవగాహన సదస్సు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు భద్రత మనందరి బాధ్యతని, నిరక్ష ్యంల్ల కారణంగానే చాలా వరకు రోడ్డు ప్రమాదాలు జరుగుతాయన్నారు. వాహనంలో ఉండే ప్రయాణికుల ప్రాణాలు డ్రైవర్‌పైనే ఆధారపడి ఉంటాయని, డ్రైవర్లు ఏ మాత్రం ఆదమరిచిన, నిరక్ష్యంగా వ్యవహరించిన అందరి ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంటుందని, వ్యక్తిగతంగా ఏ సమస్యనైనా వాహనం ఎక్కే ముందు వాటన్నింటిని వదిలేసి డ్రైవింగ్‌పైనే దృష్టి సారిస్తూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అనంతరం రోడ్డు భద్రతపై అవగాహన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిఐ కొండపాక ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ సిఐ బి.అనిల్ కుమార్, ఎంవిఐ స్వప్న, ఎఎంవిఐ మధు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

సుల్తానాబాద్, ప్రభాతవార్త

అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. మంగళవారం పట్టణం లోని 6,7,8,9 వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రజా సంక్షేమ ప్రభుత్వం చేపడుతున్న పథకాలు అర్హులందరికీ తప్పకుండా అందిస్తామని నిరంతర ప్రక్రియ జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇస్తానని ప్రజలను మోసం చేసి 10 ఏళ్లు ఓట్లు వేయించుకున్నారు. 20 కోట్లతోని పట్టణములో అనేక సీసీ రోడ్లు, డ్రైనేజీలు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశామని, అంబేద్కర్ బొమ్మ నుండి డబుల్ రోడ్ పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్



రావు, శ్రీగిరి శ్రీనివాస్, ఊట్ల వరప్రసాద్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజ్ రమేష్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు నెలలగా జీతాలు లేక కుటుంబ పోషణ భారం

**ఎన్‌హెచ్ఎం అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఆవేదన**

**22న కోఠిలో భారీ ధర్నా చేపడుతాం**

**డిఎంఅండ్‌హెచ్ఓకు నోటీసు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

నాలుగు నెలలుగా జీతాలు లేక కుటుంబ పోషణ భారంగా మారిందని జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్ఎం) పరిధిలో అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్‌కు నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 4 నెలలుగా వేతనాలు లేక కుటుంబ పోషణ, పిల్లల చదువు, ఇళ్ల అద్దెలు, వైద్య ఖర్చులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య కళాశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిరంతరం సేవలు అందిస్తున్నప్పటికీ తమకు కనీస ఆర్థిక భద్రత లేకుండా పోయిందని ఉద్యోగులు పేర్కొన్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా ఇప్పటివరకు స్పష్టమైన పరిష్కారం లభించలేదని వాపోయారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నాలుగు నెలల బకాయి జీతాలను విడుదల చేసి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో బకాయి జీతాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, జీతాలు చెల్లించని



పక్షంలో ఈ నెల 22న హైదరాబాద్ కోఠిలోని ఎన్‌హెచ్ఎం కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహిస్తామని ఉద్యోగులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉమాదేవి, ప్రదీప్, మహేందర్, నరేష్, అనిల్, ప్రభాకర్ వైభవ్, అఖిల, సునీత, సుష్మ, సరళ తదితరులున్నారు.

# ముగ్గుల పోటీలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

సంక్రాంతి పండుగ సందర్భంగా బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో, మండలం లోని కునారం గ్రామంలో బీసీ జేఏసీ జిల్లా మహిళా కో-కన్వీనర్ సిరిపురం శారద ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా చైర్పర్సన్ దాసరి ఉష హాజరై మాట్లాడుతూ, సంక్రాంతి అనేది కేవలం పండుగ మాత్రమే కాకుండా మనసంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. ఇంటి ముగ్గులు మన కుటుంబ విలువలు, ఆత్మీయతను ప్రతిబింబిస్తాయని తెలిపారు. మహిళల సృజనాత్మకతకు వేదికగా ఇలాంటికార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మంతెన రాజయ్య పాల్గొని మాట్లాడుతూ ఈ పోటీల ద్వారా మహిళల్లో దాగి ఉన్న కళా ప్రతిభను వెలికి తీసి, మన సంప్రదాయాలను భావితరాలకు అందించడమే ప్రధాన ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు అనంతరం విజేతలను ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా వైస్ చైర్మన్ కొండి సతీష్, వర్కింగ్ చైర్మన్ నల్లవెల్లి శంకర్, మహిళా కన్వీనర్ సిరవేణి స్వప్న, వార్డు సభ్యులు, మహిళలు, విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు



# అభివృద్ధి నిధులుపనులను ప్రారంభించిన ఎఎంసి చైర్మన్

రామగిరి, ప్రభాతవార్త:

రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సహకారంతో జూలపల్లి గ్రామానికి అభివృద్ధి పనులు మంజూరయ్యాయని ఎఎంసి చైర్మన్ వైనాల రాజు తెలిపారు. మంగళవారం కమాన్‌పూర్ మండలంలోని జూలపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో విద్యార్థుల మధ్యాహ్న భోజనం కొరకు డైనింగ్ హాల్‌ను స్థానిక సర్పంచ్ పోల్ దాసరి వనిత, సాయికుమార్‌తో కలిసి భూమి పూజ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైనాల రాజు మాట్లాడుతూ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు తాను వినతి అందజేసి కోరగా, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా జూలపల్లి జిల్లా పరిషత్ పాఠశాలకు 25 లక్షల డిఎంఎఫ్ టి నిధులు డైనింగ్ హాల్‌కు, మౌలిక సదుపాయాల ఏర్పాటుకు నిధులు విడుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పోల్ దాసరి వనిత, సాయికుమార్‌లను వార్డు సభ్యులను ఎఎంసి చైర్మన్ వైనాల రాజు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అంబటి శంకర్, సభ్యులు వేముల సత్యం, బండి శంకర్, కాంగ్రెస్ నాయకుడు భూస తిరుపతి, అనబోయిన సదయ్య, బొజ్జ సతీష్, కామెర నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త

## స్ఫూర్తి మానసిక వికలాంగుల కేంద్రానికి 25కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు అందజేత

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లిలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల అటానమస్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నేషనల్ యూత్ డే, స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని కంప్యూటర్ సైన్స్ డిపార్ట్మెంట్ ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ కలిసి స్ఫూర్తి మానసిక వికలాంగుల కేంద్రానికి 25 కేజీల బియ్యం, నెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకులను, మానసిక వికలాంగులకు పండ్లను శనివారం పంపిణీ చేశారు. అకాడమీ డైరెక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సమాజ సేవలో ముందుండం పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓడి స్వాతి, ఎఓ సురేష్, రాజు రెడ్డి, చొప్పర వంశీ, స్వాతి, సోఫియా, శ్రీనివాస్, సంగీత, దినేష్, సుచరిత, మానస, అనూష, శైలజ, కావ్య, లావణ్య, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రాజేందర్, లవన్ తదితరులున్నారు.

## వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తాసిల్దార్

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



అక్షరమే ఆయుధంగా నిజాలు నిర్భయంగా వెలిక్కితీస్తూ ప్రజల పక్షాన నిలుస్తున్న వార్త దినపత్రిక అని కాల్వ శ్రీరాంపూర్ తాసిల్దార్ పుల్లూరి జగదీశ్వర్ రావు అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం వార్త దినపత్రిక 2026 నూతన క్యాలెండర్ ను తాసిల్దార్ జగదీశ్వరరావు డిప్యూటీ తాసిల్దార్ శంకర్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పత్రికలు నాలుగో స్తంభంగా వ్యవహరిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలు వెలికితిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తాయన్నారు. వార్త దినపత్రిక ప్రచురిస్తున్న కథనాలు నిజాయితీ నిష్పక్షపాతంగా సాగుతున్నాయన్నారు. ప్రజల పక్షాన పోరాడుతున్న వార్త దినపత్రిక యాజమాన్యానికి రిపోర్టర్లకు సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వార్త రిపోర్టర్ అనుముల అనంతరెడ్డి రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## స్థలం కేటాయించాలని తహశీల్దార్‌కు వినతి

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలం ఆదివారంపేట గ్రామంలో మహిళా సంఘం భవన నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని తహశీల్దార్ సుమన్‌కు సర్పంచ్ ఇల్లందుల సంజీవ్ మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో వినతి అందజేశారు. గ్రామంలో మహిళలు సంఘం సమావేశమైనప్పుడు కూర్చొని చర్చించే సరైన సదుపాయం లేదని, మహిళా సంఘం భవన నిర్మాణం కొరకు ఐదు గుంటల ప్రభుత్వ స్థలం కేటాయించాలని ఈ వినతిలో పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఉప సర్పంచ్ మేకల శ్రీశైలం, వార్డు సభ్యులు శైలజ కుమార్, గుడిసెల శ్రీనివాస్ ఉన్నారు.

# కొండగట్టు అంజన్న ఆలయం ఫుల్ రష్

**అంజన్న దర్శనానికి మహా జాతర**

**వేల సంఖ్యలో భక్తుల రాక**

**దారులన్నీ రద్దీ,,, ఘాట్ రోడ్డు**

**పొడవు భక్తుల బారులు**

మల్యాల/ ప్రభాతవార్త



తెలంగాణలోనే ప్రసిద్ధిగాంచిన మల్యాల మండలం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం మంగళవారం భక్త జన సంద్రమైంది, ఆలయానికి వేల సంఖ్యలో భక్తులు వాహనాలలో తరలిరావడంతో పార్కింగ్ సమస్య తలెత్తగా, ఆలయ పరిసరాలతో పాటు ఘాట్ రోడ్ మార్గంలో కూడా భక్తులు స్వామివారి దర్శనానికి బారులు తీరారు, దీంతో ఒకవైపు వాహనాల రాకపోకలు ఇబ్బంది తలెత్తగా, భక్తులకు కొండపైన దర్శనానికి అవస్థలు పడ్డారు, సమ్మక్క జాతర నేపథ్యంలో వేములవాడ శ్రీ రాజన్న దర్శనం చేసుకున్న భక్తులు నేరుగా కుండగట్టుకు చేరుకోవడంతో ఒకేసారి కొండంత భక్తులతో నిండిపోయింది, కాగా, భక్తులు తమ ఇలవేల్పు శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకునేందుకు గంటల తరబడి జూలైలలో బారులు తీరగా, తమ మొక్కులు చెల్లించుకొన్నారు, బేతల స్వామి ఆలయంలో కూడా స్వామివారి దర్శనం చేసుకున్నారు, కాగా భక్తుల రద్దీ ఎక్కువ కావడంతో ఘాట్ రోడ్ మార్గంలో వన్ వే ట్రాఫిక్ ఆంక్షలు విధించారు,

# చొప్పదండి వార్త

## చొప్పదండిలో డ్రో గో డ్రోన్స్ వ్యవసాయ సేవలు ప్రారంభం

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలో డ్రోన్స్ వ్యవసాయ సేవల కార్యక్రమాన్ని బేయర్స్ కంపెనీ సి ఎ ఏ ఎం విక్రం రెడ్డి సిసిఎం భార్గవ్ వీరెరుగురు వ్యవసాయ సేవలను ప్రారంభోత్సవం చేశారు అనంతరం మాట్లాడుతూ రైతు అవగాహన కార్యక్రమంలో పలు రైతులతో వరి మోగి పురుగు నివారోచన కార్యక్రమాలను తెలియజేసినారు బేయర్ వారి ఉత్పత్తులుబికోట వయగో కౌన్సిల్ ఆక్టివ్ వికోట గురించి వివరించారు రైతులకు ఆదినాధ పద్ధతుల వల్ల ఎంతో సమయం వృధా కాకుండా ఈ ఆదా అవుతుంది అందువల్ల రైతులు వీటిని వేరే చేసుకొని ఈ పద్ధతులను అవలంబించుకోవాలని కంపెనీవారు కోరినారు ఈ కార్యక్రమంలో నారాయణ శ్రీకాంత్ శివ రైతులు తదితరులు పాల్గొన్నారు

## సిఐటియుమండల కన్వీనర్‌గా గంగిపల్లి కుమార్

చొప్పదండి ప్రభాతవార్త



మండల సిఐటియు కన్వీనర్ గా చొప్పదండి పట్టణానికి చెందిన గంగిపల్లి కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ మేరకు మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఎన్నికలు నిర్వహించారు. సిఐటియు నాయకులు మారంపల్లి నాగభూషణం అధ్యక్షతన స్థానిక చొప్పదండి మండల కేంద్రం హమాలి సంఘం కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షులు యు. శ్రీనివాస్ కోశాధికారి జి. రాజేశం మాట్లాడుతూ నూతన కమిటీకి అభినందలు తెలియచేస్తు ,జిల్లా కమిటీ నుండి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు చొప్పదండి మండల పరిధిలో క్షేత్రస్థాయి నుండి అనేక మంది కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల తక్షణ పరిష్కారం కోసం ,మండల పరిధిలోని వివిధ పరిశ్రమల కార్మికుల్లో,గ్రామీణ నేపథ్య కార్మిక సంఘాల ఏర్పాటు కోసం క్షేత్రస్థాయిలో పనిచేయడానికి మండల కమిటీ పని చేస్తుందని తెలిపారు నూతన మండల కమిటి కన్వీనర్ గంగి పల్లి కుమార్ నాగభూషణం కమిటీ సభ్యులు కృష్ణా హరి బంటు సాయి కుమార్ రాజు మావురం శ్రీనివాస్ ఆంజనేయులు శేఖర్ అశోక్ రాజిరెడ్డి సత్తయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో లక్ష మ్మయ్య కనకయ్య మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## నవతరం యూత్ వెల్ఫేర్ అధ్యక్షునిగా కల్లెం మనీష్ రెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త,





నవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షునిగా చొప్పదండి పట్టణానికి చెందిన కల్లెం మనిష్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ మేరకు మంగళవారం సంఘం సభ్యులు సమావేశాన్ని నిర్వహించుకొని యూత్ క్లబ్ అధ్యక్షుని ప్రధాన కార్యదర్శిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షునిగా కల్లెం మనిష్ రెడ్డి ఎన్నిక కాగా ప్రధాన కార్యదర్శిగా గంగు సంపత్ ఎన్నికయ్యారు సామాజిక సేవలను అందిస్తూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు

## రోడ్డు భద్రతపై పోలీసుల అవగాహన

మల్యాల/ ప్రభాతవార్త

మల్యాల మండల కేంద్రంలోని అంగడి బజార్ వద్ద మంగళవారం రాత్రి మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, మద్యం సేవించకుండా వాహనాలు నడపాలని, వాహన చట్టం నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు, అంతేకాకుండా ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించినట్లయితే భారీ జరిమానాలు విధించబడతాయని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని, ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపడాలని సూచించారు, నిబంధనలను పాటించని వారిపై చలాన్లతో పాటు శిక్షలు పడే విధంగా చట్టాలు ఉన్నాయని వీటిని గమనించి వాహనదారులు ట్రాఫిక్ వాహన మోటారు చట్టం కు నిబంధనలను పాటించి సురక్షి తంగా వాహనాలు నడుకోవాలని ఎస్ఐ కోరారు,

## ఆర్ బి ఐ సౌజన్యం తో ఆర్థిక అక్షరాస్యత భద్రత పథకాలపై అవగాహన

రామడుగు ప్రభాతవార్త,



మండల పరిధిలోని పరిధిలోని వేదిరా గ్రామంలో మంగళవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థిక అక్షరాస్యత సామాజిక భద్రత పథకాలపై అవగాహన సదస్సు కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఎం ఎస్బి వై పి ఎం జె జె బి వై, ఎస్ ఎస్ వై, ఏపీ వై, పి పి ఎఫ్, ఎన్ పి ఎస్ పథకాలు మరియు పొదుపులు లోన్ లు , సైబర్ నేరాల పై అవగాహన కల్పించారు.18 నుంచి 70 సంవత్సరాల వయసులోపు బ్యాంక్ ఖాతాదారులు అవగాహనా కలిగి ఉండాలన్నారు. అనంతరం 2026 క్యాలెండర్ ఆవిష్కరించారు. గ్రామ సర్పంచ్ శనిగరపు అంజన్ కుమార్, స్థానిక ఎస్ ఐ కె రాజ్ కుమార్, ఉప సర్పంచ్ రాజి రెడ్డి, కార్యదర్శి మల్లి కార్జున , యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్తపెల్లి అసిస్టెంట్ మేనేజర్ సంజీవ్, జిల్లా కోఆర్డినేటర్ ఆనంద్ కుమార్, రామడుగు ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు జెట్టిపల్లి అనిల్ కుమార్, ఒ రేణుక, ఈ ప్రవీణ్ కుమార్, సి ఎ లు, ఆసుపత్రి సిబ్బంది, నేరెళ్ల ఆంజనేయులు ,మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర,ప్రభాత వార్త :

గంగాధర మండలం ర్యాలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గరికంటి కరుణాకర్ నెల రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించాడు గతంలో కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కరుణాకర్ కుటుంబానికి అండగా ఉండి ఆదుకుంటామని భరోసా కల్పించారు ఇచ్చిన మాట ప్రకారం మంగళవారం రోజున కరుణాకర్ ఇంటికి వెళ్లి స్వంతగా మూడు లక్షల రూపాయలు,ప్రభుత్వం తరఫున లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని కరుణాకర్ కుటుంబ సభ్యులకు అందజేశారు భవిష్యత్తులో ఏ కష్టం వచ్చినా అండగా ఉండి ఆదుకుంటామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టి కాపాడుకుంటామని స్పష్టం చేశారు కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా పెద్ద అన్నల అండగా ఉండి ఆదుకుంటామని చెప్పారు కరుణాకర్ కుటుంబానికి అండగా ఉండి ఆదుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు చొప్పదండి నియోజకవర్గం ప్రజలు అభినందనలు తెలిపారు ఎమ్మార్వో అంబాటి రజిత,సింగిల్ విండో మాజీ చైర్మన్ వెలిచాల తిరుమల రావు,పుల్కం నరసయ్య, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, సర్పంచ్ దానె ఓదెలు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమళ్ళ మనోహర్,సాగి అజయ్ రావు,అట్లా శేఖర్ రెడ్డి, పడాల రాజన్న,శ్రీనివాస్,వేముల భాస్కర్,గునుకొండ బాబు, బూర్గు గంగన్న,అట్లా రాజిరెడ్డి, మంత్రి మహేందర్ పాల్గొన్నారు

## ఓటర్ల జాబితా సిద్ధం చేసిన అధికారులు

చొప్పదండి ప్రభాతవార్త,



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో చొప్పదండి పట్టణంలోని ఓటర్ల జాబితాలో అధికారులు సిద్ధం చేశారు ఈ మేరకు ఎన్నికల ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ముసాయిదా డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్లో వారిగా సిద్ధం చేసి మున్సిపల్ కార్యాలయంలో అందుబాటులో ఉంచినట్లు మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు తెలిపారు ఈ సందర్భంగా ఓటర్ల జాబితాను వారు ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## విద్యుత్ శాఖ అధికారుల ప్రజా బాట

చొప్పదండి ప్రభాతవార్త,

మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలో విద్యుత్ శాఖ అధికారులు ప్రజాబాట పట్టారు ఈ మేరకు భూపాలపట్నంలో విద్యుత్ శాఖ ఏఈ చంద్రయ్య మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ఇంట్లో కానీ పొలాల వద్ద కానీ విద్యుత్తును వాడేటప్పుడు తగు జాగ్రత్తలను తప్పకుండా తీసుకోవాలని సూచించారు విద్యుత్ వినియోగదారులు నష్టపోకుండా ఉండాలని అన్నారు తమ విద్యుత్ శాఖ అధికారులు ప్రజలకు రైతులకు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో భూపాలపట్నం సర్పంచ్ మామిడాల సంజీవ్ ఉపసర్పంచ్ పలువురు వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మునగాల చందు గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# ఫోరం పంచాయితీ

## సర్పంచుల ఫోరం రెండు కమిటీలు

## అయోమయంలో అధికారులు, మండల ప్రజలు

### -రసవత్తరంగా మారిన ఫోరం కమిటీ ఎన్నిక

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

సర్పంచ్ ల ఫోరం కన్వీనర్ ఎన్నిక రసవత్తరంగా మారింది. పక్షం రోజుల్లోనే అధికారులు, మండల ప్రజల్లో అయోమయం మొదలైంది. దీంతో రెండు కమిటీలు కావడంతో మండలంలో ఫోరం పంచాయతీ ఆసక్తిగా మారింది. కోనరావుపేట మండలంలో 28 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు 14మంది గెలుపొందగా, బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు 10 మంది ఉండగా, బిజెపి పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు 2, స్వతంత్ర సర్పంచి అభ్యర్థులు 2 ఎన్నికయ్యారు. అయితే ఎలాగైనా సర్పంచ్ ల ఫోరం కమిటీ కన్వీనర్ కావాలని సుద్దాల బిఆర్ఎస్ సర్పంచ్ కుంటెల్లి నాగరాజు తన సొంత పార్టీకి చెందిన సర్పంచుల మద్దతుతో పాటు బిజెపి,స్వతంత్ర అభ్యర్థుల మద్దతు కూడగట్టుకుని డిసెంబర్ మాసంలో 20న సర్పంచ్ ల ఫోరం కన్వీనర్ గా ఎన్నికయ్యారు.



అధికారంలో ఉండి మెజార్టీ సర్పంచులు ఉన్నప్పటికీ మండల సర్పంచ్ ల ఫోరం కన్వీనర్ పదవిని చేజార్చుకున్నామనే ఉద్దేశంతో పార్టీ పెద్దలు ఆ దిశగా కన్వీనర్ ను తిరిగి దక్కించుకునేందుకు పావులు కదిపారు. అందులో భాగంగా మల్కపేట కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ బోయిన దేవరాజు ను తిరిగి మండల సర్పంచ్ల ఫోరం కన్వీనర్ గా ఎన్నుకున్నట్లు 16 మంది సర్పంచుల సంతకాలతో కూడిన పత్రాన్ని విలేకరులకు విడుదల చేశారు. నెల రోజులు కాకముందే మండలంలో సర్పంచ్ల ఫోరం కన్వీనర్ కమిటీలు రెండు వేయడంతో అధికారులు ఇటు ప్రజలు అయోమయానికి గురయ్యారు. కన్వీనర్ లను ఎన్నుకునే సమయంలో అదే సర్పంచులు ఇద్దరికీ ఎలా మద్దతు తెలుపుతారని మండలంలో చర్చనీ అంశంగా మారింది. ఏది ఏమైనా రెండు కమిటీల్లో ఫోరం కన్వీనర్ ఎవరు అనేది మండలంలో ప్రశ్నార్థకంగా మారిపోయింది.

## నూతన ఎస్ఐని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల ఎస్ఐగా నూతనంగా బాధ్యతలుస్వీకరించిన మోతి రామ్ ను మంగళవారం రుద్రంగి సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం,మాజీ ఎంపీపీ గన్నగ స్వరూప మహేష్ మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ కి శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్న తమ వంతు సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చెప్యాలా గణేష్,ఉప్పులూటి గణేష్,దయ్యాల నారాయణ,తలారి నరసయ్య, నాగులపల్లి రవి,అల్లూరి గంగారెడ్డి, సింగారపు గంగాధర్,గొల్లెం నర్సి ంగ్,బొడ్డు మల్లయ్య,విజయ్, నరేందర్,ఏనుగు రాజు, కట్టుకురి శంకర్, లంకదాసరి మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన

ఎస్సై ప్రశాంత్ రెడ్డి

కోనరావుపేట-ప్రభాతవార్త:



మండల కేంద్రంలో అరైవ్ ఆలివ్ అనే కార్యక్రమం లో భాగంగా రోడ్డు భద్రత అవగాహన గురించి పోలీస్ డిపార్ట్మెంట్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అరైవ్ హాలేవ్ కార్యక్రమంలో భాగంగా మంగళ వారం కోనరావుపేట మండల కేంద్రంలో ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారుఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లకు వాహనాలను ఇవ్వరాదని, రోడ్డుమీద వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తతతోవ్యవహరించాలని మద్యం సేవించి వాహనం నడిపితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మైనర్లకు వాహనాలు ఇస్తే బాధ్యులైన వారిపై కేసు నమోదు చేస్తామని రోడ్డు భద్రత నియమావళిని ప్రతి ఒక్కరు పాటించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాశీరాం పోలీస్ సిబ్బంది నాయకులు శేఖర్ యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని మంగళవారం రోజు ఎన్నుకున్నారు.నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా గసికంటి రాజు,ఉప అధ్యక్షుడిగా గుగ్గిళ్ల తిరుపతి,ప్రధాన కార్యదర్శిగా కత్తి రాజు, కోశాధికారి ఎల్లాల నర్సా రెడ్డి,సహాయక కార్యదర్శి తర్రె మునిందర్,ఎన్నుకున్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ. తనపై నమ్మకంతో అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రెస్ మిత్రులకు ధన్యవాదాలు తెలిపాడు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మండలంలోని ప్రజాప్రతినిధుల అధికారుల సహకారంతో ముందుకు సాగుతానని అన్నారు,ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ప్రెస్ క్లబ్ సేవాలందిస్తుందని తెలిపాడు.ఈ కార్యక్రమంలో, కార్యవర్గ సభ్యులు అంబటి శ్రీనివాస్,తుమ్మనపెల్లి నరేందర్,దేగవత్ తిరుపతి,పిసరి కిషన్,నెరెళ్ల శేఖర్,మండలోజి ఉదయ్,కాసోజి విఠల్ సుంచు అనిల్,లింగంపెల్లి గంగాధర్,నంద్యాడపు శ్రీనివాస్, పాల్గొన్నారు.

## హన్మాజిపేటలో వ్యవసాయ ఎగుమతులపై రైతులకు అవగాహన

వేములవాడ రూరల్, ప్రభాతవార్త:

హన్మజిపేటలోని రైతువేదికలో డా. కె. మదన్ మోహన్ రెడ్డి రైతులకు వ్యవసాయ ఎగుమతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు ఉత్పత్తిదారుల సంఘాలు పంట ఉత్పత్తి మాత్రమే కాకుండా పంట ఉత్పత్తికి ధరలను నిర్ణయించి మార్కెటింగ్ చేసుకుంటే అధిక లాభాలు పొందవచ్చని సూచించారు. అనంతరం మార్కెటింగ్ డెవలప్మెంట్ అధికారి స్వామి మాట్లాడుతూ రైతులు పండించిన తమ పంటను ప్రాసెసింగ్ చేసి ఇతర దేశాలకు పంపించేటట్లు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఆ తర్వాత కరీంనగర్ రైతు విజ్ఞాన కేంద్రం, కోఆర్డినేటర్ డా. హరికృష్ణ మాట్లాడుతూ రైతులు విలువ ఆధారిత ఉత్పత్తుల మీద దృష్టి సారించాలని, మొక్కజొన్న పంటలో చేపట్టవలసిన కలుపు యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. డా. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో పంటలలో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలను వివరించారు. మండల వ్యవసాయ అధికారిని వినీత రెడ్డి మాట్లాడుతూ రైతులు శాస్త్రవేత్తలు, అధికారుల సూచనలను పాటిస్తూ వ్యవసాయాన్ని వ్యాపారంగా మార్చుకోవాలని కోరారు. ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిని దీపిక, హన్మాజీపేట గ్రామ సర్పంచ్ శ్జంకె మధు, లింగంపల్లి సర్పంచ్ సామ తిరుపతి రెడ్డి ఏ ఎం సి డైరెక్టర్ స్రవంతి హరినందన్, మామిడిపల్లి, శ్రీరాములపల్లి, నాగారం, లింగంపల్లి, జయవరం, హన్మాజీపేట గ్రామాలలోని రైతు ఉత్పత్తి దారుల సంస్థ రైతులు, ఉత్తమ రైతులు పాల్గొన్నారు.



# వేములవాడ వార్త



## వైభవంగా గోదా రంగనాథులు స్వామి కళ్యాణం భారీగా తరలివచ్చిన భక్తులు

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ప్రహల్లాద పర్వతంపై వెలిసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ గోదా రంగనాథుల స్వామి కళ్యాణం మంగళవారం ఘనంగా జరిగింది, ప్రతి సంవత్సరం ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గోదా రంగనాథుల స్వామి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది, ఆలయ ప్రధాన అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంత చార్యుల ఆధ్వర్యంలో కల్యాణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ధనుర్మాస ఉత్సవాల్లో గోదారంగ నాయకుల ప్రాముఖ్యతను భక్తులకు వివరించారు, కల్యాణ కార్యక్రమానికి గ్రామస్థులు కాకుండా చుట్టుపక్కల గ్రామాలనుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచారు, అర్చకులు కందాళై పరాంకుశాచార్యులు,మామిడాల రోహితాచార్యులు కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కటకం మల్లేశం, ఆలయ కమిటీ అధ్యక్షుడు కొండ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ గడ్డం పద్మ తిరుపతిరెడ్డి నాయకులు లింగంపల్లి బాబు, అంబాల శ్రీకాంత్,డాక్టర్ సత్తన్న తో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు,అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## నాగాయపల్లె దుబ్బరాజన్న జాతర పోస్టర్ ఆవిష్కరణ

### శాంతియుతంగా పాల్గొనాలని ఎస్పీ పిలుపు

వేములవాడ రూరల్, ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లె గ్రామంలో ఈ నెల 17, 18 తేదీలలో నిర్వహించే మాఘ అమావాస్య జాతర పోస్టర్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తన చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే సాంప్రదాయ జాతరలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయన్నారు. జాతర సమయంలో భక్తులు శాంతియుతంగా పాల్గొని పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.మాఘ అమావాస్య జాతర సందర్భంగా ప్రత్యేక పూజలు, బోనాలు, గ్రామ దేవతకు నైవేద్యాల సమర్పణ జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నామని పేర్కొన్నారు.

## మంగళపల్లిలో రంగవల్లుల పోటీలు

కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:

మండలంలోని మంగళపల్లిలో రంగవల్లుల పోటీలు నిర్వహించినట్లు సర్పంచ్ అవురం మానస శరత్ తెలిపారు. సంక్రాంతి పండుగ పర్వదినం పురస్కరించుకొని గ్రామపంచాయతీ ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోటీలో అధిక సంఖ్యలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశామని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, ఉపసర్పంచ్ మురళి, నాయకులు సురేష్, వాటి సభ్యులు పాల్గొన్నారు.

# రైతులకు నియంత్ర లక్ష్మి పథకం కింద వ్యవసాయ యూనిట్ల పంపిణీ

మంథని ప్రభాతవార్త;

వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 10 సంవత్సరాల తరువాత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంలో,వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఆలోచనతో సంక్రాంతి పండగ సందర్భంగా యంత్ర లక్ష్మి పథకం యూనిట్లను మంత్రి శ్రీధర్ బాబు రైతులకు అందించారు. సోమవారం రాత్రి మంథనిలో జరిగిన కార్యక్రమంలో ఆయన 703 యూనిట్లు అందించారు. మంథని డివిజన్ లోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్పూర్ రైతులకు రూ.58.38 లక్షల వ్యయంతో 703 యూనిట్లను అందచేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి డిఎఒ బత్తిని శ్రీనివాస్, సహాయ సంచాలకులు అంజని మిశ్రా,



మంథని,కమాన్పూర్ మార్కెట్ కమిటీ.ఛైర్మన్లు కుడుదుల వెంకన్న, వైనాల రాజు, టిజిఇఆర్సి సలహా కమీటి సభ్యులు శశిభూషణ్ కాచే, కిసాన్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు

# మంథని వార్త

## క్రికెట్ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం

మంథని రూరల్ ప్రభాతవార్త;



మంథని మండలం పోతారం గ్రామంలో ఎడ్ల వెంకటమ్మ స్మారక క్రికెట్ పోటీలు నిర్వహించారు. మంగళవారం పోతారం మాజీ సర్పంచ్ ఎడ్ల శ్రీలత, మాజీ ఎంపీటీసీ ఎడ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రికెట్ పోటీలకు అనుహ్య స్పందన లభించింది. సంక్రాంతి పండుగ సందర్భంగా సెలవులు రావడంతో పోటీల్లో యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. క్రికెట్ పోటీ ఫైనల్ మ్యాచ్ లో విన్నర్ గా గెలుపొందిన తూండ్ల సురేష్ టీమ్ కు రూ. 5016 నగదు బహుమతి, రన్నర్ గా నిలచిన బుద్దార్తి సతీష్ టీమ్ కు రూ. 2016 నగదు బహుమతి అందజేశారు. నగదు బహుమతి అందుకున్న రెండు టీముల కెప్టెన్లు నగదును పోతారం గ్రామ హనుమాన్ గుడి కి విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో మొట్టమొదటిసారిగా గ్రామంలో క్రికెట్ పోటీలు నిర్వహించి యువకుల్లో చైతన్య స్ఫూర్తిని నింపేలా కృషిచేసిన నిర్వాహకులు ఎడ్ల సంతోష్ ను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పోతారం సర్పంచ్ ఎడ్ల ఆదిత్య, ఉపసర్పంచ్ దాసరి వెంకటస్వామితో పాటు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మైనారిటీలకు నిధులు మంజూరు పట్ల హర్షం

మంథని ప్రభాతవార్త;



మంథని పట్టణంలోని ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నిధులు మంజూరు చేయడం పట్ల జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షులు మోహ్మద్ సర్దార్ ఖన్, ఉపాధ్యక్షులు యండి వసీయోద్దీన్ (షాహిద్), కార్యదర్శి మోహ్మద్ ఆఫ్జల్, ప్రచార కార్యదర్శి ఆలీం ఖాన్ లు బుధ వారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. మంథని మున్సిపాలిటీ పరిధిలోని కూచిరాజ్ పల్లి ఈద్ మజీద్ పునర్నిర్మాణం కోసం రూ. 30 లక్షలు, ఖబ్రస్తాన్ ప్రహరీగోడ నిర్మాణం కోసం రూ. 20 లక్షలు మంజూరు చేసి శంకుస్థాపన చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

మంథని ప్రభాతవార్త;



రోడ్డు భద్రత పైన ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని మంథని ఎస్ఐ రమేష్ అన్నారు. మంగళవారం రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో యువకులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యువతతో పాటు పోలీసులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రయాణంలో క్షణం ఆదమరిచిన ప్రమాదమే

**-వాహనదారులు బాధ్యతగా ఉండాలి**

**-ముత్తారం ఎస్ఐ ఎన్.రవికుమార్**

ముత్తారం, ప్రభాతవార్త:



రోడ్డు ప్రయాణంలో క్షణం ఆదమరిచిన ప్రమాదమేనని ముత్తారం ఎస్ఐ ఎన్.రవికుమార్ హెచ్చరించారు. అరైవ్అలైవ్ క్యాంపెయిన్ను ముత్తారం మండలంలోని ఓడేడు, మచ్చుపేట గ్రామాల్లో మంగళవారం నిర్వహించారు. ముందుగా గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల రహిత సమాజం మనందరి బాధ్యతని అన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం వల్ల దురదృష్ట వశాత్తు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాపాయం ఉంచి బయటపడవచ్చని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపటం వల్ల వాహనంపై నియంత్రణ కోల్పోయి ప్రమాదాలకు గురయ్యే అవకాశాలుంటాయని, ఎవరూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని అన్నారు. ట్రాఫిక్ నియమ, నిబంధనలను పాటిస్తూ ప్రతి ఒక్క వాహనదారుడు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలోఏఎస్ఐ రామారావు, హెడ్ కానిస్టేబుల్ దేవేందర్, మహిళా కానిస్టేబుల్స్ ప్రత్యూష, శ్వేత, గ్రామస్తులున్నారు.

## ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం

మంథని రూరల్ ప్రభాతవార్త;



మంథని మండలం పోతారం గ్రామంలో ఎడ్ల వెంకటమ్మ స్మారక ముగ్గుల పోటీలు నిర్వహించారు. మంగళవారం పోతారం మాజీ సర్పంచ్ ఎడ్ల శ్రీలత, మాజీ ఎంపీటీసీ ఎడ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీలకు అనుహ్య స్పందన లభించింది. సంక్రాంతి పండుగ సందర్భంగా సెలవులు రావడంతో పోటీల్లో యువతులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పోటా పోటీగా వేసిన ముగ్గులు పరువురిని ఆకట్టుకున్నాయి. సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ముగ్గులు వేసిన మహిళలకు, పోటీల్లో గెలుపొందిన సౌతాకరి కీర్తి, దాసరి లక్ష్మీ కారంగుల రమాదేవి, దాసరి హేమలత లకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు తోపాటు ప్రోత్సాహక బహుమతులు, నగదు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా గ్రామంలో మొట్టమొదటిసారిగా ముగ్గుల పోటీలు నిర్వహించి మహిళల్లో చైతన్య స్ఫూర్తిని నింపేలా కృషిచేసిన నిర్వాహకులు ఎడ్ల సంతోష్ ను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పోతారం సర్పంచ్ ఎడ్ల ఆదిత్య, ఉపసర్పంచ్ దాసరి వెంకటస్వామి, నాగారం సర్పంచ్ బెల్లంకొండ శ్రీదేవి సత్యనారాయణ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన యువ నాయకుడు



**ముత్తారం, ప్రభాతవార్త:** రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబును ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ మండల మాజీ ఉపాధ్య క్షుడు, కాంగ్రెస్ యువ నాయకుడు జక్కుల సాయి గౌడ్ హైదరాబాద్లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్బాబుకి ఆయన సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల జాబితా విడుదల

మంథని ప్రభాతవార్త;



త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు గాను పట్టణంలో ఏర్పాటు చేసే ఏర్పాటు చేసే పోలింగ్ కేంద్రాల జాబితాను మంగళవారం మున్సిపల్ కమిషనర్ ఎన్ మనోహార్ ప్రకటించారు. రాష్ట్ర ఎన్నిక సంఘం ప్రచురించిన షెడ్యుల్ అనుసారం, మంథని పురపాలక సంఘం ఎన్నికలు 2026 కోసం ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబిత ను వెలువరిం చారు. మంథని మున్సిపల్ పరిధిలో 13వ వార్డులకు గాను 26 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. 26 పోలింగ్ కేంద్రాలు ఎక్కడెక్కడ ఏర్పాటు చేసేది నోటీస్ బోర్డ్ పైన వివరించినట్లు ఆయన పేర్కొన్నారు.

## క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకే ప్రజాబాట

**-డిఈ ప్రభాకర్**

రామగిరి,ప్రభాతవార్త:




క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకే ప్రజా బాట నిర్వహిస్తున్న డిఈ ప్రభాకర్ తెలిపారు. మంగళవారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో విద్యుత్ అధికారులు ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి ఆధ్వర్యంలో విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో లూప్ లైన్లు విరిగిన విద్యుత్ స్తంభాలు, లో వోల్టేజ్ సమస్యలు, పరిష్కరించి కొత్త విద్యుత్ స్తంభాలు వేయడం, జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ వెంకటరమణ, ఏఈ మహేందర్ రెడ్డి, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, లైన్ ఇన్స్పెక్టర్ భూమయ్య, లైన్మెన్ శ్రీనివాస్, అసిస్టెంట్ లైన్మెన్ రాజకుమార్, హెల్పర్ లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ ఉన్నారు.

# పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఖజానాను ఖాళీ చేశారు

ధర్మపురి, ప్రభాతవార్త

గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్ర ఖజానాను ఖాళీ చేశారని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు సంగనభట్ల దినేష్ ఆరోపించారు. ధర్మపురి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మంగళవారం పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించడమే భారంగా మారిందని, అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు అభివృద్ధి పనులు చేస్తూ మరోవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. గత రెండు సంవత్సరాలలో తమ పార్టీ ఏం చేయలేదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శించడం సమంజసం కాదని అన్నారు. ధర్మపురి పట్టణంలో రూ.15 కోట్ల నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను చేపట్టామని, మూతబడిన సంస్కృతాంధ్ర కళాశాలను యధావిధిగా నడిచేలా



మంత్రి లక్ష్మణ్ కుమార్ చొరవ తీసుకున్నారని, అలాగే పట్టణంలో పలు అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల రాజేష్, సంగ నర్సింహులు, చిలుముల లక్ష్మణ్, అప్పం తిరుపతి, గుడ్ల రవీందర్, బొల్లారపు పోచయ్య, రఫీయొద్దీన్, గరిగె రమేష్, సుముక్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ముగ్గుల పోటీలు

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆవరణలో మంగళవారం దేవస్థానం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను వైభవంగా నిర్వహించారు. మహిళలు, యువతులు, బాలికలు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సాహంతో ముగ్గులు వేశారు. సీనియర్స్ విభాగంలో మొదటి బహుమతి మామిడి లావణ్య కు లభించగా, ద్వితీయ బహుమతి వేముల రమ, తృతీయ బహుమతి వావిలాల సోని లకు లభించింది. అలాగే జూనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతి వంగల నిఖిత కు లభించగా, ద్వితీయ బహుమతి నక్క సుదీక్ష, తృతీయ బహుమతి తోట షణ్ముఖ ప్రియలకు లభించింది. న్యాయ నిర్ణేతలుగా మాడిశెట్టి శ్రీనివాస్, రంగు వెంకటరమణలు వ్యవహరించారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఆలయ పాలక మండలి ఛైర్మన్ జక్కు రవీందర్, పాలక మండలి సభ్యులు నేదునూరి శ్రీధర్, స్తంభంకాడి గణేష్, బొల్లారపు పోచయ్య, రాపర్తి సాయి, దేవస్థానం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వరద కాలువ నుండి నీటిని విడుదల చేసిన నాయకులు

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని నందగిరి గ్రామానికి కుంటలు నీటితో నింపేందుకు మంగళవారం సర్పంచ్ ధనియాల రజిత సురేష్ వరద కాలువ తూము గేటు ఓపెన్ చేసి నీటిని విడుదల చేశారు. నందగిరి గ్రామ రైతులకు వరి నాట్లు వేసుకోవడానికి ఇబ్బంది అవుతున్నదని మంత్రి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా వరద కాలువ నుండి నీటిని విడుదల చేసి నందగిరి కుంటలు నింపాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. వరద కాలువ నుండి సాగునీరు నందగిరి గ్రామంలోని బంజేరుకుంటా, పెద్ద కుంట చెరువులు సాగునీటితో నింపి రైతులకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని మంత్రి సూచించారని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తౌట్ శేఖర్ ,గ్రామ రైతులు ఐలవేని రాజేశం, పోచయ్య, ఇటిక్యాల రాజు, ధనియాల పర్వయ్య, నెల్లి మైపాల్, ఐలవేణి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## జువ్వాడి ఆశీర్వాదం తీసుకున్న సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షుడు బొలిశెట్టి గంగరెడ్డి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులుగా నియమితులైన బొలిశెట్టి గంగరెడ్డి, మంగళవారం రోజున కోరుట్ల కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ని మర్యాదపూర్వకంగా కలువగా సర్పంచ్ ఫోరం అధ్యక్షునిగా ఎన్నికైనందుకు బొలిశెట్టి గంగరెడ్డిని అభినందించి శుభాకాంక్షలు తెలిపి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ముత్యాల చంద్రశేఖర్ నూతన వార్డు మెంబర్లు నత్తి రాము, లక్ష్మణ్ గుట్టరాజుపల్లి మాజీ సర్పంచ్ బాల ముకుందం పాల్గొనడం జరిగింది.

## శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో ఈ నెల 19న జాబ్ మేళా

ధర్మపురి, ప్రభాతవార్త

ధర్మపురి పట్టణంలోని శ్రీ చైతన్య ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 19న జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ మూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ కు చెందిన ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఇట్టి జాబ్ మేళాలో హోటల్ మేనేజ్మెంట్, ఆటోమొబైల్ , సోలార్, ఆరోగ్య సేవల విభాగాల్లో కెరీర్ ను కోరుకునే అభ్యర్థులకు ఇదొక మంచి అవకాశమని ప్రకటనలో ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నియామకదారులు వస్తున్నారని, ఎస్ఎస్సి, ఇంటర్, డిప్లమా, డిగ్రీ అర్హతలు కలిగిన అభ్యర్థులు తమ విద్యార్హతలకు సంబంధించి జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరుకావాలని, ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉంటుందని ప్రకటనలో పేర్కొన్నారు. పూర్తి వివరాల కోసం 9959796079 నంబర్ ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

## వ్యవసాయ బావిలో మృతదేహం లభ్యం

మానకొండూర్ ప్రభాతవార్త:



మానకొండూరు మండలం ఊటూరు గ్రామానికి చెందిన సంగెం రాజు(30) అనే యువకుడు వ్యవసాయ బావిలో మృతదేహం లభించినట్లు మంగళవారం తెలిపారు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఊటూరు గ్రామానికి చెందిన సంగెం రాజు అనే యువకుడు హైదరాబాదులో ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఈనెల 4న హైదరాబాదులో ఒక ట్రావెల్స్ లో కారును సెల్ఫ్ డ్రైవింగ్ కు అద్దెకు తీసుకొని ఊటూరుకు బయలుదేరాడు. స్వగ్రామానికి వెళ్తున్నట్లు తన తల్లి, అలాగె స్నేహితులకు చెప్పి బయలుదేరినట్లు తెలిపారు. మరసటి రోజు రాజు ఫోను స్విచ్ ఆఫ్ కావడంతో అనుమానం వచ్చిన తల్లి మానకొండూరు పోలీస్ స్టేషన్లో ఈనెల 5న ఫిర్యాదు చేసింది. ట్రావెల్స్ యజమాన్యం జి పి ఎస్ ట్రాక్ ఆధారంగా కారును వెతకడంతో వేగురుపల్లి గ్రామ శివారులోని వ్యవసాయ బావిలో ఉన్నట్లు కనుగొన్నారు. రాజు అదృశ్యంపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేపట్టారు. స్థానిక పోలీసులు రెండు రోజులు శ్రమించి వెతకగా సోమవారం అర్ధరాత్రి వేలలో వ్యవసాయ బావిలో మృతదేహం లభించింది. దీంతో మృతదేహాన్ని జెసిబి యంత్రం ద్వారా బయటకు తీశారు. లభించిన మృతదేహం రాజు యువకుడిగా పోలీసులు గుర్తించారు. మృతుని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు సీఐ సంజీవ్ తెలిపారు. పోలీసులు రెండు రోజులపాటు శ్రమించి మృతదేహాన్ని గుర్తించారు. గతంలో భర్త, నేడు కుమారుడు మృతి చెందాడని తల్లి రోదన పలువురిని కంటతడి పెట్టించింది. రాజు అనే యువకుడు తన స్వగ్రామం ఊటూరుకు వెళ్లకుండా వేగురుపల్లికి గ్రామంలోని వ్యవసాయ బావిలో కారుతో పడడంతో పట్ల పలు అనుమానాలను గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు.

# ధర్మపురి వార్త

## వైభవంగా గోదారంగనాథుల కళ్యాణం

ధర్మపురి, ప్రభాతవార్త



ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఆవరణలో గల శేషప్ప కళావేదికపై మంగళవారం గోదారం గనాథుల కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. సాయంత్రం వేళలో గోదారంగనాథుల ఉత్సవమూర్తులను శేషప్ప కళావేదికపై ఆశీనులను చేసి పూల మాలలతో అలంకరించారు. అనంతరం అర్చకులు, వేద పండితులు వేదమంత్రోత్సవాలతో కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. దేవాలయానికి వచ్చిన భక్తులు స్వామివారి దర్శనం అనంతరం కళ్యాణోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, పాలకమండలి ఛైర్మన్ జక్కు రవీందర్ ,దేవస్థానం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నృసింహాలయాన్ని దర్శించుకున్న జిల్లా న్యాయమూర్తి

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని జగిత్యాల జిల్లా న్యాయమూర్తి రత్న పద్మావతి మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయంలోని అన్ని ఆలయాల్లో న్యాయమూర్తి పేరుతో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వచనం చేశారు. అనంతరం దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ జక్కు రవీందర్ స్వామి వారి శేషవస్త్రం తో పాటు ప్రసాదాన్ని అందించి, ఆమెను సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సూపరింటెండెంట్ కిరణ్, దేవస్థానం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థి శ్రీనితకు సత్కారం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త

జగిత్యాల జిల్లాకు చెందిన సీనియర్ పాత్రికేయుడు అంజయ్య కుమార్తెబొడ్డుపల్లి శ్రీనిత సింగరేణి ఇనిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ రామగుండం వైద్య కళాశాలలో ఈ సంవత్సరం ఫ్రీ సీట్ సాధించిన సందర్భంగా కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం జగిత్యాల అధినేత గుండేటి రాజు ఆధ్వర్యంలో మంగళవారం జగిత్యాల జిల్లా దంత వైద్యుల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కళ్యాణ్ చేతుల మీదుగా అభినందన సత్కారం చేశారు. డాక్టర్ కళ్యాణ్ మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో వైద్య వృత్తి లో ఫ్రీ సీట్ సాధించడం అభినందనీయమని ముందు తరాలకు నీవు స్ఫూర్తి గా నిలవాలని కొనియాడారు.



# డు.. డు.బసవన్న




◆ అంతరిస్తున్న గంగిరెద్దుల విన్యాసాలు

◆భిక్షాటనకు స్వస్తి.. సాగుతో భుక్తి

**ప్రభాతవార్త కోనరావుపేట:**

పల్లెల్లో సంక్రాంతి సందడి మొదలైంది.. ఇళ్ల ముంగిట రంగురంగుల ముగ్గులు.. గంగిరెద్దుల వారి విన్యాసాలు.. పిల్లల కేరింతలతో సందడి నెలకొంది. కాగా, తమకు బతుకు నేర్పినవి గం గిరెద్దులని, పండుగ సమయాల్లో మంచి ఆదరణ లభించినా.. మిగత రోజుల్లో బతుకు భారంగా మారిందని గంగిరెద్దుల వారు వాపోతున్నారు. అయినా తమకు అన్నం పెట్టిన బసవన్నలను వదిలిపెట్టమని పేర్కొంటున్నారు. ఉపాధి కోసం వృత్తిని వదిలి ఇతర పనుల వైపు ఆసక్తి చూపుతున్నారు. పంట భూములు సాగు చేసుకుంటున్నారు మరికొందరు గ్రామాలలో తిరుగుతూ కొబ్బరి బొండాలు చెక్కరి కుడుకలు అమ్ముకుంటున్నారు గతంలో గ్రామం విడిచి ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి భిక్షాటన చేసేవారు ఇప్పుడు కులవృత్తిని మరిచి వ్యవసాయం ఇతర పనులు చేస్తున్నారు కొనరావుపేట మండలంలో కొండాపూర్ 150, బావుసాయిపేటలో 160, మరిమడ్లలో 20, చందు ర్తి మండలం సనుగులలో 150, జోగాపూర్లో 100 గంగిరెద్దుల వారి కుటుంబాలున్నాయి. వీరికి భిక్షా టనే ప్రధానవృత్తిగా ఉండేది. వేకువజామునే గం గిరెద్దును ముస్తాబు చేసి పల్లెపల్లెకు పయనమయ్యే వారు. ఇంటింటా తిరుగుతూ గంగిరెద్దును ఆడిస్తూ వారిచ్చే తృణమో ఫలమో స్వీకరించేవారు. వీరి తాతాముత్తాల నుంచి ఇదే వృత్తిలో కొనసాగుతున్న గంగిరెద్దులవారు క్రమంగా వ్యవసాయంపై మక్కువ పెంచుకుంటున్నారు. గతంలో గ్రామాలకు వలస వెళ్లి ఆర్నెళ్ల వరకు సొంతిళ్లకు వచ్చేవారు. మారుతున్న పరిస్థితులకనుగుణంగా ఉన్నమస్యలు పరిష్కరించాలిగతంలో వారి పూర్వీకులు గ్రామాల్లో భిక్షా టనతోనే వెళ్లదీయగా, యువకుల మైన మాకు మంచిగ అనిపిస్త లేదు. పల్లెపల్లె తిరిగి అడుక్కో వడం మానేసి కూలీ పనులు చేసుకుంటున్నారు . ఆర్థికంగా వెనుక బడిన వారికి ఉపాధి కల్పించాలి. చిన్నారులకు రెసిడె న్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలి. గంగిరెద్దుల వారికి కళాకా రుల పింఛన్ ఇవ్వాలి ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

**▶భిక్షాటన చేస్తే వచ్చేది తక్కువే**

-గంగిరెద్దుల విన్యాసాలు పట్టించుకోవడం లేదు

-గంట కొమురయ్య

కొన్నేళ్ల క్రితం వరకు గంగిరె ద్దుతో పల్లెపల్లె తిరుగుతూ భిక్షాటన చేసిన. మాతాత, తండ్రి ఇదే వృత్తిలో కొనసా గారు. పల్లెల్లో సరైన ఆదరణ లభించడం లేదు. నేను నేను కులవృత్తిని గంగిరెద్దును పట్టుకొని ఊరూర తిరిగితే ప్రజల ఆదరణ కరువైందని కూలి కూడా పడడం లేదని మా తరం తోనే అంతరించేలా ఉందని అన్నారు

**▶వ్యవసాయం చేసుకుంటూ బతుకుతున్నాం.**

-నర్రావుల వెంకటేష్.



-గంగిరెద్దుల సంఘం జిల్లా అధ్యక్షుడు, సిరిసిల్ల

ఊరిలోనే భూమి కొనుగోలు చేసి సేద్యంపై ఆసక్తి చూపుతున్నారు. తమకున్న భూమిలో పంటలు పం డించడమే కాకుండా తోటివారికి సాయమందిస్తు న్నారు. భూమిలేని వారు కూలీ పనులు చేసుకుం టుండగా, కొంత మంది ఇతర పనులవైపు మళ్లుతు న్నారు.

# బస్తీమే సవాల్

■జో జీతా ఓ సికందర్

■కార్పొరేషన్ మాదే

■కుట్రలను భగ్నం చేస్తాం

■వెలిచాల రాజేందర్ రావు

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:**

ఎవరెన్ని కుట్రలు చేసినా, ఎన్ని విధాలుగా ప్రయత్నం చేసినా కాంగ్రెస్ విజయాన్ని అడ్డుకోవడం ఎవరితరం కాదని పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు అన్నారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ గా నియమితులై మంగళవారం మొదటిసారి నగరానికి వచ్చిన రాజేందర్ రావు కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పద్మనగర్ లోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఘన స్వాగతం తెలిపిన కాంగ్రెస్ శ్రేణులకు, నగర ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీని బలోపేతం చేయడం తన ప్రధమ లక్ష్యమన్నారు. పదవి ముళ్ళ కిరీటం లాంటిదని, అయినా బాధ్యతలు తీసుకుని తదనుగుణంగా పనిచేస్తానని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో టికెట్లు కేటాయింపు తన ఒక్కడి చేతిలోనే ఉండదన్నారు.పార్టీ కమిటీ నిర్ణయం మేరకే టికెట్ల కేటాయింపు జరుగుతుందని వెల్లడించారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసిన, ఎన్ని విధాల అడ్డంపడిన, తమ విజయాన్ని అడ్డుకోవడం ఎవరి తరం కాదని, బస్తీమే సవాల్ అంటూ వ్యాఖ్యానించారు.

**⦿ జో జీతా ఓ సికందర్**

కార్పొరేషన్ ఎన్నికల గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకొని పనిచేస్తామన్నారు. గెలుపు గుర్రాలను నిర్ణయించే క్రమంలో ఆర్థిక, సామాజిక, పార్టీ విధేయత తదితర అంశాలు పరిగణలోకి తీసుకోబడతాయని తెలిపారు. జో జీతా ఓ సికందర్ అంటూ గెలుపే ప్రధానమని చెప్పారు. టికెట్టు కేటాయించే క్రమంలో సాధక బాధకాలు ఉంటాయని, అయితే అందరం ఒకే మాట, ఒకే బాటగా ముందుకు సాగుతూ, అన్ని అడ్డంకులను అధిగమించి కరీంనగర్ కార్పొరేషన్ పీఠాన్ని కైవసం చేసుకోవచ్చని ధీమా వ్యక్తంచేశారు. కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఫిబ్రవరిలో పూర్తిస్థాయి ఎన్నికలు ప్రక్రియలు ముగుస్తాయని అభిప్రాయపడ్డారు. సమిష్టి కృషి గెలుపును దగ్గర చేస్తుందని సూచించారు.

**⦿కుట్రలను భగ్నం చేస్తాం**






దాదాపు 300 గ్రామాల వలసదారులు ఉన్న సామూహిక కలయిక కరీంనగర్ పట్టణం అని అన్నారు. కార్పొరేషన్ పీఠంపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయటం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.రాబోయే కాలంలో జరిగే ప్రతి ఎన్నికలో తమ జైత్రయాత్ర కొనసాగుతుందని చెప్పారు. పార్టీకి కార్యకర్తలే బలమని, అలాంటి కార్యకర్తల అవసరాలు తీర్చడం, ప్రజలకు కావాల్సిన సదుపాయాలు కల్పించడం పార్టీ కర్తవ్యమని అన్నారు. ప్రతిపక్షాల కుట్రలకు లొంగవద్దని, పార్టీ నియమావళి ఉల్లంగనలకు పాల్పడకూడదని పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ, భారత రాష్ట్ర సమితి అసలు తమకు పోటీయే కాదని, వారి ఎత్తులను చిత్తు చేయడం తధ్యమని అన్నారు. అనంతరం పార్టీ మేనిఫెస్టో విడుదల చేశారు. ఈ మేనిఫెస్టో నగరాన్ని భవిష్యత్తులో అత్యున్నత స్థాయిలో నిలబెడుతుందని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఆరేపల్లి మోహన్, ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మెన్ నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,కార్యకర్తలు, కళాకారులు,తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్

**వేములవాడ, ప్రభాతవార్త:**



డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంగళవారం హైదరాబాద్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి అంశాలపై ఉప ముఖ్యమంత్రికి వివరించారు. నియోజక వర్గ పరిధిలోని మేడిపల్లి మండలం కాచారం గ్రామంలో 133 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే కథలాపూర్ మండల కేంద్రంలో 220 కేవీ నూతన సబ్ స్టేషన్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని వివరించారు. ఇటీవల రుద్రంగి మండల కేంద్రంలో నూతన 133 కేవీ సబ్ స్టేషన్కు నిధులు మంజూరు చేసినందుకు ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. సబ్ స్టేషన్కు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ పూర్తయిందని, త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు. నియోజక వర్గంలో ఇప్పటి వరకు మంజూరు చేసిన అన్ని సబ్ స్టేషన్ల పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.

## కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో సంక్రాంతి ఉత్సవాలు

-పాల సేకరణలో లక్ష్మీపూర్ మొదటి స్థానం

-కరీంనగర్ డెయిరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వర రావు

**మానకొండూర్ , ప్రభాతవార్త:**



కరీంనగర్ లోని పద్మ నగర్ లో కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సంక్రాంతి ఉత్స వాల్లో భాగంగా నిర్వహించిన పాల సేకరణ లో మానకొండూరు మండల లక్ష్మీపూర్ గ్రామ (ఎంపీఐ), మొదటి స్థానం, ముంజంపల్లి గ్రామ (ఎంపీఐ) రెండవ స్థానంలో గెలుపొందినట్లు తెలిపారు. కరీంనగర్ డెయిరీ బి ఎంసియు లక్ష్మీపూర్ పరిధిలో పాల సేకరణలో గెలుపొందిన లక్ష్మీపూర్, ముంజంపల్లి పాల ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షులకు కరీంనగర్ డెయిరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వరరావు చేతుల మీదుగా బహుమతులను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పశువులతోనే రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేఎంపిసిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్. శంకర్ రెడ్డి, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ పిట్టల సంపత్, కరీంనగర్ యూనిట్ మేనేజర్ సిహెచ్ సుధాకర్, లక్ష్మీపూర్ ఎంపీఐ సంస్థ అధ్యక్షులు మేకల లావణ్య, యూనిట్ మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అతివేగం, ప్రమాదకరం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

రోడ్డు ప్రమాదాలను నియంత్రించి, ప్రతి పౌరుడు సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలనే లక్ష్యంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న " రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమంలో భాగంగా, జిల్లాలో ఎరివే అలైవ్ థీమ్పై రంగోలి, కైట్ పోటీలు జిల్లా పోలీస్ కార్యాలయ గ్రౌండ్లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భం గా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ .. అనేది కేవలం ఒక నినాదం మాత్రమే కాకుండా, ప్రతి ఒక్కరి జీవితాన్ని కాపాడే ఒక బాధ్యతగా భావించాలన్నారు. రోడ్డు భద్రత పోలీస్ శాఖ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించినప్పుడే ప్రమాదాలను పూర్తిగా తగ్గించగలమని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాలు, మరణాలను తగ్గించడం, డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని ప్రజల్లో అలవాటు చేయడం, గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ శ్రీ సత్య ప్రసాద్ మాట్లాడుతూ..ప్రజల ప్రాణాల రక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రోడ్డు భద్రతపై పోలీస్ శాఖ చేపడుతున్న కార్యక్రమం ఎంతో ప్రశంసనీయమని అన్నారు. ప్రజల భాగస్వామ్యంతో, ప్రభుత్వ శాఖల సమన్వయంతోనే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించగలమని పేర్కొన్నారు.



## జగిత్యాల ప్రెస్ క్లబ్ టియుడబ్ల్యూజె ( ఐజెయూ) కార్యవర్గాన్ని సన్మానించిన భాజపా నియోజకవర్గ ఇంచార్జ్ శ్రావణి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



నూతనంగా ఎన్నికైన టియూడబ్ల్యూజె (ఐజెయూ) అనుబంధ జగిత్యాల పట్టణ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులను మంగళవారం కమలా నిలయానికి భాజపా నాయకులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ నేపథ్యంలో కార్యవర్గ సభ్యులందరికి భాజపా నియోజకవర్గ ఇంచార్జ్ డా. భోగ శ్రావణి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు శుభాకాంక్షలు తెలిపి కండువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా డా. భోగ శ్రావణి మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన కార్యవర్గం ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల ను వెలికి తీస్తూ సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు. అలాగే ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్లాల రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ భాజపా నాయకులు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ కొనసాగటం అభినంద దాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీనియర్ భాజపా నాయకులు మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అను మల్ల కృష్ణ హరి, నాయకులు ఆముదరాజు, సిరికొండ రాజన్న,ముద్దం రాము, మ్యాన మహేష్,పవన్ సింగ్, మేడిపల్లి పుష్ప రెడ్డి, చందా రాధా కిషన్, దూరిశెట్టి మమత,గడ్డల గడ్డల లక్షి ్మ, సింగం పద్మ, మామిడాల కవిత, కడార్ల లావణ్య, చైన్నడి మధురిమలు పాల్గొనగ, పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్లాల రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కందుకూరి శశిధర్, ఉపాధ్యక్షులు ముసిపట్ల దేవేందర్, బద్దెనపల్లి మల్లేశం, శనిగరపు శ్రీనివాస్, కోశాధికారి బోయినపల్లి శ్రీధర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కడార్ల రంజిత్ కుమార్,సంయుక్త కార్యదర్శులు బద్దం నారాయణరెడ్డి, మహేష్ కార్యవర్గ సభ్యులుగా నీరటి గంగాధర్, కల్లెడ హరీష్, ఎల్ల క్రాంతి కుమార్, సామా మహేష్, వాసం రఘు, ఎండి సాబిర్, కట్కూరి సంతోష్, దిండిగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగువారి ప్రత్యేక పండుగ సంక్రాంతి

### మాజి జెడ్పిఎస్ చైర్మన్ దావసంతా సురేష్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణం శ్రీ కోదండ రామాలయం సన్నిధిలో సంక్రాంతి ముగ్గుల పోటీలో పాల్గొని విజేతలకు బహుమతులు అందజేసిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....సంక్రాంతి పండుగ తెలుగువారి ప్రత్యేక పండుగలలో ఒకటి. సంక్రాంతి పండుగ అంటేనే ముగ్గులు బొబ్బమలు పిండి వంటకాలు పతంగులు గుర్తుకు వస్తాయని అన్నారు. ఇది ప్రకృతిని, వ్యవసాయాన్ని, కుటుంబాన్నీ, సంప్రదాయాలను ఒకే చోట కలిపే పండుగ.ఈ మూడు రోజుల పండుగ అందరికి సుఖం, సంతోషం, ఆరోగ్యం మరియు సౌభాగ్యం అందించాలని, ప్రజలందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని, శుభ భవిష్యత్తును అందించాలని మనసారా ఆకాంక్షి స్తూ జగిత్యాల నియోజకవర్గ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు.ఈ కార్యక్రమంలో మహిళలు అనురాధ ముప్పల జలజ రజిత దీక్షి త భారతి రూప సంధ్య సంధ్య స్పందన నాగరాణి సరోజ శైలజ కవిత సునీత రాణి మంజుల అరుణ లక్షి ్మ భార్గవి కృష్ణవేణి లావణ్య శ్రీదేవి శ్వేత కళావతి గాయత్రి శిరీష శ్రీమేధ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్‌గా కొండూరి రాజేష్

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా లోని మల్యాల, కొడిమ్యాల మండలాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కొండూరి రాజేష్ నియమితులయ్యారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ, పార్టీ అభ్యున్నతికి సేవలందిస్తున్న రాజేష్‌కు ఈ బాధ్యతలు అప్పగించడం పట్ల స్థానిక కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. చొప్పదండి నియోజకవర్గ శాసన సభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం కొండూరి రాజేష్‌కు ఈ అవకాశం కల్పించడంపై మండల కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే నిర్ణయాన్ని స్వాగతిస్తూ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతన వైస్‌చైర్మన్ కొండూరి రాజేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం గారికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేయడమే కాకుండా, రైతుల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.

## జిల్లా ప్రజలకు భోగి ,సంక్రాంతి, కనుమ పండగల శుభాకాంక్షలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జిల్లా ప్రజలందరికీ భోగి, సంక్రాంతి మరియు కనుమ పండుగలను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగువారి అతిపెద్ద పండుగ అయిన సంక్రాంతి ప్రతి ఇంటిలో సిరిసంపదలు, ఆయురారోగ్యాలు నింపాలని ఆకాంక్షి ంచారు. ప్రకృతిని ప్రేమించే, రైతన్నను గౌరవించే గొప్ప పండుగ సంక్రాంతి అని ఆయన తెలిపారు. కొత్త ఆశలు, కొత్త వెలుగులతో ప్రజలు జీవితాలను ప్రారంభించాలని కోరారు.

## సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండగ

### కలెక్టరేట్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

### ముగ్గుల ద్వారా పోస్ చట్టం 2013 పై అవగాహన

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

సంక్రాంతి పండగను పురస్కరించుకుని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ సముదాయంలో మహిళా ఉద్యోగినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కేవలం సంప్రదాయ ముగ్గులకే పరిమితం కాకుండా, “పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం పరిష్కారం) చట్టం 2013“ అనే సామాజిక ఇతివృత్తంతో ఈ పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దంపతులు పాల్గొని, మహిళా ఉద్యోగినులు వేసిన ముగ్గులను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, ఉద్యోగులకు భోగి, సంక్రాంతి మరియు కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ మహిళలకు పని ప్రదేశాల్లో రక్షణ కల్పించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్, జిల్లా సంక్షేమ అధికారి బి. నరేష్, జిల్లా అధికారులు, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగులకు సంక్రాంతి ముగ్గుల పోటీలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్, అధ్యక్షతన మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఏర్పాటుచేసిన మహిళా ఉద్యోగులకు ముగ్గుల పోటీల కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు హాజరైనారు. జగిత్యాల జిల్లా లోని వివిధ శాఖలలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగులందరూ పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ మహిళల సాధికారత మరియు వారి హక్కుల పట్ల అవగాహన పెంచే విధంగా రంగు రంగుల ముగ్గుల రూపంలో వారు తెలియజేసిన విధానం బాగుందన్నారు మరియు జిల్లా లోని ఉద్యోగులందరికి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం జిల్లా కలెక్టర్ గారు ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళా ఉద్యోగులందరికి బహుమతులు ప్రధానం చేశారు. తదుపరి మహిళా జిల్లా అధికారులు సోఫియా, సునీత, టీజీవో జిల్లా అధ్యక్షులు రవి బాబు, టిఎన్జీఓ జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి మరియు జిల్లా సంక్షేమాధికారి డా.బి.నరేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మహిళా ఉద్యోగులు పని ఒత్తిడి నుండి ఉపశమనం పొందేలా ఉపయోగపడతాయని, మహిళా హక్కులు, చట్టలపై పై అవగాహన పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పాలనాధికారి షాదాబ్ హకీమ్, సూపరింటెండెంట్ లు కిషన్, ఉదయ్, జిల్లా అధికారులు, టిఎన్జీఓ టీజీవో సంఘాల నాయకులు గణేష్, రాజేందర్ రెడ్డి, సాహెద్ బాబు, రవీందర్, రాజేందర్, రవి కుమార్, రాజేశం, సుగుణాకర్, కుమారస్వామి, మునిందర్, తిరుపతి, మమత, కె.శైలజ, శ్రావణి, ఈడిఎం మమత, వాణిశ్రీ, రాజశ్రీ, పవిత్ర, శైలజ, ఆర్షియా, ఆమని, శైని మాథ్యూ, భాగ్యలక్షి ్మ, లావణ్య, అరుణ, శంకరమ్మ, సృజన, ప్రమీల, దివ్య, మనీష, అనితా రాణి, మానస, స్వప్న, అనూష, పద్మావతి, స్నేహలత, సరిత, నీరజ, రుక్మిణి, జయసుధ, ద్వారక, పద్మ, శోభ, స్వరూప, ఉద్యోగులు పాల్గొన్నారు.

## బీర్‌పూర్ గుట్ట ఘాట్ రోడ్డు మరమత్తులకు మోక్షం

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చొరవతో పనులు ప్రారంభం

బీర్ పూర్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని బీర్పూర్ గుట్ట ఘాట్ రోడ్డు పనులకు ఎట్టకేలకు మోక్షం లభించింది.త్వరలో జరగబోయే శ్రీ లక్షి ్మనరసింహ స్వామి జాతరను పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం బీర్పూర్ ఘాట్ రోడ్డు మరమ్మతు పనులు వేగంగా మొదలయ్యాయి.బీర్పూర్ గ్రామ రోడ్డులోని మైసమ్మ గుడి సమీపంలో ఘాట్ రోడ్డు తీవ్రంగా దెబ్బతిన్నది. దీనివల్ల జాతర సమయంలో వివిధ జిల్లాల నుండి వచ్చే వేలాది మంది భక్తులకు ప్రయాణ ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సమస్యను బీర్పూర్ గ్రామ సర్పంచ్ ఎలమట్ల హరీష్ స్థానిక ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. భక్తుల ఇబ్బందులను అర్థం చేసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి:(రోడ్లు మరియు భవనాల శాఖ) అధికారులతో మాట్లాడి రోడ్డు మరమ్మతు పనులను వెంటనే చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినట్టు సర్పంచ్ హరీష్ తెలిపారు.ప్రస్తుతం క్షేత్రస్థాయిలో ఆర్ అండ్ బి ఆద్వర్యంలో మరమత్తుల పనులు వేగవంతంగా సాగుతున్నాయి.“భక్తుల మరియు బీర్పూర్ మండల ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, గ్రామ సర్పంచ్ హరీష్ కోరిన వెంటనే సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించినందుకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కి బీర్పూర్ గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు హరీష్ తెలిపారు.ఎన్నో రోజులుగా ఇబ్బంది పడుతున్న సమస్యను పరిష్కారం చూపించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ గారికి బీర్పూర్ మండలం ప్రజలు బీర్పూర్ గ్రామ ప్రజలు ఆనందంతో కృతజ్ఞతలు తెలిపినట్లు తెలిపారు.

## జగిత్యాల పట్టణ ప్రెస్ క్లబ్ టియుడబ్ల్యూజె (ఐజెయూ) కార్యవర్గాన్ని సన్మానించిన శ్రీ లక్ష్మీ గణేశ మందిర భక్త బృందం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త



నూతనంగా ఎన్నికైన టియూడబ్ల్యూజె (ఐజెయూ) అనుబంధ జగిత్యాల పట్టణ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులను మంగళవారం కరీంనగర్ రోడ్డులోని శ్రీ లక్షి ్మ గణేశ మందిరం కు ఆహ్వానించి ఆ దేవాలయ భక్త బృందం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నేపథ్యంలో కార్యవర్గ సభ్యులందరికి వారి కార్యవర్గం శుభాకాంక్షలు తెలిపి,వేద బ్రాహ్మణుల చే కండువాలు కప్పి ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా దేవాలయ కన్వీనర్ కోటగిరి శ్రవణ్ మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన కార్యవర్గం ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల ను వెలికి తీస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు. అలాగే ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్లాల రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అన్న దానం వంటి సామాజిక కార్యక్రమాలు చేస్తూ, దేవాలయం లో ప్రతీ మంగళవారం ప్రత్యేక పూజలు, సత్సంగం తో పాటు హారతి కార్యక్రమాలు కొనసాగించటం అభినంద దాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కన్వీనర్ కోటగిరి శ్రవణ్ కుమార్, సేవ సంఘం కన్వీనర్ జిల్లా ప్రభాకర్, యాదగిరి మారుతి రావులు పాల్గొనగా, పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్లాల రాజేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్, ఉపాధ్యక్షులు ముసిపట్ల దేవేందర్,శనిగరపు శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కడార్ల రంజిత్ కుమార్, సంయుక్త కార్యదర్శి బద్దం నారాయణ రెడ్డి,గాజుల మహేష్, కార్యవర్గ సభ్యులు నీరటి గంగాధర్, సామ మహేష్, వాసం రఘు కుమార్, కట్కూరి సంతోష్ లు పాల్గొన్నారు.

## రోడ్డుకు మరమ్మతులు చేయించిన సిపిఎం నాయకుడు

బయ్యారం,ప్రభాత వార్త,జనవరి 13

బయ్యారం మండలం జగ్గుతండా గ్రామపంచాయతీ పరిధిలో గల గుండ్రతిమడుగు వెళ్లే ప్రధాన రహదారి అయినా సంత రోడ్డు గుంతల మయంగా మారిన రోడ్డు పై ప్రయాణికులు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ నేపథ్యంలో స్థానిక సిపిఎం నాయకులు అంగిరేకుల నాగేశ్వరావు స్థానిక నాయకులతో కలిసి రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేశారు.ఈ సందర్భంగా అటు వైపు వెళ్లే ప్రయాణికులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జగ్గు తండా వార్డు సభ్యులు గూగులోత్ రూపేష్,గడ్డం, వెంకట్ రెడ్డి,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూలపల్లిలో 108 పోరు ఫలించింది

కలెక్టర్ గడపకు జూలపల్లి కష్టాలు

అంబులెన్స్‌పై హామీ

త్వరలో జూలపల్లికి అంబులెన్స్

సర్పంచ్ అనూష చొరవ

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రానికి నూతనంగా 108 అంబులెన్స్ సౌకర్యాన్ని కల్పించాలని కోరుతూ జూలపల్లి సర్పంచ్ పాటకుల అనూష మంగళవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రమోద్ కుమార్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, జూలపల్లి మండలంలో అత్యవసర వైద్య సేవలు సకాలంలో అందక గతంలో పలువురు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనలు ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.మండల కేంద్రంలో అంబులెన్స్ అందుబాటులో లేకపోవడం వల్ల రోగులను,గర్భిణీలను సకాలంలో ఆసుపత్రికి తరలించడం కష్టతరంగా మారుతోందని వివరించారు.సర్పంచ్ విన్నపంపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సానుకూలంగా స్పందించారు.మండలంలోని భౌగోళిక పరిస్థితిని,అత్యవసర సేవల అవసరాన్ని గుర్తించిన ఆయన,జూలపల్లికి త్వరలోనే అంబులెన్స్ వాహనాన్ని మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు.తమ విన్నపానికి సానుకూలంగా స్పందించిన కలెక్టర్,జిల్లా వైద్యాధికారికి జూలపల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామస్తుల తరపున సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జూలపల్లి మార్కెట్ కమిటీ తొలి ఛైర్మన్ పాటకుల అనిల్,సూర్య రిపోర్టర్ తాటిపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కనువిందు చేసిన ముగ్గుల పోటీలు

జూలపల్లి,ప్రభాతవార్త:

సంక్రాంతి పండుగ శోభ కుమ్మరికుంట గ్రామంలో అంబరాన్నంటింది.



జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం మహిళలు,యువతుల మధ్య ముగ్గుల పోటీలు ఉత్సాహంగా జరిగాయి.గ్రామ సర్పంచ్ సూర ప్రభుదాస్ నేతృత్వంలో ఈ పోటీలు నిర్వహించబడ్డాయి.సంప్రదాయబద్ధంగా సాగిన ఈ వేడుకలో పాల్గొన్న మహిళలు తమ కళాత్మకతను చాటుతూ రంగురంగుల ముగ్గులను తీర్చిదిద్దారు.పండుగ సంస్కృతిని ప్రతిబింబించేలా వేసిన ముగ్గులు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ పోటీలో పాల్గొన్న వారిలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వారిని న్యాయనిర్ణేతలు విజేతలుగా ప్రకటించారు.ప్రథమ బహుమతి ఆవుల నేహా,ద్వితీయ బహుమతి ముల్కల అక్షర, తృతీయ బహుమతి వంగల సంజలీ గెలుచుకున్నారు.బహుమతుల ప్రధానోత్సవం సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,భావితరాలకు మన పండుగల విశిష్టతను,సంప్రదాయ ముగ్గుల కళను పరిచయం చేయడానికే ఈ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు.గ్రామంలో ఇలాంటి ఐక్యతా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆవుల శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి సింగిరెడ్డి మోహన్ రెడ్డితో పాటు గ్రామ పాలకవర్గ సభ్యులు,మహిళలు అలాగే గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మరణ ధృవీకరణ పత్రం, ఆర్థిక సహాయం చేసిన సర్పంచ్ సతీష్

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల కేంద్రంలో ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతిచెందిన దిద్దిగి సమ్మయ్య కుటుంబ సభ్యులకు గ్రామ సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ మరణ ధృవీకరణ పత్రం బాధితుల ఇంటికి వెళ్లి స్వయంగా అందజేశారు నిరుపేద కుటుంబానికి చెందిన సమ్మయ్య కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని 2000ల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దూలం సదానందం,రాచర్ల అశోక్, గోపతి ప్రవీణ్, రాజారాం, రామచంద్రం, పైడి, కుమార్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అరైవ్అలైవ్

మంథని సిఐ బి.రాజు గౌడ్

రామగిరి, ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు ప్రభుత్వం అరైవ్అలైవ్ పేరుతో కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని మంథని సిఐ బొల్లపల్లి రాజు గౌడ్ అన్నారు. మంగళవారం రాజాపూర్ గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రాజు గౌడ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక కుటుంబాలు ఇబ్బందుల పాలయ్యాయని, అలాంటి పరిస్థితులు రావొద్దనే ఉద్దేశంతో ప్రభుత్వం అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం కారణంగా అనేక మంది మృత్యువాత పడుతున్నారన్నారు. ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రామగిరి ఎస్ఐలుతాడవేణి శ్రీనివాస్, పురుషోత్తం, దివ్య, గ్రామ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి ్మ కొమురయ్య, పోలీస్ సిబ్బంది, ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజలు పాల్గొన్నారు.

## రత్నాపూర్ గ్రామాభివృద్ధికి సహకరించండి

సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు విజ్ఞప్తి



రామగిరి, ప్రభాతవార్త:

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామాభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతి పత్రం అందించారు. రామగిరి ఖిల్లాలోని మేడిపల్లి శివారులో 200 ఎకరాల భూములు ఇండస్ట్రీయల్ పార్కు కొరకు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ క్రమంలో తమ గ్రామం అభివృద్ధి కొరకు నిధులు కేటాయించాలన్నారు. రామగిరి ఖిల్లా రహదారి అయిన రత్నాపూర్మన్నాల వాడ వరకు సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ నిర్మించాలని, రత్నాపూర్ లోని సంజీవనగర్ ఆర్అండ్ బీ రోడ్డు నుంచి వాగుకట్ట మీద నుంచి తులభూమయ్య పొలం మీదుగా రామగిరిఖిల్లాకు వెళ్లే రోడ్డు వరకు సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ నిర్మించాలని, రత్నాపూర్ గ్రామంలోని కెక్కర్ల శివ ఇంటి ముందు నుండి (పల్లె వాడ) గూడ్ల రమేష్ ఇంటి వరకు సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ నిర్మించాలని, రైతుల పొలాలకు వెళ్లే రహదారైన పల్లె మీద నుంచి శ్రీరాంసాగర్ కాలువ మీదుగా తెట్టెకుంట నుంచి ఆర్ఎస్ఐ ఆఫ్ డి/83 ప్రధానకాలువ వరకు మట్టి రోడ్డు అధ్వాన్నంగా మారిందని, దీనిని కంకర రోడ్డు లేదా తారు రోడ్డు వేయాలనీ కోరారు. రాంనగర్ లో వాటర్ ట్యాంక్ ఎదురుగా ఉన్న డ్రైనేజ్ అధ్వాన్నంగా మారిందని, నూతన సీసీ రోడ్డు నిర్మాణం చేయాలన్నారు.

## ఆశా నోడల్ సూపర్‌వైజర్ల నెలవారి సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో ఆశా నోడల్ సూపర్వైజర్ల నెలవారీ సమీక్షా సమావేశాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆసుపత్రి ప్రసవాలను పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రతి ఫుల్ టర్మ్ గర్భిణీని తప్పనిసరిగా ట్రాక్ చేయాలని సూచించారు. ప్రతి గర్భిణితో కలిసి ప్రసవ ప్రణాళిక రూపొందించి, ప్రభుత్వ ఆసుపత్రుకలైన జీజీహెచ్ రామగుండం, డిహెచ్ పెద్దపల్లి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లు సుల్తానాబాద్, మంథని లలోనే ప్రసవం జరిగేలా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రత్యేక శిక్షణ పొందిన స్టాఫ్ నర్సులు, గైనకాలజీ నిపుణులు, పిల్లల వైద్య నిపుణులు అందుబాటులో ఉన్నారని ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు కొరకు 102 వాహనం ను వినియోగించు కోవాలి. ఆశ లు గర్భిణీల వెంట ఆసుపత్రికి వెళ్లాలి అని సూచించారు. స్టాఫ్ నర్స్ లు మరియు ఇతర వైద్య సిబ్బంది గర్భిణీలతో, రోగులతో మర్యాద పూర్వకంగా మాట్లాడాలి అని, వారికి ఆసుపత్రుల సేవల పై నమ్మకం కలిగించాలి అని అన్నారు. క్షయవ్యాధి లక్షణాలు (జ్వరం, బరువు తగ్గడం, మందులకు లొంగని దగ్గు) ఉన్నవారిని తెమడ పరీక్ష మరియు అవసరమైన ఎక్స్‌రే స్క్రీనింగ్ చేయించాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ బి.శ్రీరాములు, డాక్టర్ వి.వాణిశ్రీ, డాక్టర్ కెవి.సుధాకర్ రెడ్డి, వైద్య అధికారి డాక్టర్ లక్షీ ్మ భవాని, ఆశా నోడల్ ఆఫీసర్ సిహెచ్‌ఓ దయామని, ఆశా నోడల్ సూపర్వైజర్లు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## సూర్య ధన్వాంతరీఆలయాన్ని సందర్శించిన హోమియో వైద్య విద్యార్థులు



జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:

జగిత్యాల లోని శ్రీ ధనలక్షి ్మ సమేత సూర్య ధన్వాంతరీ దేవాలయానికి హైదరాబాద్ లోని హోమియో, మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్, డాక్టర్స్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డా. శ్రీ కత్తి శ్రీనివాస్ బాబు గారు మాట్లాడుతూ ప్రాచీన వైద్యుల బొమ్మలను చూపిస్తూ వారి గురించి వివరించారు. ప్రకృతిలో లభించే ప్రతి ఆకు, బెరడు, వేరు, పువ్వు, కాయ, పండు ప్రతి ఒక్కటి వైద్యానికి పనికివస్తాయని చెప్పారు. దీర్ఘ వ్యాదులను సైతం నయం చేసేదే హోమియో మందులని చెప్పారు. సీజనల్ వ్యాధుల నివారణకు హోమియో మందులు అత్యంత అవసరమని చెప్పారు. పడాల రిషిత, అనగళ్ల ప్రగ్యశ్రీ, గుగులోతు హారిక, అడ్ల సాయిశ్రీ, తమ్మల పల్లవి, సన్నేళ్ల ఐశ్వర్య, ఆఫ్జల్, చైతన్య, సుకేష్. అనే వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమం లో ఆలయ ఫౌండర్ డా. వడ్లగట్ట రాజన్న, అధ్యక్షులు ముత్యాల రామలింగారెడ్డి, ట్రస్టి గట్టు రాజేందర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ వోడ్నాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వడ్లగట్ట శంకర్, సహ కార్యదర్శి భారతాల రాజసాగర్, కోశాధికారి వడ్లగట్ట స్వాతి, సహ కోశాధికారి వడ్లగట్ట గోపి, ళిలీశి డా. నాగరాజు ,వెంకట్రాజం తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించేందుకు కలిసికట్టుగా ముందుకు సాగాలి

రాయికల్ ప్రభాతవార్త:

సర్పంచుల సమస్యలు పరిష్కరించేందుకు కలిసికట్టుగా ముందుకు సాగాలని రాయికల్ మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షులు మాలోత్ ప్రసాద్ అన్నారు.మంగళవారం రాయికల్ పట్టణంలో రాయికల్ మండల సర్పంచుల ఫోరం మొదటి సమావేశాన్ని నిర్వహించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామపంచాయతీ అభివృద్ధికి విడుదల కావసిన నిధులపై,నిర్మాణ దశలో ఉన్న నూతన గ్రామపంచాయతీ పూర్తి చేసేందుకు కాంట్రాక్టర్లపై ఒత్తిడి తేవాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా విడుదల అయ్యే నిధులు సర్పంచ్లకు అనుసంధానం చేయాలన్నారు.రాయికల్ మండల 32 గ్రామపంచాయతీల అభివృద్ధి, సర్పంచులకు సమస్యలు ఏర్పడితే కలిసికట్టుగా ఐక్యంగా పోరాడి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పోవడం మండల ప్రధాన కార్యదర్శి తలారి నాగమణి కోశాధికారి గుమ్మడి సంతోష్ మరియు 22 గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## సీఎం కప్ టార్చ్ ర్యాలీకి ఘన స్వాగతం

బీర్ పూర్ ప్రభాత వార్త.

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రానికి విచ్చేసినటువంటి సీఎం కప్ టార్చ్ ర్యాలీకి మండల విద్యాశాఖ అధికారి నాగభూషణం క్రీడా ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. త్వరలో ప్రారంభం కాబోతున్న సీఎం కప్ టార్చ్ ర్యాలీ తమ మండలానికి రావడం చాలా ఆనందంగా ఉంది అని క్రీడా ఉపాధ్యాయులు మండల విద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్సై రాజు, మండల విద్యాధికారి నాగభూషణం, బీర్పూర్ గ్రామ సర్పంచ్ హరీష్, గ్రామ సెక్రెటరీ నరేష్,క్రీడల కన్వీనర్ పీడీ లక్ష్మణ్, పిడి మంజుల ధరణి, పిడి అంజయ్య, పిటి ప్రత్యూష, కరాటే మాస్టర్ ప్రవీణ్, కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ మహేందర్, మరియు క్రీడాభిమానులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల ప్రజా బాట కార్యక్రమం

బీర్ పూర్ ప్రభాత వార్త

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల లో మంగేల గ్రామం లో విద్యుత్ అధికారుల ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమనీ మండల ఎలక్ట్రికల్ ఇంజనీర్ శ్రీనివాస్, సర్పంచ్ బనక సతిష్ లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు మరియు మోటార్లకు కెపాసిటర్లు బిగించుకోవాలని వాటి యొక్క ప్రయత్నాల గురించి వివరించినట్టు తెలిపారు. అధిక భారం ఉన్న ట్రాన్స్ఫార్మర్లు ఉన్నచో వాటి స్థానంలో అదనపు ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేస్తామని రైతులకు తెలియజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రవి, సర్పంచ్ సతీష్, ఉప సర్పంచ్ వీరెష్,వివిధ గ్రామాల లైన్మెన్లు విద్యుత్తు అధికారులు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ కేటాయింపులో అక్రమాలపై కలెక్టర్‌కు వినతి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



రామగుండం కార్పొరేషన్ 24వ డివిజన్ రిజర్వేషన్ కేటాయింపు అక్రమాలపై పెద్దపల్లి కలెక్టరేట్‌లో డివిజన్‌కు చెందిన పి.హరికృష్ణ యాదవ్, నేత్ర, మధు, జీవన్, రవి, తరుణ్, అభిలాష్, రితేష్ రెడ్డి మంగళవారం వినతి పత్రాన్ని సమర్పించారు. 24వ డివిజన్‌లో ఇంటింటి సర్వే నిర్వహించలేదని, ఎన్టీపీసీ ప్రాంతంలో నివసిస్తున్న వంద లాది మంది కొత్త ఓటర్లను జాబితాలో చేర్చలేదన్నారు. బదిలీ అయిన అనేక ఉద్యోగుల కుటుంబాలను తొలగించలేదంటూ, మొత్తంగా ఓటరు జాబితా వాస్తవ పరిస్థితిని ప్రతిబించటం లేదంటూ ఆయా వార్డు ప్రజలు కలెక్టర్‌కు వినతి అందజేశారు. తప్పుల తడకగా ఉన్న ఓటరు జాబితాతోనే 24వ డివిజన్‌లో రిజర్వేషన్ కేటాయింపులు చేపడుతున్నారని వారు వాపోయారు. ఎన్నికల సంఘం నియామావళి ప్రకారం రొటేషన్ పద్దతికి అనుగుణంగా రిజర్వేషన్ సరిచేసేలా, తక్షణమే సమీక్షి ంచాలన్నారు. 2014లో ఒక డివిజన్‌ను 47, 48 అనే రెండు డివిజన్‌లుగా విభజించారని, ఈ రెండిరటినీ జనరల్‌కు కేటాయించారని, 2020లో ఈ రెండు డివిజన్‌లను కలిపి 24వ డివిజన్‌గా మార్చి, మళ్లీ జనరల్‌కు కేటాయించారని, ఒక డివిజన్‌ను అనేక సార్లు రిజర్వేషన్ లేని మహిళలకు కేటాయించడం చట్టవిరుద్ధమంటూ, తక్షణమే ఉన్నాతాధికారులు స్పందించాలని విజ్ఞప్తి చేశారు.

## ఎస్‌సిఇయు 17వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి




యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:

సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ 17వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ముత్యం రావు పిలుపునిచ్చారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని సిఐటియు కార్యాలయంలో ఆఫీస్ బేరర్స్ సమావేశం వినయ్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 3 సంవత్సరాలుగా సింగరేణి కార్మికుల సమస్య పరిష్కారానికి సిఐటియు ఎన్నో పోరాటాలు చేసిందని, అలాగే రాబోయే రోజుల్లో పోరాటాల ఉధృతం చేస్తామని అన్నారు, అనంతరం ఏరియా సెక్రెటరీ కుంట ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 16న జరుగబోయే 9వ బ్రాంచ్ మహా సభలను, 18న మందమర్రిలో జరిగే 17వ రాష్ట్ర మహాసభలకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆర్జీ 2 ఆఫీస్ బేరర్స్ శ్రీహరి, సోమారపు వెంకన్న, సంపత్ కుమార్, భూమన్న, సంబారావు, శ్రవణ్, రాంప్రసాద్, రాంసాగర్ తదితరులున్నారు.

## మిషన్ భగీరథ పైప్ లైన్‌ధ్వంసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

చందుర్తి ప్రభాతవార్త

చందుర్తి మండలం రామన్నపేట గ్రామ శివారులోని మిషన్ భగీరథ పైప్ లైన్ ను ధ్వంసం చేసిన ఎర్రం మధు అనే వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ పోతరాజు భారతి నగేష్ ఆధ్వర్యంలో రైతులు చందుర్తి తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు,రామన్నపేట గ్రామ శివారులోని మంచినీటి ట్యాంక్ వద్ద ఉన్న పైప్ లైన్ ధ్వంసంతో పాటు గ్రామపంచాయతీ స్థలాన్ని ఆక్రమించుకున్నాడని, దీనిపై ఇప్పటికే చందుర్తి పోలీసులకు, మండల పరిషత్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు సర్పంచి భారతి నగేష్ తెలిపారు. మిషన్ భగీరథ పైప్ లైన్ ధ్వంసంతో మంచినీటి ట్యాంకు కు కూడా ప్రమాదం ఏర్పడిందన్నారు, న్యాయం జరిగే వరకూ ఊరుకునేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుమ్ము అంజయ్య రైతుల పాల్గొన్నారు.

## పెద్దాపూర్‌లో హోరెత్తిన ఎడ్లబండ్ల పోటీలు

జూలపల్లి,ప్రభాతవార్త:



సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో నిర్వహించిన ఎడ్లబండ్ల పోటీలు అత్యంత ఉత్సాహంగా సాగాయి.గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబిస్తూ జరిగిన ఈ పోటీలను తిలకించేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు.బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సంకేండ్ల లక్ష్మీ ృ నరసయ్య ఆధ్వర్యంలో ఈ పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి.మొత్తం 10 ఎడ్లబండ్లు ఈ పరుగు పందెంలో పోటీ పడ్డాయి.సుమారు 300 మందికి పైగా గ్రామస్తులు,పరిసర ప్రాంత ప్రజలు ఈ పోటీలను చూసి కేరింతలతో ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా నిర్వాహకులు లక్ష్మీ ృ నరసయ్య మాట్లాడుతూ మన సంప్రదాయ క్రీడలను కాపాడుకోవడమే ఈ పోటీల ముఖ్య ఉద్దేశ్యం.యువతకు గ్రామీణ క్రీడల పట్ల ఆసక్తి పెంచడం సంతోషంగా ఉంది అని అన్నారు.పోటీలో అత్యంత వేగంగా లక్ష్యాన్ని చేరుకున్న విజేతలకు నగదు బహుమతులను అందజేశారు.ఈ ఎడ్లబండ్ల పోటీల్లో ప్రథమ బహుమతి పెసరు రాజు 3016/ రూఖీఖీ , ద్వితీయ బహుమతి ప్రవీణ్ అనిల్ 2016/ రూ"" , తృతీయ బహుమత అమ్ముల మహేష్ 1516/ రూపాయలు గెలుపొందారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తొగరు శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.వారితో పాటు వార్డు సభ్యులు తీగల అశోక్,ఇసుకల సాంబయ్య,చొప్పరి నరసయ్య,ఉయ్యాల శ్రీనివాస్,గుర్రం చంద్రయ్య,గుర్రం స్వామి,ప్రకాష్, నరేష్, వెంకటేష్, రమేష్,మహేష్,రాజేందర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సి కేర్స్ వెబ్ సైట్ ద్వారా సిఎంపిఫ్ బ్యాలన్స్ చూసుకునే సౌలభ్యం

రామగిరి, ప్రభాతవార్త:

మ్యొబెల్‌లో సిఎంపిఫ్ బ్యాలన్స్ చూసుకోవచ్చునని కమిషనర్లు హరిపచౌరీ, డాక్టర్ గోవర్ధన్ అన్నారు. మంగళవారం సింగరేణి ఆర్జీ 3 కార్యాలయంలో ఓసిపి 1లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు వాహనాల డ్రైవర్లకు వారి సియంపిఎఫ్ బ్యాలన్స్ వివరాలను సికేర్స్ వెబ్ సైట్ ద్వారా వారి బాలన్స్ వివరాలు వారివారి మ్యొబెల్ ఫోన్‌లో చూపించారు. అలాగే వారి బ్యాలన్స్ ఎలా చూసుకోవచ్చునో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థలోనే మొట్ట మొదటిసారిగా ఆర్జీ 3 ఏరియాలో కాంట్రాక్టు డ్రైవర్ల కోసం చేసిన ప్రయత్నం ఫలించినదని, అందుకు సహకరించిన అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. ఇదే విధంగా అన్ని ఏరియాల్లో చేయడం జరుగుతుందని తెలిపారు. బ్యాలన్స్ చూసుకోవడాని ఇక ముందు పాస్ బుక్ చిట్టీ అవసరం లేకుండా ఎప్పుడైనా వారి, వారి బ్యాలన్స్ అమోంట్ ఫోన్‌లో చూసుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం ఎం.రామ్మోహన్, పర్సనల్ విభాగపతి సుదర్శనం, డివై పఎం సునీల్ ప్రసాద్, ఫైనాన్స్ విభాగం అధికారి భరత్, సిబ్బంది అనిత, కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించండి

ప్రమాదాల నియంత్రణకు సహకరించండి

రామగిరి ఎస్ఐ టి.శ్రీనివాస్

**రామగిరి, ప్రభాతవార్త:** రోడ్డు భద్రత నియమాలు పాటించండి... ప్రమాదాల నియంత్రణకు సహకరించండి అని రామగిరి ఎస్ఐ టి.శ్రీనివాస్ కోరారు. మంగళవారం రామగిరి మండలం పన్నూరు గ్రామంలో జాతీయ రోడ్డు భద్రత ఉత్సవాల సందర్భంగా రోడ్డు భద్రత సురక్షి త ప్రయాణాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటిస్తూ ప్రతి ఒక్కరూ సురక్షి త ప్రయాణం చేయాలని, వాహనాలు నడిపేటప్పుడు తప్పక సీటు బెల్టు, హెల్మెట్ ధరించాలని, వాహనాలు సంబంధించి అన్ని పత్రాలు కలిగి ఉండాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని సూచించారు. మైనర్ పిల్లలు వాహనాలు నడిపితే తల్లిదండ్రులకు 25 వేల రూపాయలు జరిమానాతోపాటు ఆరు నెలల జైలు శిక్ష విధించడం జరుగుతుందని పేర్కొన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించి వాహన దారులు వారి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఐలు శ్రీనివాస్, పురుషోత్తం, దివ్యలను గ్రామ సర్పంచ్ చిందం మహేష్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ లకన్, కానిస్టేబుల్ టి.రవీందర్, మాజీ ఎంపిటిసి ముస్తాల శ్రీనివాస్, ఉప సర్పంచ్ కే. మల్లేశ్వరి, వార్డ్ మెంబర్లు చేతి సుధాకర్, సల్పాల సదానందం, తన్నీరు ప్రదీప్, మున్ని, సిద్ధం మురళీకృష్ణ, సిద్ధం రామ్ నారాయణ, తదితరులు ఉన్నారు.

## వేములవాడను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతా

– ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

– రూ.2.60కోట్లతో నూతన డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులకు శంకుస్థాపన

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతానని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడలోని మల్లారం రోడ్డు చౌరస్తా నుంచి బతుకమ్మ తెప్ప మీదుగా జగిత్యాల బస్టాండ్ వరకు 2కోట్ల 60లక్షలతో నూతన డివైడర్ నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ కోసం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 146 కొత్త పోల్స్ వేసుకుంటూ 3.6కిలోమీటర్ల మేర నూతన సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వేములవాడ అభివృద్ధి కోసం సిఎం రూ.15 కోట్లు మంజూరు చేశారని, 1 కోటితో తిప్పా పూర్ బస్టాండ్ జంక్షన్ అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. వేములవాడలో గతంలో నాటిన కొనోకార్పస్‌మొక్కలు తొలగించి నూతన మొక్కలను నాటడం జరుగుతుందని తెలిపారు. 3వ బ్రిడ్జీ నిర్మాణం, ప్రతి వార్డులో సిసి రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని, ప్రజలు కోరిన చోట సిసి రోడ్లు నిర్మాణం చేస్తునానమని తెలిపారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు.

## ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

– ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలోని వాసవి కల్యాణ మండపంలో ఆల్ఫోర్స్ విద్యా సంస్థల వారి సౌజన్యంతో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్, రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు ఆకట్టుకున్నాయి. పోటీలకు ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ వి.నరేందర్ రెడ్డి హాజరై పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముగ్గులకు సంస్కృతి, సంప్రదాయాల్లో ఎంతో విశిష్టత ఉందని అన్నారు. సంక్రాంతి పర్వదినంను పురస్కరించుకొని మహిళల కోసం ముగ్గుల పోటీలను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ అలుపెరగకుండా చేస్తున్న అన్నదాన సేవ కార్యక్రమాలను కొనియాడారు.

## రామగుండం నగర పాలక సంస్థ ముసాయిదా

పోలింగ్ కేంద్రాల జాబితా విడుదల

గోదావరిఖని ,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్‌లో పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం రామగుండం నగర పాలక సంస్థ ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను మంగళవారం విడుదల చేశారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమిషనర్ జె. అరుణ శ్రీ రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ జాబితాను అధికారికంగా ప్రదర్శించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాపై ప్రజలు, రాజకీయ పార్టీలు తమ సలహాలు, సూచనలు ఈ నెల 14, 15 తేదీలలో నగర పాలక సంస్థ కార్యాలయంలో లిఖితపూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు. వచ్చిన అభ్యంతరాలు, సూచనలను పరిశీలించిన అనంతరం తుది జాబితాను ప్రకటిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్, సెక్రటరీ ఉమా మహేశ్వర్‌రావు, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఏసీపీ శ్రీహరి, టీపీఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

**చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు**

**రుద్రంగి ప్రభాత వార్త:**



రోడ్డు భద్రతపై యువత అవగాహన కలిగి ఉండాలని సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదాల నివారణపై మంగళవారం సీఐ వెంకటేశ్వర్లు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భముగా సీఐ మాట్లాడుతూ.. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ లైసెన్స లేకుండా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, సీటు బెల్టు ఉపయోగించకపోవడం, మొబైల్ ఫోన వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయన్నారు. ఉదహారణకు 2025 సంవత్సరంలో కంటె రాములు రోడ్డు ప్రమాదంలో మరణించాక కొడుకు కంటె రెడ్డి కుటుబానికి ఏ విదంగా నష్టం జరిగిందో వివరించారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి ఎస్సై మోతి రాం, ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, యువత పాల్గొన్నారు.

## ఐపీఎఫ్ నూతన అధ్యక్షుడికి ఘన సన్మానం



**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఐపీఎఫ్ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మహిపాల్‌రెడ్డికి న్యూ బీడీఎస్ యువత మంగళ వారం ఘనంగా సన్మానం నిర్వహించింది. ఈ సందర్భంగా యువత ప్రతినిధులు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో గౌరవించారు. కార్యక్రమంలో పలువురు యువ నాయకులు మాట్లాడుతూ, సేవకుల సమస్యల పరిష్కారానికి మహిపాల్‌రెడ్డి చేస్తున్న కృషి ప్రశంసనీయం అని అన్నారు. ఐపీఎఫ్‌ను మరింత బలోపేతం చేసే దిశగా ఆయన నాయకత్వం కీలకంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో మరిన్ని బాధ్యతలు, ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షి స్తూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో న్యూ బీడీఎస్ యువత నాయకులు రోజా, ప్రవీణ్, ప్రసన్న తో పాటు ఐపీఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

## వైభవంగా సత్య సాయి ప్రేమ వాహిని రథ యాత్ర

**రామగిరి, ప్రభాతవార్త:**



భగవాన్ సత్యసాయిబాబా వారి శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న శ్రీ సత్య సాయి ప్రేమ వాహిని రథయాత్ర తెలంగాణ రాష్ట్రంలో జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రారంభమై పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్లకు మంగళవారం చేరుకుంది. ఉదయం భక్తుల సందర్శనార్థం కల్వచర్ల, సెంటనరికాలనీ పురవీధుల గుండా ప్రయాణించగా భక్తులు మంగళహారతి, పూలు, పూలమాలతో స్వాగతించి, టెంకాయలు, పండ్లు సమర్పించి సత్యసాయి బాబా ఆశీస్సులు పొందారు. 8వ కాలనీ శ్రీ సత్య సాయి సేవా సంస్థ సమితి కన్వీనర్ నూక రమేష్ ఆధ్వర్యంలో సింగరేణి ఆడ్రియాలా ప్రాజెక్ట్ ఏరియా జీఎం కొలిపాక నాగేశ్వర్ రావు దంపతులు మొదటి టెంకాయ కొట్టి ప్రారంభించిన ఈ కార్యక్రమంలో సత్యసాయి సంస్థల జిల్లా కార్యవర్గ సభ్యులు, సమితి కన్వీనర్లు, భజన మండలి, భక్తులు, పెద్దలు, మహిళలు కోలాటంతో, పిల్లలు స్వామివారి సందేశాల ప్లే కార్డుల ప్రదర్శనలు, బాజా భజంత్రీలతో పాల్గొని బయలుదేరగా, నిర్వాహకులు స్వామివారి పటాలు, పుస్తకములు, విభూది, పులిహోరలను భక్తులకు ప్రసాదంగా అందించారు.

## ధర్మారంలో ముగ్గుల పోటీలు

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త;**

మండలంలోని ధర్మారం గ్రామంలో సర్పంచ్ మిరియాల్కర్ బాలాజీ పాలకవర్గం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించగా యువతులు మహిళలు వేసిన రంగురంగుల రంగవల్లులు ఆకట్టుకున్నాయి. పోటీల్లో మొదటి, రెండవ విజేతలకు నగదు బహుమతులను అందజేశారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలందరికీ స్పెషల్ గిఫ్ట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెలిశాల శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు, నాయకులు పరశురాం గౌడ్, గోపాల్ రావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

**చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు**

**చందుర్తి ప్రభాతవార్త:**



రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరు పాటించాలని చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు అన్నారు, చందుర్తి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల రహిత రాష్ట్రంగా చేయాలన్న సంకల్పంతో, రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు నియమాల గురించి మండలంలోని అన్ని గ్రామాలలో ప్రతి ఒక్కరికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఇందులో గ్రామ సర్పంచ్ లను భాగస్వాములు చేస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయడం జరుగుతుందన్నారు, ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజా ప్రతినిధులతోపాటు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు,. ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్ చందుర్తి సర్పంచ్ పులి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు పాలన

**ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్న సర్పంచ్**

**ఆదర్శంగా నిలుస్తున్న భూక్యరెడ్డి తండా సర్పంచ్**

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు గడపగడపకు పంచాయతీ పాలన అనే కార్యక్రమానికి సర్పంచ్ శ్రీకారం చుట్టారు. మండలంలోని జై సేవాలాల్ భూక్య రెడ్డి తండాకు చెందిన సర్పంచ్ బానోతు నరేష్ నాయక్ గడపగడపకు వెళ్లి తండావాసుల సమస్యలను తెలుసుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ప్రజల ఆరోగ్యం, వారి సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారం చేసేందుకు కృషి చేయడమే నా ప్రధాన లక్ష్యమన్నారు. ఇంటింటా సర్పంచ్ నరేష్ నాయక్ తిరుగుతూ తమ సమస్యలను తెలుసుకోవడం సంతోషంగా ఉందని తండావాసులు తెలిపారు.

## మంగళపల్లిలో రంగవల్లుల పోటీలు

**కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:స**



మండలంలోని మంగళపల్లిలో రంగవల్లుల పోటీలు నిర్వహించినట్లు సర్పంచ్ అవ్వరం మానస శరత్ తెలిపారు. సంక్రాంతి పండుగ పర్వదినం పురస్కరించుకొని గ్రామపంచాయతీ ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోటీలో అధిక సంఖ్యలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశామని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, ఉపసర్పంచ్ మురళి, నాయకులు సురేష్, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

## క్రీడల అభివృద్ధికి కృషి చేస్తాం

**చందుర్తి ప్రభాతవార్త**



క్రీడల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామని చందుర్తి మండలం కిష్టంపేట గ్రామ సర్పంచ్ మోకెనపల్లి దేవరాజు, ఉప సర్పంచ్ అంబిరి మంజుల అన్నారు, చందుర్తి మండలం కిష్టంపేట గ్రామం లో మండల పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు మంగళవారం జరిగాయి. ఉత్కంఠ భరితంగా జరిగిన ఫైనల్ పోరులో విజేతగా కిష్టంపేట టీం విజేత నిలిచింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామన్నారు, ఇందులో కిష్టంపేట జట్టు మొదటి బహుమతి3,000, రెండవ బహుమతి దేవుని తండా 2,000, మూడవ బహుమతి జోగాపూర్ 1000 రూపాయలు జట్టు కైవసం చేసుకున్నారు, ఈ కార్యక్రమం వార్డు సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

## యువత క్రీడల ఆసక్తి కనబరచాలి

**సర్పంచ్ అరవిందరావు**

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**



గ్రామీణ యువత క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సర్పంచ్ జలగం అరవింద్ అన్నారు. మండలంలోని కొలనూరు గ్రామంలో మంగళవారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో కొలనూరు క్రికెట్ ప్రీమియర్ లీగ్ ను ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అరవింద రావు మాట్లాడుతూ గ్రామంలో ఇలాంటి క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. గ్రామాల్లో నిర్వహించే క్రీడలు యువతను మంచి మార్గంలో వెళ్లే విధంగా ప్రోత్సహిస్తాయని, క్రీడల వల్ల యువత శారీరకంగా, మానసికంగా, ఉల్లాసంగా ఉండేలా దోహదపడతాయన్నారు. క్రీడాకారుల మధ్య స్నేహభావం పెంపొందించడంతోపాటు క్రమశిక్షణ నేర్పుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని, టోర్నమెంట్ ద్వారా గ్రామ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తూ ఐక్యత, ఆరోగ్యకరమైన వాతావరణం పోటీ భావనను మరింత బలపరచడం ముఖ్య ఉద్దేశమన్నారు. గెలుపు, ఓటములు క్రీడల్లో సహజమని, వాటిని క్రీడాకారులు సమానంగా స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బిట్ల బాబు, మాజీ సింగిల్ విండో చైర్మన్ సంకినేని రామ్మోహన్ రావు, వార్డు సభ్యులు యువత పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

**బీఆర్ఎస్ నాయకులు రాజు**

**చందుర్తి ప్రభాతవార్త**

గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలని బీఆర్ఎస్ నియోజకవర్గ అధ్యక్షులు ఈర్లపల్లి రాజు అన్నారు, చందుర్తి మండలం మల్యాల గ్రామంలో మంగళవారం గ్రామ క్రికెట్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మల్యాల ప్రీమియర్ సీజల్ టు టోర్నమెంట్ ను గ్రామ సర్పంచ్ తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్యాల గ్రామంలో ఇలాంటి క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం శుభ పరిణామన్నారు, గ్రామాల్లో నిర్వహించే క్రీడలు యువతను మంచి మార్గంలో వెళ్లే విధంగా ప్రోత్సహిస్తాయని క్రీడల వల్ల యువత శారీరకంగా, మానసికంగా, ఉల్లాసంగా ఉండి ఐక్యత బలపడుతుందని ఇలాంటి టోర్నమెంటుతో స్నేహభావం లో క్రీడా స్ఫూర్తితో జరగాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని టోర్నమెంట్ ద్వారా గ్రామ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తూ ఐక్యత, ఆరోగ్యకరమైన వాతావరణం పోటీ భావనను మరింత బలపరచడం ముఖ్య ఉద్దేశమని గెలుపు, ఓటములు క్రీడల్లో సహజమని అన్నారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనపర్తి నరేష్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈసరి శ్రీనివాస్, వార్డు సభ్యులు తూం గణేష్, పాటి సుధాకర్, లక్కె సుదర్శన్ నిర్వాహకులు చెన్నమనేని మదన్ రావు, గుర్రం శ్రీనివాస్, కొడగంటి గంగాధర్, రహీం పోతరాజు మధు, నీలి మధు క్రీడాకారులు యువత పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులతో సమావేశం నిర్వహించాలి

సిరిసిల్ల బ్యూరో, జనవరి 13, ప్రభాతవార్త



ఇండ్ల లబ్దిదారులతో సమావేశం నిర్వహించాలని, పనుల్లో వేగం పెంచాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వీర్నపల్లి మండల కేంద్రంలో లెంకల దివ్య, మహమ్మద్ నూర్జహ, మహమ్మద్ రేష్మా, ఎర్రగడ్డ తండాలో మాలోత్ విజయ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను మంగళవారం పరిశీలించారు. ఇండ్ల నిర్మాణాలను ఎప్పుడు మొదలు పెట్టారు? ప్రభుత్వ ఆర్థిక సహాయం అందుతుందా? అనే విషయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా.. ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని వినియోగించుకునేలా లబ్దిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. స్లాబ్ దశలో ఉన్న ఇండ్లు అన్ని ఈ నెల ఆఖరులోగా పూర్తి చేసి గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. లబ్దిదారులకు ఇంటి నిర్మాణంలో అవసరమైన సామాగ్రి అందించాలని హౌసింగ్, మండల పరిషత్ అధికారులకు సూచించారు. మొత్తం 226 ఇండ్లు మంజూరు చేయగా, 170 ఇండ్లకు ముగ్గు పోశారు. 132 ఇండ్లు బేస్ మెంట్ లెవెల్ లో, 70 ఇండ్లు గోడల లెవెల్ లో, 49 ఇండ్లు స్లాబ్ లెవెల్ లో ఉన్నాయని హౌసింగ్ అధికారులు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ దృష్టికి తీసుకువెళ్లారు.

### ఘనంగా గోదా రంగనాథుల కళ్యాణ మహోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త

:ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గోదాదేవి రంగనాథుల కళ్యాణ మహోత్సవం మంగళవారము గంభీరావుపేట మండల కేంద్రంలోని రామాలయంలో అంగరంగ వైభవంగా జరిగింది. కళ్యాణ మహోత్సవంలో కలకుంట్ల రాజేశ్వరరావు వజ్రమ్మ పాల్గొనగా ఆలయ అర్చకులు వేణు చారి, సుదర్శన చారి, శ్రీనివాస్ చారిల మంత్రోత్సవాలతో గోదా రంగనాథుల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. కళ్యాణ మహోత్సవ అనంతరం భక్తులకు అన్న ప్రసాదం అందజేశారు.

## కమ్యూనిస్టులది వందేళ్ల చరిత్ర

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐకి వందేళ్ల చరిత్ర ఉందని జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్ పేర్కొన్నారు. మండల కేంద్రములో మంగళవారం పోస్టర్ ఆవిష్కరించారు. వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జనవరి18 న ఖమ్మం పట్టణంలో లక్షలాది మందితో ఊరేగింపు బహిరంగ సభ జరగనుందని అన్నారు. కావున అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి తీపిరెడ్డి తిరుపతి రెడ్డి, జిల్లా కమిటి సభ్యులు మంద అనీల్, శ్రావనపెల్లి మల్లేశం, శ్రీహరి, రాములు, ఆగయ్య, ఆదర్శ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా పది రోజుల పాటు రోడ్డు భద్రతపై అవగాహనా కార్యక్రమాలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరైవ్, ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో క్రీడాకారులకు, యువతకు, ఉపాధ్యాయులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. అరైవ్, అలైవ్ పోస్టర్ ను ఆవిష్కరించారు .యువత , క్రీడాకారులు, ప్రజలు, ఉపాధ్యాయులతో కలిసి రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ ప్రాధాన్యత, డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి యువతకు, క్రీడాకారులకు, ప్రజలకు వివరించారు .రోడ్డు భద్రతా నియమాలను బాధ్యతగా పాటిస్తే చాలా వరకు రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. రోడ్డుపై పోలీసులు ఉన్నా లేకపోయినా వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు, నిబంధనలను కచ్చితంగా పాటించాలని, తమ ప్రాణ భద్రతతో పాటు ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు

## తంగళ్ళపల్లిలో జాతీయ రహదారి భద్రత మసోత్సవాలు.

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని తాడూరు చౌరస్తాలో రోడ్డు భద్రతా జాతీయ మాసోత్సవాల సందర్భంగా ఆటో,ట్రాక్టర్ డ్రైవర్లకు,ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిటీఓ లక్ష్మణ్ మాట్లాడుతూరోడ్డు ప్రమాదాల కారణంగా కుటుంబాలు వీధిన పడుతున్నాయని,వాహనదారుడు క్రమశిక్షణతో వాహనలు నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించుకోవచ్చని అన్నారు. నో హెల్మెట్,నో పెట్రోల్ అమలు జిల్లాలో జిల్లా కలెక్టర్ అమలు చేస్తున్నారు.దీనిని ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకొని హెల్మెట్ ధరించాలన్నారు.అందరూ రోడ్డు నియమ నిబంధనలను తెలుసుకోవాలన్నారు.అనంతరం జాతీయ రహదారి భద్రత మసోత్సవాలలో భాగంగా రోడ్డు నియమ,నిబంధనల పై వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిటిఓ లక్ష్మణ్,ఆర్టిఏ మెంబర్ సంగీతం శ్రీనాథ్,ఏ ఎం వి ఐ రజిని దేవి,సిరిసిల్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ చక్క శేఖర్,ఆర్టిఏ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు..

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమీషనర్ సమావేశం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్తరాజకీయ

పార్టీల ప్రతినిధులతో మున్సిపల్ కమీషనర్ ఖదీర్ పాషా సమావేశమయ్యారు. సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన ముసాయిదా జాబితాను మంగళవారం విడుదల చేశారు . ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి, ముసాయిదా జాబితాపై వారి నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు .ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని, పోలింగ్ స్టేషన్ల జాబితాను చూసుకోవాలని తెలియజేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### కన్నుల పండువగ గోదా రంగనాథుల కల్యాణం

కళ్యాణ మహోత్సవానికి హాజరైన సెస్ చైర్మన్ చిక్కాల..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గోదాదేవి రంగనాథుల కళ్యాణ మహోత్సవం మంగళవారము తంగళ్ళపల్లి మండలం కస్బే కట్కూర్ గ్రామంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా జరిగింది. కళ్యాణ మహోత్సవంలో సెస్ చైర్మన్ చిక్కల రామారావు పాల్గొనగా ఆలయ అర్చకులు మంత్రోత్సవాలతో గోదా రంగనాథుల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. కళ్యాణ మహోత్సవ అనంతరం భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వలకొండ వేణుగోపాల్ రావు,ఆలయ చైర్మన్ వెంకట్రావు,బొమ్మువరం దేవేందర్ రావు,సర్పంచ్ బొద్దు స్వాతి అనిల్,ఉప సర్పంచ్ జూపల్లి అజయ్ రావ్,వార్డ్ మెంబర్లు,నాయకులు మంత్రి శ్రీవర్ధన్,గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### గొర్రెలకు నట్టల నివారణ మందుల పంపిణి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని కేశన్నపల్లె గ్రామంలో గొర్రెల మరియు మేకల పెంపకదారుల సంక్షేమం కోసం స్థానిక సర్పంచ్ పోతరాజు చంటి మంగళవారం ఉచిత నట్టల నివారణ మందులను అందించారు. ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ శ్రీకాంత్,స్థానిక వార్డు సభ్యులు,రాజయ్య పశువైద్యాధికారులు,గొర్రెల పెంపకందారుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.



### యువకులు క్రీడల్లో సత్తా చాటాలి..తాత జ్ఞాపకార్థం బస్వాపూర్ లో సర్పంచ్ వాలీబాల్ పోటీలు.

.తంగళ్ళపల్లి, ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండలం బస్వాపూర్ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సర్పంచ్ పుర్మాని రాజ శేఖర్ రెడ్డి తన తాత పుర్మాని ఎల్లారెడ్డి జ్ఞాపకార్థం గ్రామ యువకులకు వాలీబాల్ పోటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ క్రీడలు ఆడటం వల్ల యువకులు మంచి ఫిట్ నెస్ సాధిస్తారని అన్నారు. స్నేహపూరిత వాతావరణంలో క్రీడలు ఆడుకొని యువకులు సత్తా చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు శేఖర్ రెడ్డి,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు..

## యువకులకు వాలీబాల్ కిట్లు పంపిణీ..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని గ్రామ యువకులకు సర్పంచ్ సిలివేరి లావణ్య చిరంజీవి వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ యువకులు ఐక్యత తో క్రీడా పోటీలు జరుపుకోవాలని అన్నారు. క్రీడా పోటీలు జరుపుకోవాలని,గ్రామీణ క్రీడలు శరీరక దృఢత్వానికి మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని అన్నారు. గ్రామీణ క్రీడాకారులకు తమ వంతు ప్రోత్సాహం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుగ్గిళ్ల అంజయ్య,నాయకులు సిలివేరి నర్సయ్య,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరాహార దీక్షకు నాయకుల సంఘీభావం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

రాకేష్ రిలే నిరాహార దీక్షకు పలు పార్టీల నాయకులు మంగళవారం సంఘీభావం ప్రకటించారు. టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం మాట్లాడుతూ 5 రోజులుగా దీక్ష చేపట్టిన స్థానిక ఎమ్మెల్యే స్పందన లేదన్నారు. ఈ కార్యక్రమంలోఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు గుండెడ్డి రాజు,సీపీఐయం జిల్లా కమిటీ సభ్యులు గన్నేరం నర్సయ్య,టిడిపి మండల అధ్యక్షులు గజభింకార్ ఎల్లోజీ,సీనియర్ నాయకులు దోమ్మాటి లక్ష్మణ్ గౌడ్,బీజేపీ సీనియర్ నాయకులు దేశెట్టి శ్రీనివాస్,బత్తిని సాయగౌడ్,అమ్ముల అశోక్,కనుక రావు సంఘీభావం తెలిపారు.

## ఖమ్మంలో జరిగే సిపిఐ బహిరంగ సభను విజయవంతం చేయాలి

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :

భారతదేశంలో సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖమ్మం జిల్లాలో లక్షలాది మందితో జరిగే భారీ బహిరంగ సభ ప్రదర్శన విజయవంతం కోరుతూ ముగింపు ఉత్సవాల గోడప్రతులను మంగళవారం బీ వై నగర్ లోని జండా చౌరస్తా వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి పంతం రవి మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని తొలిత గర్జించిన ఏకైక పార్టీ సిపిఐ భారత గడ్డపై వందేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 18వ తారీఖున ఖమ్మం జిల్లాలో లక్షలాది మందితో భారీ ప్రదర్శన బహిరంగ సభ ఏర్పాటు చేసుకోవడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ భూమి కోసం భుక్తి కోసం వ్యక్తి చాకిరి విముక్తికై నిరంకుశ నిజాముద్ద దించడానికి జరిగిన మహోత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది అమరుల త్యాగాలతో 3000 గ్రామాల విముక్తి పది లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదని అన్నారు. ఆనాటి సాయుధ పోరాటమే అనేక ఉద్యమాలకు ఊపిరి వు ది అనేకమంది వీరులకు జన్మనిచ్చిందని ఆస్ఫూర్తితోనే నేటికీ తెలంగాణ అంటే పోరాటాల గడ్డగా నేటికీ బాసిల్లుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో సోమ నాగరాజు , సీనియర్ నాయకులు నల్ల చంద్రమౌళి, గాజుల లింగం , ఎలిగేటి రాయమల్లు మహేష్ , ఆనందం , జంగం జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## హోరా హోరీగా 58వ జాతీయ సీనియర్ ఖోఖో పోటీలు

**కాజిపేట్ జనవరి13(ప్రభాతవార్త)**

జాతీయ సీనియర్ ఖోఖో లో మహారాష్ట్ర, రైల్వేస్ ముందంలీగుల్లోనే నిష్క్రమించిన తెలంగాణ మహిళల జట్టు క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ లుకాజీపేట రైల్వే స్టేడియంలో జరుగుతున్న 58వ జాతీయ సీనియర్ నేషనల్ ఖోఖో ఛాంపియన్షిప్ లో నిరుటి విజేతలు రైల్వేస్, మహారాష్ట్రలు ముందంజలో నిలుస్తున్నాయి. మంగళవారం జరిగిన లీగ్ మ్యాచ్ లో మహిళల డిఫెండింగ్ ఛాంపియన్ మహారాష్ట్ర 4410 స్కోర్ తేడాతో ఉత్తరప్రదేశ్ పై, పురుషుల డిఫెండింగ్ ఛాంపియన్ రైల్వేస్ 39 12 స్కోర్ తేడాతో పుదుచ్చేరి పై గెలిచి ప్రీ క్వార్టర్ ఫైనల్ కు చేరాయి. మహిళల విభాగంలో కొల్హాపూర్ 234 తో హర్యానాపై,గుజరాత్ 2621 తో కేరళ పై, కర్ణాటక 2718 తో పశ్చిమ బెంగాల్ పై,తమిళనాడు1912 తో ఆంధ్ర ప్రదేశ్ పై, ఒడిశా 3018 తో విధర్భపై, ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా 2512 తో పంజాబ్ పై ఢిల్లీ 3516 తో రాజస్థాన్ పై గెలిచి ప్రీ క్వార్టర్ ఫైనల్చేరాయి.పురుషుల విభాగంలో.కర్ణాటక 2419 తో ఆతిథ్య తెలంగాణపైగెలుపొందిండి. తొలి అర్ధ భాగంలో కర్ణాటక 159 స్కోర్ సాధించింది. కర్ణాటక జట్టులోని జి.సునిల్ 2.30 టైమింగ్ ఇవ్వడమే కాకుండా నాలుగు పాయింట్లు సాధించాడు.



తెలంగాణ జట్టులోని టి.నిరీక్షణ్ 2.40,జై కుమార్1.40,జీ దినేష్ 50 సెకండ్స్ ఆడారు.కెప్టెన్ రాకేష్ సైతం 4పాయింట్లు చేజింగ్ లోసాధించాడు. క్వార్టర్ ఫైనల్ లో తెలంగాణ జట్టు ఆంధ్ర ప్రదేశ్ తో తలపడనుంది.మిగతా లీగ్ మ్యాచ్ లో కేరళ 2823 తో ఢిల్లీ పై,పశ్చిమబెంగాల్ 27 21 తో చత్తీస్ గడ్ పై,ఆంధ్ర ప్రదేశ్ 28 25 తో తమిళనాడు పై ,మహారాష్ట్ర 24 15తో ఉత్తరప్రదేశ్ పై,0 కొల్హాపూర్ 29 22 తో గుజరాత్ పై, ఒడిశా 2511 తో విదర్భపై విజయాలు సాధించి ప్రీ క్వార్టర్ ఫైనల్ కీ చేరాయి.క్వార్టర్ ఫైనల్ మ్యాచ్లు బుధవారం ఉదయం నుండి జరగనున్నాయి.

## సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాయిని

**జనవరి 13, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను పురస్కరించుకుని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ రైతుల కష్టానికి ప్రతీకగా నిలిచే మహత్తర పండుగ అని పేర్కొన్న ఎమ్మెల్యే, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా జీవించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ, ఐక్యతతో పండుగలను జరుపుకోవడం మన బాధ్యత అని ఆయన అన్నారు. పండుగలు సమాజాన్ని మరింత దగ్గర చేసే సందర్భాలని,



ఈ సంక్రాంతి జిల్లా ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షి ంచారు. రైతులు, కూలీలు, ఉద్యోగులు, వ్యాపారులు సహా ప్రతి వర్గానికి ఈ పండుగ శుభ ఫలితాలు అందించాలని ఆయన కోరుకున్నారు

## విజేతలకు బహుమతులు అందించిన సర్పంచి సాయి కుమార్ గౌడ్

**రామన్నపేట, జనవరి 13 ప్రభాతవార్త**

మండలంలోని బోగారం గ్రామంలో సంక్రాంతి సంబరాలు భాగంగా నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలలో విజయం సాధించిన మహిళలకు మంగళవారం గ్రామ సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్, మాధవి దంపతులు బహుమతులు అందించారు. మొదటి బహుమతిగా ఎ. దేవి కి 5116 రూపాయలు అందించారు. గోవు అండాలుకు ద్వితీయ బహుమతిగా 2116 రూపాయలను, తృతీయ బహుమతిగా బద్దుల మోనిక రాపోలు భాగ్యలకు 1016 రూపాయల చొప్పున అందించారు. అలాగే ఈ ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలందరికీ కన్సోలేషన్ బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంతటి పద్మ రమేష్ గౌడ్, ఉపసర్పంచి బైకాని ఉమామహేష్ యాదవ్, వార్డు సభ్యులు గోగు ప్రమీల రమేష్, బై కానీ ఉమా, మేడి ఆంజనేయులు, కడారి పావని పాపయ్య, నేలటి సురేష్ మానస ,గోగు సురేష్ యాదవ్ , వనం అండాలు ,యాదగిరి ,భోగ సహదేవ్, కార్యదర్శి అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలి

**బీబీనగర్, జనవరి 13 ప్రభాతవార్త**

:యువత క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని మండల మాజీ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్ లు పేర్కొన్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా మండలంలోని నీల తండా క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దేహదారుధ్యానికి దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మంచాల రవికుమార్, పిట్టల అశోక్, టంటం భార్గవ్,నీలతండా సర్పంచ్ బానోత్ శాంతి పాండు నాయక్, ఉప సర్పంచ్ మహేందర్ నాయక్, మాజీ సర్పంచ్ బర్మావత్ బుచ్చల నాయక్,బీఆర్ఎస్వీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్, వార్డు సభ్యులు లింగ నాయక్, భాస్కర్ నాయక్, రమేష్ నాయక్, ధరావత్ రమేష్ నాయక్, శంకర్ నాయక్, లింగం, ధరావత్ బిక్కు, సుమన్, ధరావత్ గణేష్ శీను, శివ, శ్రీనివాస్, సతీష్, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే కుటుంబం అభివృద్ధి చెందుతుంది

**బీబీనగర్, జనవరి 13 ప్రభాతవార్త:**

మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆ కుటుంబం గ్రామం సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని మహిళ సమైక్య భవనం ను సందర్శించారు.

## ఎన్నికల నియమావళిపై పూర్తి అవగాహన ఉండాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ. భాస్కరరావు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణలో ప్రతి ఒక్క అధికారుడి పాత్ర కీలకమైనదని, ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు.మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు ఎన్నికల విధులు, బాధ్యతలు, నియమ నిబంధనలపై శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల సంఘం జారీ చేసిన నియమ నిబంధనలపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎన్నికల విధులను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తూ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలన్నారు.అధికారులకు అందజేసిన హ్యాండ్బుక్ను క్షుణ్ణంగా అధ్యయనం చేసి ప్రతి అంశంపై అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లు అందించే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల నిర్వహణలో తలెత్తే సందేహాలు, అపోహలను ముందుగానే నివృత్తి చేసుకోవాలని సూచించారు.నామినేషన్ల స్వీకరణ నుంచి ఫలితాల ప్రకటన వరకు చేపట్టాల్సి న చర్యలు, నిర్వర్తించాల్సి న బాధ్యతలపై చెక్లిస్ట్ను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. నామినేషన్ స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, పోలింగ్, కౌంటింగ్ తదితర అన్ని ప్రక్రియలు ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు అనుగుణంగానే జరగాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, మాస్టర్ ట్రైనర్లు నర్సిరెడ్డి, హరినాథ్ రెడ్డి పాల్గొన్నారు.



## నేటి నుండి కొత్తకొండ వీరభద్ర స్వామి జాతరకు ప్రత్యేక బస్సులు

**వరంగల్ 1 డిపో మేనేజర్ పుష్పాల అర్పి**

**జనవరి 13, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**



:కొత్తకొండ వీరభద్రస్వామి జాతరకు ప్రత్యేకంగా అదనపు బస్సు సర్వీసులను నడప నున్నట్లు వరంగల్ 1 డిపో మేనేజర్ పుష్పాల అర్పిత ఒక ప్రకటనలో తెలియజేశారు. మం గళవారం కొత్తకొండ జాతరలో తాత్కాలిక బస్టాండ్లో ఏర్పాటును పరిశీలించారు. హనుమకొండ, హసన్ పర్తి, ముల్కనూర్ మీదుగా కొత్త కొండకు బస్సు లు నడుస్తాయని తెలిపారు . నేటినుండి జనవరి 14 నుండి జనవరి 17 వరకు ఇట్టి సర్వీసులు నడుస్తాయని తెలిపారు. పెద్దలకు 90 రూపాయలు, చిన్నారులకు ..50 రూపాయలు టికెట్ ధర నిర్ణయించినట్లుగా తెలిపారు. ఇట్టి అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోగలరని కోరారు.

## 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**బీబీనగర్, జనవరి 13 ప్రభాతవార్త**



:పదవ తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో మంగళవారం పదవ తరగతి విద్యార్థుల దత్తత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి గ్రామంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులను అదే గ్రామంలో ఉన్న యువత విద్యావంతులు స్వచ్ఛందంగా దత్తత చేసుకొని, వారి వార్షిక పరీక్షలు వచ్చేవరకు చదువులో ఎలాంటి సందేహాలు ఉన్న నివృత్తి చేస్తూ పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా బాధ్యతలు తీసుకోవడం మంచి పరిణామం అన్నారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థి తల్లిదండ్రులు వారి పిల్లలకు చదువుకోవడానికి మంచి వాతావరణ పరిస్థితులు కల్పించాలని టీవీలు బంద్ చేయాలని అన్నారు. ఆటపాటలు పక్కనపెట్టి రోజు ఉదయం 4 గంటలకు లేచి శ్రద్ధగా చదవడం అలవాటు చేసుకోవాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థి జీవితంలో చాలా ముఖ్యమైన భాగమని, ఇక్కడ పాస్ అయితేనే పై చదువులకు వెళతారని అన్నారు. జీవితంలో గొప్పగా స్థిరపడాలంటే 10 వ తరగతి పాస్ అవ్వాలని విద్యార్థులకు తెలిపారు. సందర్భంగా విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, డిపిఓ విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీడీవో వై. శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ అరిగే శ్రీధర్ ముదిరాజ్, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, వార్డు సభ్యులు అధికారులు, అంగన్వాడి టీచర్ లు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలి

**స్థానిక సీఐ వెంకటేశ్వర్లు**

**రామన్నపేట, జనవరి 13 ప్రభాతవార్త**

ద్విచక్ర వాహన దారులు రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ను ధరించి ఉండాలని రామన్నపేట సీ.ఐ వెంకటేశ్వర్లు సూచించారు. మండల కేంద్రంలో గొప్ప ఆసుపత్రికి ఆవులలో ఏర్పాటు చేసిన రోడ్డు సేఫ్టీ అవగాహన కార్యక్రమం లో వారు మాట్లాడుతూ మనం చేసే వారి వద్ద డ్రైవింగ్ లైసెన్స్, సి ఇన్సూరెన్స్ తప్పకుండా ఉండాలన్నారు. పద్యం సేవించి వాహనాలను నడపరాదని దీనివలన రోడ్డు ప్రమాదాలకు గురై ఎంతోమంది వికలాంగులు అవ్వడమే కాకుండా ప్రాణాలను కోల్పోయిన సంఘటనలు అనేకం జరిగాయని ఆయన తెలిపారు.

## కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి జాతరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

ప్రతి ఏడాది సంక్రాంతి పండుగ సందర్భంగా జరిగే కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి జాతర కోసం వెళ్లే భక్తులకు ఆర్టీసీ హుజురాబాద్ డిపో ప్రత్యేక బస్సులను నడిపిస్తుందని హుజురాబాద్ ఆర్టీసీ డిఎం వి. రవీంద్రనాథ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్, జమ్మికుంట, భీమదేవరపల్లి మండల పరిసర ప్రజలకు కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలకు వెళ్లడానికి 14వ తేది నుండి 16వ తేది వరకు హుజురాబాద్ నుండి ముల్కనూర్ ద్వారా కొత్తకొండ జాతర ప్రాంగణం వరకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు, జాతరకు వెళ్లే బస్సులో పెద్దలకు 50 రూపాయలు, పిల్లలకు 30 రూపాయల ఛార్జ్ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కాగా ప్రత్యేక బస్సులలో మహాలక్ష్మీ పథకం వర్తించబడునని, ప్రజలందరూ ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని వీరభద్రస్వామి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు.

## రోడ్డు భద్రత పై ప్రతిజ్ఞ చేసిన ఆటో డ్రైవర్లు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**



రోడ్డు భద్రతా నియమాల పై ఆటో డ్రైవర్లు ప్రతిజ్ఞ చేశారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని బస్టాండ్ వద్ద ఆటో స్టాండ్ లో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాల పట్ల హుజురాబాద్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన వారితో ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలపై ప్రజల్లో అవగాహన పెంచుతున్నట్లు అన్నారు. డ్రైవింగ్‌లో నైపుణ్యం సరిగా లేకపోవడం, రోడ్డు భద్రతా జాగ్రత్తలు పాటించకపోవడం, అవగాహన లేకపోవడం, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం వల్ల రోడ్డు ప్రమాదాలు చాలా జరుగుతున్నాయని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ విని యోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారి తీస్తాయన్నారు. ఇన్సూరెన్స్ రెన్యువల్, ట్యాక్స్, పొల్యూషన్ రికార్డులన్ని ప్రయాణించే వాహనంలోనే ఉండాలన్నారు. మద్యం తాగి, నియమాలు ఉల్లంఘించి వాహనాలు నడిపి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని అన్నారు. ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో ఇంటి పెద్ద దిక్కును కోల్పోతే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందని, కుటుంబ పరిస్థితి దుర్భరంగా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ పోర్ట్ కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హోంగార్డ్ బుర్ర సురేష్, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## కిష్టంపేటలో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ప్రణవ్

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలం కిష్టంపేట గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన వాటర్ ప్లాంట్ ను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పాలకవర్గాన్ని అభినందించి, ఇదే స్పీడ్ ను రానున్న రోజుల్లో కొనసాగించాలని, భవిష్యత్ లో గ్రామానికి అన్ని విధాల అండగా ఉంటామని అన్నారు. ఒక కేంద్ర మంత్రి, ఒక ఎంపి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే ముగ్గురు ఒక్కటైన హుజురాబాద్ స్థానిక పోరులో కాంగ్రెస్ విజయాన్ని ఆపలేక పోయారని అన్నారు. ఇదే ఉత్సహన్ని రానున్న మున్సిపల్ ఎన్నికల్లో చూపి స్తామని, జమ్మికుంట, హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగవేయ బోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచు లు, ఉప సర్పంచులు, వార్డ్ సభ్యులు, మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మూగ జీవాలకు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం

**మెట్ పల్లి,ప్రభాతవార్త:**



మండలంలోని చింతలపేట గ్రామంలో పశువైద్య,పశుసంవర్ధక శాఖ అధ్వర్యంలో గొర్రెలకు, మేకలకు ఉచితంగా పోచమ్మ వ్యాధి నివారణ టీకాల కార్య క్రమాన్ని మంగళవారం సర్పంచ్ తోట్ల చిన్నయ్య ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్ మాట్లాడుతూ..జీవాలకు పోచమ్మ వ్యాధి వైరస్ వల్ల వచ్చే వ్యాధని,ఈ వ్యాధి సోకిన జీవాల్లో జ్వరం,కంటి, ముక్కు స్రావాలు,శ్వాస తీసుకోడంలో ఇబ్బంది, శరీరం అంత బొబ్బలు ఏర్పడి సరిగా మేత తీసుకోక జీవాలు నీరసించి చనిపోతాయని తెలిపారు.వ్యాధి సోకిన జీవాల నుండి ఇతర జీవాలకు ప్రత్యక్షంగా వైరస్ సోకిన జంతువుల లాలాజలం,మూత్రం, మలంలో,చ్నర్మ వచ్చే స్కాబ్స్, అలాగే కీటకాలు, ఈగల వల్ల వ్యాప్తి చెందుతుందని,వ్యాధి సోకిన జీవాలను వేరు చేసి లక్షణాలను బట్టి వైద్యం అందించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కావున మూడు నెలల వయస్సు దాటిన అన్ని జీవాలకు టీకాలు వేయించాలని సూచించారు.ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ లింగారెడ్డి, పశువైద్య సహాయక సిబ్బంది రమాదేవి,ఆఫీస్ సబార్డినేట్ చిరంజన్,మోహన్,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

### సిఐ ముత్యం రమేష్
### అరైవ్ అలైవ్-2026 పై వెంకటాపురం పోలీసుల అవగాహన కార్యక్రమం



**వెంకటాపురం ప్రభాత వార్త** రోడ్డు భద్రత పై అవగాహన కల్పించేందుకు అరైవ్ అలై వ్ కార్యక్రమం చేపట్టినట్లు సిఐ ముత్యం రమేష్ ఎస్సై కొప్పుల తిరుపతి అన్నారు. మంగళవారం వెంకటాపురం రోడ్డు భవనాల విశ్రాంతి భవనం యందు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించ బడుతున్న అరైవ్ అలైవ్2026 రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి సి ఐ ముత్యం రమేష్ మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రాణ నష్టాన్ని నివారించడం, ప్రతి పౌరుడిలో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ ప్రవర్తనను పెంపొందించ డమేనని తెలిపారు. రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక కుటుంబాలు తమ కుటుంబ సభ్యులను, బంధువులను కోల్పోతున్న దురదృష్టకర పరిస్థితులు ఎదురుకుంటున్నారన్నారు.ఎస్సై కొప్పుల తిరుపతి మాట్లాడుతూ ప్రయాణం సురక్షితంగా – ప్రతి వ్యక్తి సజీవంగా గమ్యానికి చేరుకోవాలి" అనే ముఖ్య లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించబడుతోందని స్పష్టం చేశారు. రోడ్లపై ప్రయాణించే వాహనదారులు, ప్రయాణికులకు ముఖ్య సూచనలు తెలియ జేశారు:.. ద్విచక్ర వాహనదారులు , వెనుక కూర్చునే వ్యక్తి తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి... కారులో ముందు వెనుక సీట్లలో ప్రయాణించే వ్యక్తి హెల్మెట్ ధరించాలి. .. వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించరాదు. .. మద్యం సేవించి వాహనం నడపరాదు. .. సిగ్నల్ జంపింగ్, తప్పుదారి ప్రయాణం అధిక వేగంతో వాహనాలు నడపరాదు. .. పాదచారుల భద్రతను గౌరవిస్తూ జీబ్రా క్రాసింగ్‌ను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ప్రజలందరూ రోడ్డు భద్రతా నియమాలను స్వచ్ఛందంగా పాటించాలని తెలియచేసారు. ఒక చిన్న నిర్లక్ష్యం ఒక కుటుంబాన్ని జీవితాంతం బాధలో ముంచుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 112 నంబర్‌కు కాల్ చేసి సహాయం పొందవచ్చని తెలిపారు. ప్రమాదం జరిగిన తరువాత తొలి "గోల్డెన్ అవర్" సమయంలో సరైన వైద్య సహాయం అందితే అనేక ప్రాణాలు రక్షించబడతాయని ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించినప్పుడే ప్రమాద రహిత సమాజం సాధ్యమవుతుందని తెలిపారు. "హెల్మెట్ – సీట్‌బెల్ట్ – సురక్షిత ప్రయాణం = సజీవంగా గమ్యం" అనే నినాదంతో అరైవ్ అలైవ్-- 2026 కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో పోలీస్ శాఖతో కలిసి ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమం లో పోలీస్ శాఖ తో పాటు వెంకటాపురం సర్పంచ్ తాటి సరస్వతి, ఉప సర్పంచ్ షేక్ సన్నీ, నూగూరు సర్పంచ్ ఇండ్ల శ్రీను, మీడియా మిత్రులు, రాజకీయ నాయకులు, ఆటో డ్రైవర్ యూనియన్ మరియు ద్విచక్ర వాహనదారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

### ప్రతి ప్రయాణం సురక్షితంగా గమ్యం చేరడం రోడ్డు ప్రమాదాల అవగాహన కార్యక్రమంలో ఎస్ ఐ రాజ్ కుమార్



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం జనవరి 13 ;** రోడ్డు ప్రమాదాల నివార నే లక్ష్యమని , ప్రతి ప్రయాణం సురక్షితంగా గమ్యం చేరుకోవడమే ముఖ్య మని ఎస్సై రాజ్ కుమార్ అన్నారు . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న "తిళిళిజుని తిలిజుని – 2026" రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక గ్రామపంచాయతీ వద్ద నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ఐ రాజ్ కుమార్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రాణ నష్టాన్ని నివారించడం మరియు ప్రతి పౌరుడిలో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ ప్రవర్తనను పెంపొందించడమేనని తెలిపారు. రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక కుటుంబాలు తమ కుటుంబ సభ్యులను, బంధువులను కోల్పోతున్న దురదృష్టకర పరిస్థితుల నేపథ్యంలో, "ప్రతి ప్రయాణం సురక్షితంగా – ప్రతి వ్యక్తి సజీవంగా గమ్యానికి చేరుకోవాలి" అనే ముఖ్య లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించబడుతోందని స్పష్టం చేశారు. రోడ్లపై ప్రయాణించే వాహనదారులు మరియు ప్రయాణికులకు పలు సూచనలు చేశారుద్విచక్ర వాహనదారులు మరియు వెనుక కూర్చునే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి.కారులో ముందు మరియు వెనుక సీట్లలో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి.వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించరాదు.మద్యం సేవించి వాహనం నడపరాదు. సిగ్నల్ జంపింగ్, తప్పుదారి ప్రయాణం మరియు అధిక వేగంతో వాహనాలు నడపరాదు. పాదచారుల భద్రతను గౌరవిస్తూ జీబ్రా క్రాసింగ్‌ను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు.ప్రజలందరూ రోడ్డు భద్రతా నియమాలను స్వచ్ఛందంగా పాటించి, తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఒక చిన్న నిర్లక్ష్యం ఒక కుటుంబాన్ని జీవితాంతం బాధలో ముంచుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 112 నంబర్‌కు కాల్ చేసి సహాయం పొందవచ్చని తెలిపారు. అలాగే, ప్రమాదం జరిగిన తరువాత తొలి "గోల్డెన్ అవర్" సమయంలో సరైన వైద్య సహాయం అందితే అనేక ప్రాణాలు రక్షించబడతాయని ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించినప్పుడే ప్రమాద రహిత సమాజం సాధ్యమవుతుందని తెలిపారు. "హెల్మెట్ – సీట్‌బెల్ట్ – సురక్షిత ప్రయాణం = సజీవంగా గమ్యం" అనే నినాదంతో తిళిళిజుని తిలిజుని – 2026 కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో పోలీస్ శాఖతో కలిసి ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఆటో డ్రైవర్ యూనియన్ మరియు ద్విచక్ర వాహనదారులు పాల్గొన్నారు.